# THE MANORAMA.

## A MONTHLY TELUGU MAGAZINE

(Published in the third week of every month.)

EDITED BY
CHILAKAMARTHI LAKSHMINARASIMHAM

Vol. 1. } RAJAHMUNDRY. JULY 1906. { No. 7.

CONTENTS.

| | | Page. |
|---|---|---|
| 1. | TIT-BITS. ... ... ... ... | 361. |
| 2. | VIDDHASALABHANJIKA. By J. Venkatramayya. | 365. |
| 3. | TALES OF RAJASTAN. ... ... | 377. |
| 4. | Vivekananda Swami. ... ... | 391. |
| 5. | Dwarakanath Mithar. ... ... | 399. |
| 6. | PHYSICAL GEOGRAPHY.—By Rao Bahadur K. Viresalingam Garu. ... ... | 405. |
| 7. | SELF-HELP.—By Mr. Ch. Veerabhadra Rao. | 413. |
| 8. | KARPURAMANJARI (A Novel). ... ... | 421. |

Rajahmundry:
PRINTED AND PUBLISHED BY
*Messrs S. GUNNESWARA ROW BROS.*
AT THEIR CHINTAMANI PRESS.
1906.

పత్రికాధిపతి—చిలకమర్తి లక్ష్మీనరసింహము,
రాజమహేంద్రవరము.

## విషయసూచిక.


| | | |
|---|---|---|
| 1. | వినోదములు. ... ... ... ... | 361. |
| 2. | విద్ధసాలభంజిక.—జనమంచి వెంకటరామయ్యగారు. ... ... | 365. |
| 3. | రాజస్థానకథావళి. ... ... ... ... | 377. |
| 4. | వివేకానందస్వామి. ... ... ... ... | 391. |
| 5. | ద్వారకనాథమితర్. ... ... ... ... | 399. |
| 6. | భౌతికభూగోళశాస్త్రము—రావుబహదూరు కం. వీరేశలింగముగారు. ... | 405. |
| 7. | స్వయంసహాయము—చిలుకూరి వీరభద్రరావుగారు. ... ... | 413. |
| 8. | కర్పూరమంజరి. ... ... ... ... | 42[illegible] |



# THE MANORAMA.

RATES OF SUBSCRIPTION (*Including Postage*)

| | |
|---|---|
| For Patrons. ... ... ... ... | Rs. 25-0-0 |
| For one year (*in advance*). ... ... ... | ,, 3-0-0 |
| Single Copy. ... ... ... ... | ,, 0-4-6 |

## చందానిర్ణయము. (అంచెకూలితోడ)

పోషకులకు సంవత్సరమునకు రు. 25- 0- 0

సంవత్సరమునకు (ముందుగా చెల్లించిన) రు. 3- 0- 0. విడిప్రతియొకటికి 0- 4- 6.

ఈపత్రికను గోరువారు తత్పత్రికాధిపతిగారికి వ్రాసికొనవలయును.

శ్రీ

# మనోరమ

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము. 1. | రాజమహేంద్రవరము. జూలై నెల 1906. | సంచిక 7.

65. ఒకకాఁపువానికి తెలివిమాలిన కొడు కుండెను. అతఁడొకనాఁడు కొన్ని మామిడి పండ్లు వానిచేతి కిచ్చి వానిని బజారులో నమ్ముకొని రమ్మని వందరూపాయి కియ్య వలసినదని చెప్పి పంపెను. ఒకబ్రాహ్మణుఁ డాపిల్లవానివద్దనున్న మామిడిపండ్లు మిక్కిలి మంచివని తెలిసికొని యవి యెక్కువఖరీదుండక మానవని నమ్మి వర్తకుఁడు బేరము చెప్పకముందె వంద రెండురూపాయిల కిచ్చెదవా యని యడిగెను. వెంటనే యా బాలుఁడు నే నిచ్చుటలేదు. మాతండ్రి సరిగా రూపాయి కిమ్మని చెప్పెను. అతఁడు చెప్పినట్లమ్మకపోయినచో నా కిబ్బంది వచ్చునని చెప్పి రూపాయ కిచ్చెను. ఇంటికి వచ్చినతరువాత వాని తెలివితక్కువకు తండ్రి వానిని గట్టిగా మందలించి మఱికొన్ని నాళ్లకు కోడిగుడ్లు కొని తెమ్మని దగ్గరపల్లెకు పంపుచు వందరూపాయ కిచ్చినచో పట్టుకొనిరా లేకపోయినచో వద్దని చెప్పి పంపెను. ఆపల్లెకుఁ బోయి యతఁడు కోడిగుడ్లను బేరమాడఁగా యక్కడివారు తమలోఁదారు పోటీలు పెట్టుకొని వం దాఱుకో లకిత్తుమని చెప్పిరి. ఆమాటలువిని యతఁడు వందరూపాయికిచ్చినచో మాతండ్రి పట్టుకు రమ్మని చెప్పెను. లేనిచో వద్దనెను. కావున నేనిప్పుడు పట్టుకొనిపోవలదని కొనుట మాని యింటికిఁ బోయెను.

66. ఒకబ్రాహ్మణున కిద్దఱు భార్యలుండిరి. అతఁడు మొదట అద్వైతిగానుండి కొన్నినాళ్లకు వైష్ణవమతమును స్వీకరించి యా రామానుజమతము నవలంబింపుమని భార్యలనిద్దఱి బలవంతపెట్టెను. పెద్దభార్య భర్త చెప్పినట్లు చేసెను. రెండవభార్య తన

మతమును స్వీకరింపనందున బ్రాహ్మణుఁడామెపైఁ గోపముఁబూని యామె చేతివంట దినక పెద్దభార్యచేతియన్నమే తినుచు నామె వండుటకు వీలులేనప్పుడు తాను స్వయముగ వంటచేసికొనుచు వచ్చెను. ఇట్లుండఁ గొన్నినాళ్లకు పెద్దభార్య పురుడు నిమిత్తము పుట్టినింటికిఁ బోయెను. బ్రాహ్మణునకు శరీరమునం దనారోగ్యము కలుగుటచే వండుకొనుట కోపిక లేకపోయెను. అందుచే రెండవభార్య వంటచేయవలసి వచ్చెను. చక్రాంకితముకాని స్త్రీచేతియన్నము దినుట మహాపాతకమని నమ్మి యా నవీనవైష్ణవుఁడాదోషము పరిహరించుకొను నుపాయమాలోచించి చిన్నభార్య విస్తరిలో నన్నము వడ్డించినతరువాత నొక సాతానివానిఁబిలచి తనవిస్తరిలోనున్న యన్నము పప్పు కూరలు మొదలగు నన్నివస్తువులమీఁద నొకమారు చేయివేసివెళ్లుమని ప్రార్థించెను. వాని ప్రార్థన మంగీకరించి యాసాతాని చేయివేసినతరువాత యాబ్రాహ్మణుఁడు సంతుష్టుఁడై యారగించెను.

67. ఒక బ్రాహ్మణస్త్రీ యంతర్వేదితీర్థమునకుఁ బోవలయునని ముచ్చటపడి తన్ను దీసికొనిపోవలయునని మగని నడిగెను. మగడు తనకుఁ బనితొందరవలనఁ దీరుబడిలేదని యిరుగుపొరుగువారు తీర్థమునకుబోవుచుండ వారితో తనభార్యనంపెను. ఆమె సాగరసంగమున స్నానముచేసి తనబసకువచ్చి యచ్చటికి సమీపమున నొకచోట పట్టుచీర నారవేసి యెవ్వరెత్తుకొనిపోకుండ దానిఁజూచుచుండుమని యాచుట్టుపట్లవారితోఁ జెప్పి తానువచ్చి గదిలో వంటచేసికొనుచుండెను. ఒకదొంగవాఁడు సంగతిగనిపెట్టి బ్రాహ్మణవేషము వేసికొనివచ్చి యచ్చటివారందఱు వినునట్లు "దౌర్భాగ్యపుముండ తనబసకింత దూరముగా పట్టుచీర నారఁగట్టినది. ఇదెవరైన నెత్తుకొనిపోరా! దీనికి బొత్తిగ బుద్ధిలేకున్నది. అనితిట్టి యాచీర విప్పుకొని పారిపోయెను. చుట్టుప్రక్కవారందఱది చూచియు నతఁడామె మగఁడేయని నమ్మియూరకొనిరి. కొంతసేపటికి బ్రాహ్మణస్త్రీ వచ్చి యచ్చటివారిని "నాయనా! నా పట్టుచీర యేదియని యడిగెను. వారప్పుడు అమ్మా నీ మగడువచ్చి యిచ్చట చీరనారవేసినందుకు నిన్నుదిట్టి దానిని దీసికొని పోయెనని చెప్పిరి. అప్పుడాస్త్రీ దుఃఖపడి అయ్యో! మావారీతీర్థమునకు రానేలేదు చీరపోతేపోయినదిగాని యాదొంగముండకొడుకు నామగఁడని మీరనవద్దు. అని మరలి పోయెను.

68. ఒక బాపనముత్తయిదువు కోటిపల్లి తీర్థమునకుఁ బోయి మూసివాయనములఁబట్టి కొన్నిచీరలు రూపాయిలు సంపాదించుకొనెను. సాయంకాలమప్పుడామె యంగళ్ల వెంబడి నిట్టటు దిరుగుచుండఁ జూచి యొకబుద్ధిమంతుఁడామెవద్దకుఁబోయి "అమ్మా!

మీదేయూరని యడిగి కన్నులు నీరుగార నేడ్వ నారంభించెను. ఆముత్తయిదు వాశ్చర్యపడి నాయనా నన్నుఁజూచి యేలయేడ్చెదవని యడిగెను. ఆబుద్ధిమంతుఁడు ,,అక్కయ్యా! మాయప్పగారు సరిగా నీవలెనే యుండునది. ఆమెపోయి పదేండ్లయినది. అప్పటినుండియు నాకటువంటి యాఁడుది కనఁబడనే లేదు. ఆమెనుజూచి నిన్నుజూడనక్కరలేదు. అందుచే నిన్నుఁజూడఁగానే యామె జ్ఞప్తికిరాఁగా నిన్నుఁజూచి యేడ్చుచున్నాను. ఆమెపేరుచెప్పి నీకొక పట్టుచీర యివ్వవలెనని యున్నది. ఆ దుకాణమువద్దకువచ్చి యాచీరపుచ్చుకొని నన్ను ధన్యునిఁజేయుమని వేడుకొనెను. ఆశాపిశాచముయొక్క యధికారమునకు లోఁబడిన యాముత్తయిదువ వానివెనువెంట దుకాణమువద్దకుఁ బోయెను. ఆబుద్ధిమంతుఁడు దుకాణములోనున్న బట్టలలో మేలైనవేరితీసి యిందు నీకేదిబాగుండునమ్మాయని యడిగి యామె మెచ్చిన చీరనుతీసి యిదిపుచ్చుకొందునని వర్తకునితోఁజెప్పి యాముత్తయిదువుతో నిట్లనియె. అక్కయ్యా! నీమరదలు యింటివద్దనున్నది. దానికిగూడ చీరఁజూపి వర్తకుని కియ్యవలసినసొమ్ము తెచ్చెదను. అంతవఱకు నీవిక్కడ గూర్చుండుమని యామెనొప్పించి వర్తకుని నమ్మించి పోయె. ఎంతసేపామె యచ్చటఁ గూర్చున్నను గ్రొత్తయన్నగారు రాఁడయ్యె. వర్తకుఁడు జాముర్రాత్రివఱకుఁజూచి వాఁడు దొంగవాఁడని గ్రహించి యాచీరవెల యాముత్తయిదువవద్ద కట్టిపుచ్చుకొనెను. ముత్తయిదువు మూసివాయినములవలన తీర్థములో సంపాదించిన సొమ్మంతయు నీరండుగ్రింద నిచ్చుకొని వట్టిచేతులతో నింటికిఁ బోయెను.

69. ఒక చాందసబ్రాహ్మణునకు దొడ్డిలో నొక కొబ్బరిచెట్టుండెను. ఆచెట్టు కాయల ప్రతిరాత్రియు దొంగలెత్తుకొని పోవుచుండుటచే దానికేదియుఁ బ్రతిక్రియఁ జేయులేక తనమనసులో నొకయుపాయము నూహించుకొనెను. బ్రాహ్మణునిభార్య దొంగలను బట్టుకొనుటకై రాత్రి మేలుకొందమని మగనితోఁజెప్పఁగా నతఁడామెను మందలించి ఓసీ మూర్ఖురాలా? నీకెప్పటికిఁ దెలివిరాదేమి? మనము మేలుకొని కష్టపడుట యెందుకు? నేనొకయుపాయ మూహించితిని. నామడిబట్ట యాకొబ్బరిచెట్టునకుఁ గట్టెదను. దొంగముండకొడుకు శూద్రుడగుటచే మడిబట్ట ముట్టుకొనఁడు. ఇఁక మనకొబ్బరికాయలు పోవని చెప్పి మడిబట్ట దానికిగట్టెను. మగని తెలివిమాలినతనమునకు భార్యనవ్వుకొని మగనితోఁగలసి నిద్రపోయెను. దొంగవాఁ డెప్పటియట్ల వచ్చి కాయలుతీసి మడిబట్టలో మూటగట్టుకొని పోయెను.

70. ఒకయూరిలో దొంగలభయమెక్కువగుటచే గ్రామవాసులందఱుఁ దమ

తమసొత్తుల ననేకవిధములఁ గాపాడుకొనుచుండిరి. గ్రామవాస్తవ్యులలోఁ గొందఱొక్క ఛాందసబ్రాహ్మణునివద్దకువచ్చి 'అయ్యా! మీసొత్తును మీరెట్లు సంరక్షించుకొనియెదరని యడిగిరి. ఆమాటలువిని బ్రాహ్మణుఁడిట్లనియె. నేను మీయందఱికంటె మంచియుపాయము నాలోచించియున్నాను. ఇంటిలోనున్న సరకులన్నియు నేనంటుచేయుచున్నాను. దొంగవాఁడైనను అంట్లుముట్టుకొనఁడుగదా! ఒకవేళ ముట్టుకొన్నను చేయికడుగుకొనుట కొకచుక్క నీరైనను లేకుండ సాయంకాలము బిందెలలో నీళ్లన్నియు వంచివేసెదను. అంటుసందేహముచేత దొంగవాఁడేవియు ముట్టుకొనఁడు. నేను తలుపులుతీసి పండుకొన్నను మాయాస్తికేమియు భయములేదు. అనిపలికెను. ఆమాటలు విన్నవారందఱు తమలోఁదాము నవ్వుకొనిపోయిరి. దొంగలారాత్రి వారింటికివచ్చి యంటువస్తువులన్నియుఁ దరలించుకొని పోయిరి.

71. ఒకభోగముది శరీరమునిండ నగలుపెట్టుకొని భాగవతముచూడఁబోయి సిగ్గు విడిచి మగవారుకూర్చున్న తావున కూర్చుండెను. ఒక గజిదొంగ యామెనగలలో నేదైన సంగ్రహింపవలెనని నిశ్చయించుకొని యామెకుఁ జోటిచ్చి కూర్చుండఁబెట్టి తా నామె మీఁద చేయివేసికూర్చుండి యామె భాగవతముఁజూచి సంతోషపరవశురాలైయున్న సమయమున మెల్లఁగఁ జేతి బంగారపుఁగంకణమును సంగ్రహించెను. నాటకముఁజూచుచున్న సంతోషమున వేశ్య కంకణముపోయిన జాడయే యెఱుఁగదయ్యె. అనంతరమామె యింటికేఁబోయి నగ పోవుటయెఱిఁగి కొత్వాలుతోఁ జెప్పగా నతఁడు రాజభటులనుబంపి, దొంగను వెదకించుచుండెను. ఇట్లుండఁగా నొకనాఁడు రాజభటుఁడొకఁడు పోయిన కంకణమును దీసికొనివచ్చి వేశ్యకుఁజూపి యిదిగో కంకణముదొరకినది. ఇది నీ దగునో కాదో సరిగా తెలిసికొనుటకు కొత్వాలుగారు దీనిజతకంకణముఁ దెమ్మన్నారని పలికెను. వేశ్య మనుష్యుఁడు తెచ్చిన కంకణమును జూచి యదితనదేయని యానవాలుపట్టి సంతోషించి రెండవచేతికంకణమును దీసి రాజభటునిచేతికిచ్చి పంపెను. తనకంకణము ఎంతకాలమునకుఁ గొత్వాలుగారివద్దనుండి తనకురాకపోవుటచే విసికి యావెలయాలు, కొత్వాలువద్దకుఁబోయి జరిగినవృత్తాంతముఁజెప్పి తనకంకణ మిమ్మని యడిగెను. కొత్వాలామాటలువిని యాశ్చర్యపడి 'ఓసీ! మొదట నీకంకణము దొరకనులేదు, రెండవకంకణము, తెమ్మనిరాజభటుని నీవద్దకు మేము పంపనులేదు. మొదట కంకణము నపహరించిన గజిదొంగయే రెండవదానిని హరింపవలయునని రాజభటునివేషము వేసికొనివచ్చి నీకొంపతీసినాఁడని చెప్పెను. ఆపలుకులు విని దుఃఖముచే గుండెలు బాదుకొనుచు వేశ్యయింటికిఁ బోయెను.

శ్రీపరమాత్మనేనమః.

# విద్ధసాలభంజిక.

## ద్వితీయాంకము.

[తరువాత నొండొరుల కెదురుగా విద్ధులు చేటికలు ప్రవేశించుచున్నారు.]

ప్రథమ—(పరిక్రమించి రెండవదాని-చీరకొంగుఁ బట్టుకొని) చెలీ! తరంగికా! నీకడుపులో మహారాజుగారిమాట లేవో యున్నట్లున్నదే. లేనిచో నెదుటఁ దారసిల్లినప్పుడు నన్నుఁ బలుకరింపక కదలిపోదువా?

ద్వితీయ—(కౌఁగిలించుకొని) సఖీ! కురంగికా! కోపపడకే! పరధ్యానము చేసి నిన్నుఁ గానకపోతిని. అసత్యమేని యమ్మవారియాగ్రహమునకు నేను పాత్ర మయినట్టు.

కురం—ఓసీ! నీకు పరధ్యాన మెందుచేత?

తరం—ఏదో యాలోచించుకొనుచు నీవు నాకంటఁబడఁగానే నాహృదయ మెందుచేతనో ఢడఢడఁ గొట్టుకో మొదలుపెట్టినది. అందుచేత.

కురం—ఓసీ! హృదయసదృశురాలివిషయమునఁ గూడ శంకించుచున్నా వని నాకుఁ దెలియును. కాని కౌతూహలము నన్నడిగించుచున్నది.

తరం—ఏమైనఁగానీ! చెప్పివేసెదను. స్నేహము యుక్తాయుక్తవిచారము చేయదుగదా?

కురం—ఇప్పుడు నామన సెంతో బాగున్నది. కోయిలముద్దుగుమ్మకుఁ దీయమామిడికొమ్మపయిఁ గూరిమి తగ్గునది కాదు, గదా!

తరం—అవును నిజమే. కాని రహస్యరక్షణము కార్యసిద్ధికి లక్షణమని చెప్పుదురు.

కురం—అట్లనఁబోకు. తొండ జీవించియుండఁగా దానిశిరస్సువర్ణ మెట్లు లభింపఁగలదు?

తరం—అటయిన వినుము. కుంతలదేశాధీశ్వరుఁ డగు చండమహాసేనుఁ డను రాజు రాజ్యభ్రష్టుఁడై యిప్పు డిందులకు కువలయమాల యనుతనతనూజను వెంటఁ బెట్టుకొని వచ్చి యున్నాఁడు. ఒకనాఁ డాసుందరి నర్మదానదిలోఁ దానమాడి వచ్చుచుండఁగా, ప్రభువు వా రామెను జూచి మోహించిరి. ఇది యిట్లుండఁగా తమ మేనమామ చంద్రవర్మగారికొమారుఁ డగు మృగాంకవర్మ కిచ్చి పెండ్లి చేయవలయు నన్నతలంపుతో దేవిగా రామెయెడల మిగులఁ బ్రీతిగలిగి యున్నది. ఇప్పు డందుకుఁ గావలసిన వివాహోపకరణము లన్నియు సిద్ధము చేయవలసినదని నన్నుఁ బంపినారు. బుద్ధియంతయు నావంక నుండుటచే నిన్నుఁ జూడకపోతిని.

కురం—ఓహో! దేవిగారిబుద్ధికుశలత! ఇట్లు చేసినయెడలఁ దనకు సవతిపోరు తొలఁగినట్లును మేనమామ యగు చంద్రవర్మ కుపకారము చేసినట్లును అగు నని!

తరం—మఱి నీ వెక్కడకు?

కురం—ఇప్పుడు దేవిగా రార్యచారాయణున కబద్ధపుఁ బెండ్లియొకటి చేసి యాతని వంచింపఁ దలపెట్టినది. అందుకుఁ గావలసినవివాహసామగ్రి నాయితము చేయుటకయి నేను బంపఁబడితిని. కనుక రమ్ము. ఎవరిపని వారు నెరవేర్చుకొనుటకై పోదము.

(నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రవేశకము.

[తరువాత సోత్కంఠుఁడై రాజును, విశేషభూషితుఁడై విదూషకుఁడును ప్రవేశించుచున్నారు.]

రాజు—(మదనాకూతము నభినయించి)

ఉ. పంచశరున్ మరున్ హరుఁడు భస్మము సేయ విరించి వేగ ని
ర్మించె నటంచు నెంచెద నమేయశరాఢ్యు మఱొక్క కామునిన్
గొంచక పింజపింజ వెనుకొంచును గాడెడివాఁడితూపులన్
ముంచి దళత్కదంబములపోలిక మై గరుపారఁ జేయుటన్. 1.

(సంతాపము నభినయించి)

మ. అమృతంపున్నడబావి యే కరఁగి శీతాంశుండు దా నయ్యె నేఁ,
గ్రమతన్ ఫుల్లసితేతరోత్పలములే కాఁజాలె నేఁ దత్కళం.

కము, సర్వాంగములున్ జడంబులుగ నా స్వాంగంబు నే నందులోఁ,
శమియింపం గలదేమొ యించుక మనోజవ్యగ్రతాపం బిఁకన్. 2.

మఱియు సఖుఁడా! చారాయణ!

చ. అలుపము లేల యివ్వి యని యవ్వలఁ ద్రోచి సుమాస్త్రముల్ మరం
దలవునఁ బట్టె నిప్డు పవనాస్త్రము నిక్కపు మట్లు గానిచో
సలలితహారవల్లరులచందమునం గడుఁ దిన్ననైన యీ
బలితపుటూరుపై స్లైవరవైచును నానలెవాటు చెంగులన్? 3.

కావున మాధవీలతాపరివృత మయి తుషారపుంజ మను పేరఁ బరఁగు కదళీగృహమునకు దారి చూపుము.

విదూ—(సంజ్ఞ చేఁ జూపించుచున్నాఁడు.)

రాజు—క్రొత్తగా నీమౌనముద్ర యేమి?

విదూ—(నేలమీఁద నక్షరములు వ్రాయుచున్నాఁడు.)

రాజు—పదునెనిమిదిభాషలను జదువనేర్చిన మాకు నీలిపి బ్రహ్మలిపిగా నున్నది.

విదూ—(పండ్లతో నాలుకను బిగఁబట్టి) నేను మౌనదీక్ష వహించియున్నాను.

రాజు—ఎందుకని?

విదూ—నా కిప్పుడు పెండ్లి—దేవిగారు చేయించును.

రాజు—ఆవృద్ధబ్రాహ్మణి నేనా?

విదూ—ఎబ్బె! ఎబ్బె!

రాజు—మఱి యిం కెవ్వతెను?

విదూ—ఓల్లాగతుఁ డైనమృగాంకవర్మయొక్క పురోహితునికొమార్తెనండీ!

రాజు—పురోహితుని పేరు?

విదూ—శశశృంగుఁడు. మఱి తల్లి పేరు మృగతృష్ణిక. ఈమె కూఁతురే అనఁగా నాకుఁ గాఁబోయెడి గృహిణియే అంబరమాల.

రాజు—(తనలో) దేవి కొంచెము పరిహాసముగా నితని వాడించఁ దలఁచినది కాఁబోలు. నే నిప్పు డేమియుఁ బలుకకుండెదను పరిహాసలతిక కొనసాఁగనీ!

[తరువాత చేటిక ప్రవేశించుచున్నది]

చేటి—(ఇటు నటు నడచి యెదుటఁ జూచి) వీరుగో! మహారాజుగారు చారాయణయ్యవారితోఁగూడ వేడుకకై నిర్మింపఁబడిన యీతుషారపుంజము చేరువనే యున్నా

హారు. కనుక దేవిగారిసందేశమును విన్నవించెదను. (చేరఁబోయి) దేవరకు జయమగుఁగాక! "చారాయణునకు మరల నింకొకవివాహము చేయఁ దలఁచినారము. దేవర పెండ్లిపా రయి దయచేయఁగోరుచున్నాను." అని దేవిగారు మనవి చేయుచున్నారు. అవును. ఈయనగారి కొక్కతెయే పెండ్లా మేమిటి? కనుక దేవరవారు కదళీగృహమునఁ బ్రవేశింపవలయును. పరిజనముతో దేవిగా రందు వేచియుందురు. (ప్రవేశము నభినయించుచున్నది.)

[తరువాత దేవియు, పెండ్లికూఁతురువేషముతోఁ జేటుఁడును విభవానుసారముగాఁ బరివారమును బ్రవేశించుచున్నారు.]

దేవి—చెలీ! మేఖలా! అల్లుఁడుగారిముఖమును జూడుము.

మేఖల—(చూచి శిరసు మూర్కొని) అయ్యా! చారాయణ! ఈయొత్తి తెరఁ దీసివైచి తారామేళకము చేయుము.

విదూ—(అట్లు చేయుచున్నాఁడు.)

దేవి—మేఖలా! త్వరితముగాఁ బెండ్లికూఁతుచే లాజల నిప్పింపుము. జ్వలించుచున్న యీ యగ్నిహోత్రమునందు లాజాంజలులు హోమము చేయవలసి యున్నది.

విదూ—(అట్లు చేసి) ఓద్వితీయబ్రాహ్మణి! ధ్రువుని సప్తర్షిమండలమును జూడుము.

చేటుఁడు—(చూచి) ధ్రువుని సప్తర్షిమండలమును జూచినవాఁడ నైతిని.

విదూ—ఓసిముద్దరాలా! ధ్రువుని సప్తర్షిమండలమును జూచినదాన నైతి ననుము. (చేటవిదూషకులు మరల మరల నట్లే యనుచున్నారు.)

చేటుఁడు—అయ్యా! చారాయణ! నేను బంధులుఁడను దేవిగారి సేవకుఁడను. నన్నుఁ బెండ్లాడెద వేమి? పురుషుఁడు పురుషుని స్త్రీ స్త్రీనిఁ బెండ్లాడువైపరీత్యము ద్వీపాంతరములయందును వినలేదు. అంబరమాల అంబరమాలయే!

విదూ—(మేఖలను జూచి) ఆఁ! దాసకారితొత్తా! గయ్యాళిగంపా! వంకనడల కెంకీ! దుందుడుకుచెడుగా! తెగుదారిపలుగా! బూటకాలబుట్టా! నాకుఁ గోడిమెలు కట్టి నన్ను వంచించితివిగాదు? మఱి చూచుకో! కాచుకో! (అందఱు నవ్వుచున్నారు)

విదూ—(ఇటునటు దిరుగుచున్నాఁడు.)

రాజు—దేవీ! చారాయణుఁడు క్రోధముచే రూపు మాఱినవాఁడై పొగడతోఁపునఁబడి పోవుచున్నాఁడు. మేమును వెళ్ళవలయును. కర్పూరద్వీపమునుండివచ్చి

యొకవిప్రవైద్యుఁడు తనసిద్ధౌషధప్రభావముచే మాధవీలతామండప మంతయు నెట్టని పూలగుత్తులతో నిట్టపీఁగునట్లు చేసినాఁడు. అదృష్టపూర్వ మయినయీయద్భుతవిధానమును జూచుటకును ప్రియవయస్యుని మరలించుటకును మేము పోవుచున్నారము. మఱి నీ వాయద్భుతమును సాయంకాలము చూతువుగాని.

దేవి—కురంగికా! దేవతాద్వితీయుఁ డగు దేవరకుఁ బార్శ్వవర్తినివికమ్ము. (పరివారముతో నిష్క్రమించుచున్నది.)

కురం—(ఇటు నటు దిరిగి) వీరుగో! చారాయణయ్యవారు! ఈవిరజాజిపూఁబొదరింటిలో నెమలిపిట్టవలె ముఖముమాత్రము గనఁబడకుండ డాఁగినారు.

రాజు—అటయిన వెళ్లి యాయనను దీసికొనిరమ్ము.

కురం—(ఇంచుకంత సమీపించి) ఏమండో యంబరమాలా ప్రియుఁడుగారు! ప్రభువారిసెల వైనది. (దోవతి చెంగుపట్టి లాగుచున్నది.)

విదూ—ఆఁ! చెడుగుతొత్తా! భవిష్యత్కుట్టనీ! నీవుకూడ నన్నెగతాళి చేయుచున్నావే? ఇదిగో! చూడు! నీనడకవలెనే వంకరగ నున్న యీదండకాష్ఠముతో నిన్నిప్పుడు మోదఁగలను!

రాజు—కురంగికా! పొమ్ము! పొమ్ము! దేవిగారివెంటఁ బొమ్ము. ఆమె పరివారము కంటఁబడఁగానే చారాయణుఁడు మండిపడుచున్నాఁడు.

కురం—(ఇటునటు దిరిగి నిష్క్రమించుచున్నది.)

విదూ—ప్రియవయస్యుని వినోదార్థము మహామంత్రిగారు కట్టించిన రత్నవతి యనుచవికె యిది. ఇం దెవ్వతె చిత్రమూ దేవతవలె వెలుఁగొందుచున్నది?

రాజు—(చూచి తనలో) ఓహృదయమా! నీభాగ్యము నేమనవచ్చును? స్వప్నదృష్ట మయినజనమును బ్రత్యక్షముగాఁ జూడఁగలిగితివి! (విదూషకునితో) సఖుఁడా! చారాయణ! నామనోమయూరమును నర్తింపఁజేయుచున్న వర్షాలక్ష్మి యదేసుమీ యిది! ఇం కొక్కమాట చెప్పెదను. ఇది యాపురాణబ్రహ్మ నిర్మాణము కాదు. ఏమంటేని

మహాక్కర. కలువఱేని జడప్రకృతిఁగఁ జేసి, కదళికాండముల నకాండశీత
ములుగ నొనరించి, నీలోత్పలంబుల ముద్రితవిభ్రమాస్పదములుగఁ
గలుగఁజేసిన ముదివేల్పునలువ కీకళ్యాణగాత్రిని నిర్మింపఁగా
నలవియే? కంటిమే? వింటిమే యెందునరుఁడు వెన్నెలల్ గాసెనంచు.

మఱియు నీమె నిప్పుడు రాత్రిందివము లలంకారవిశేషవిరచనము దక్కఁ దక్కొండు తోఁపింపని వయోవస్థ పయికొన్న దని తలంచెదను.

చ. పొరిఁబొరి దిద్దుకొంటయును ముంగురులం గబరీభరంబుఁ, బ
ల్వురుసకుఁ గప్పుఁబూఁతయు, విలాసముగాఁ గులికించుటల్ బొమల్
సరసపుఁ జూపుకోపులుఁ, బిసాళిపుఁబల్కులు, నీవిసద్దుటల్
దరుణుల కివ్వి వోప్రతిపదంబు నొగింబనివెట్టు వేడుకల్. 5.

విదూ—(ఆకారమును బోల్చి చిఱునగవుతో) రమ్ము. దేవిగారి యెదుటికిఁ బోదము.

రాజు—అక్కఱలేదు. ఇందుండి చూతము.

విదూ—ఏమిది? మాలుగుఁ బోతుటెద్దువలె నీ వడుగడుగునకు నలసిపోవుచున్నావు? తిప్పతీఁగలాగున నీ విక్కడనే ప్రాఁకులాడుచుందుము. నేను దేవిగారి యొద్దకుఁ బోయెదను.

రాజు—నీ వేమి చేసినను జేయఁగలవు. వసంతర్తువు పూఁచిన దన్న నేమి వింత?

విదూ—(నవ్వి యెదుటఁ జూచి) మిత్రుఁడా! పుట మెగసినబంతిలాగునఁ బడుచు లేచుచు నున్నది!

రాజు—(నవ్వి) అవును; చెండాడుచున్నది.

కవిరాజవిరాజితము. మణిమయనూపురఝుల్ఝులశబ్దితమంజులచారిపదక్రమముల్
ఝణఝణనాదవినోదలసద్రశనాగళదుజ్జ్వలహారమునన్
బ్రణుతతరోచ్చలకంకణఘుల్ఘుల రావవిశేషమనోజ్ఞమునై
ప్రణయినికందుకకేళి హరించెడుఁ బట్టి మదీయమనంబు నహో. 6.

విదూ—అవునవును.

గీతిక. బిఱబిఱ నిటునటు నడుగిడఁ బయ్యెద పెనఁగొని జీరాడంగ
గిరగిరఁ దిరిగెడువేనలి పయి విచికిలము లిలను రాలంగ
గణగణ గంటల మొలనూల్ మ్రోయఁగఁ గంకణముల్ ఘుళుఘుల్లు మనఁ
బ్రణుత గాత్రి బంతులాడు నదె వలరాచకొలువుకూటమున. 7.

రాజు—సీ. చెమటచిత్తడిచేతఁ జిత్రకంబు గరంగి వదనచంద్రునికాంతి వ్యక్తపఱుప
వరుసవెంబడిఁ గరప్రహాణనంబులు పైకి లెక్కింపఁబడుచుండ గ్రుక్కఁగొనక

తళుకునిద్దపుఁ జూపు తత్పతనోత్పతనముల ననుసరించి దుముకులాడఁ
గాలియందెలుఁ జేతికంకణంబులు ఘల్లుఘల్లు మంచును దాళకలన నెఱపఁ
జెలఁగి చెండాడుచున్న యీకలువకంటి
కరతలాఘాతలాలిత్యసరణివలన
సారెకును గోర్కె లుప్పొంగ లూరి మదికి
నతిశయానందపారవశ్యము ఘటిల్లె. 8.

(మరలఁ బరికించి) ఆహాహా! యేమితాండవవేగము!

గీ. వలిపె పావడకుచ్చెళ్లు వలదు జార
హారవల్లులు మేఘధిక్కారివేణి
బంధమును జుల్కమండలభ్రమణములను
దిరిగెదును మూడుగొడుగులు తిరుగుకరణి. 9.

(మరల నిరూపించి)

మ. స్మరతూణీరనిశాత మార్గణపాశం బం దహహా! లోచన
స్ఫురదిందీవరనాళముల్ వలయితంబుం జేసెనో సా, మనో
హారముం దాల్చెఁ గృశాంగి కుంకుమరసన్యాసాతిగౌరంబుఁ గే
లిరయోద్రేకముహుర్ముహుర్గళితతాళీపత్రతాటంకముల్. 10.

విదూ—ఇప్పుడు కందుకకేళి చాలించినది.

రాజు—చాలించి యూరకుండలేదు. చేతఁ జెయి చేర్చుకొని రొటిఁగినట్లు మన వంకఁ జూచుచున్నది. చూడు.

చ. నెలఁత నిజాననద్యుతివినిర్జితజర్జరితేందుబింబ పం
కిలమగు చెండు కేలఁ గొని, కేళితమిన్ వెనుకొంచుఁ గోరికల్
మొలవఁగఁ గావిమోమున, నఖుల్ తుదలం గదలించు కేతకీ
దళములఁ బోలు దీర్ఘ సముదంచదపాంగములం గనున్ ననుక్. 11.

విదూ—రమ్ము సుందరి ననుసరింతము. ప్రేమతటాకమునకు గండిపడుఁగాక! కన్నుల కమృతగండూషము కలుగుఁగాక! మదనునకుఁ జేయూఁత యీయఁబడుఁగాక! పంచమఝంకారముల యధికారమంతటను జెల్లుఁగాక! పరిచారికాజనము విరహవేదనాభాజన మగునుగాక! మన్మథసంధివిగ్రహ మతిశయించునుగాక! ఎడతెగని చింతచే చారాయణ బ్రాహ్మణుఁడు కంఠగతప్రాణుఁ డగునుగాక!

(ఇటునటు నడచి మెట్లు దిగుట నభినయించుచున్నారు.)

విదూ—దేవుఁడు లేనిదేవాలయమువలెను, అక్షరములులేని యుత్తరమువలెను, ఆమె యెక్కడను గనఁబడుట లే దెందుచేత?

రాజు—గంధర్వనగరివలెఁ గనఁబడుటయుఁ గలదు. కనఁబడకపోవుటయుఁ గలదు.

విదూ—రమ్ము. నిపుణముగాఁ బరికింతము. ఎక్కడనో యే స్తంభము చాటుననో డాఁగియుండును. (నలుదిక్కులు కలయఁ జూచుచున్నాఁడు.)

రాజు—(విషాదముతో నేలమీఁదఁ జూచి)

చ. అడుగుల లత్తుకల్ గలయునంటిన యీమణికుట్టిమస్థలం
బెడపక తెల్పెడున్ సుదతి యిచ్చెడఁ గందుకకేళి సల్పుటన్
బడఁతుక గానరా దహహా! పాటితె నద్భుత మేదొ! హా! స్ఫురిం
చెడుఁ బరికింప; దీనిని సృజించె మరం డొక మోహమాయగా. 12.

(సంతాపము నభినయించి యంతటను జూచి)

చ. చెలువుగ గ్రుచ్చి వేనలినిఁ జెర్వినపూసరు లిందుఁ జిందెఁ, గెం
పులజడబిల్ల ధుల్లి యిట భూనతికిం దిలకంబుఁ గూర్చెడున్
గలయఁగ రాలె నిందుఁ దెగి కన్నియహారమునుండి ముత్యముల్
దలఁగుచుఁ గర్ణపాశమును దానిదె దుద్దొకఁ డిందుఁ దోఁచెడున్. 13.

విదూ—మేలు! ఇదిగో నిక్కడ నుంపవలయు నని యుంచినట్టుగా తాళవృంత మొకటి యున్నది. (పుచ్చుకొని విప్పి) ఎట్లూ అక్షరములా? ఓహో! ప్రియవయస్య! అక్షరమును దీయఁగలుగుదువేని యిది యేమో చదువుము.

రాజు—(చదువుచున్నాఁడు.)

గీ. "అమరుఁ బరువంబు సకలాంగకములయందుఁ
గన్నఁగవ కొక్కవింత ప్రాగల్భ్యమందు"

(చూచి) రెండుచరణములే. ఇప్పుడును నాలుగుచరణములు లేవు.

విదూ—పార్శ్వవాతరోగులవలె నెంతసేపని నిలువుఁగాళ్ళమీఁద నిలుచుండఁ గలము? కనుక రమ్ము. మత్తవారణింబ్రవేశింతము. (అట్లు చేయుచున్నారు.)

[తెరలో]

శా. కట్టా! వెల్వెలఁబాఱె నెమ్మొగము, డిగ్గన్ జాఱె నేత్రప్రభల్
నిట్టూర్పుల్ మితిమీఱె బిట్టదరెఁ గెంపద్మపత్రాగ్రముల్
ఒట్టేసు మ్మిఁక నీమనోగతుఁ డెవండో తెల్పవేనిం జెలీ!
గుట్టేలే సహపాంసుఖేలనసఖీగోష్ఠీప్రసంగంబులన్. 14.

విదూ—(చమత్కరించి) జడశేయవయస్యా! ఏదో అమానుషవాక్యము వినఁబడుచున్నది.

రాజు—గోడచాటున నెవ్వరో మాటలాడుచున్నారు.

విదూ—ఎవరో నాకుఁ జెప్పుము.

రాజు—ఎవరినో వలచి సిగ్గుచేఁ జెప్ప కూరకున్న యొకకన్నియచేఁ దద్రహస్యము దానిచెలికత్తె చెప్పించుకొనుచున్నది.

[తెరలో వాక్యసంభ్రమముతో]

చెలులారా! యిందు మర్మమేమున్నది?

రాజు—మిత్త్రుఁడా! వింటివా?

విదూ—హీహీ! తెలిసినది. ఏమున్నది? పండితులు శూన్యవాదములు పెట్టుకొని, ఫలముసంగతి మఱచిపోయినకోఁతులవలె మూలమును విడిచి పయిపయిని ఆకలముల తోనే యల్లాడుచుందురు. ఇంక మూర్ఖులో పనసతోఁటకాపులవలె మూలమును విడిచి పెట్టక ఫలమును సంగ్రహింతురు. తెలిసినదా? తెలియకపోయినఁ దెలిఁగించి చెప్పెదను. నేఁ జెప్పుచున్నమాట లెవరినిఁగూర్చియో కాదు. నిన్నుఁగూర్చియే. చంద్రదర్శనము కాకుండ చంద్రకాంతపుబొమ్మ జాలువాఱునటయ్యా?

రాజు—అవును. కారణము లేకుండ నీ విట్లు పలుకవు. పద్మరాగమునకు అక్తకము లేకుండునా?

[తిరిగి తెరలో]

ద్విపదలు. చెలువరో! క్రొత్తగాఁ జిటిలింపఁబడిన
చెలువంపుముత్తెంపుఁజిప్పలనుండి
రాలుముత్తెము లట్లు గ్రాలునశ్రువుల
వాలుఁగన్నులనుండి వలదు రాల్పంగఁ
గాటుకనీ టెల్లఁ గరఁగి పాఱంగఁ;

పాటలాధరి! నీదు వరతనూకదళి
రసనిక్తచామీకరచ్ఛాయ లెసఁగి
వసివాడి వెల్వెలఁబాఱె నేమిటికి?
కెంగేలికేలిపంకేరుహాగ్రములు
బంగారుబొమ్మ! కంపంబు నొందంగ
వెడలించె దేటికే వేఁడినిట్టూర్పు
లడరించి నీహార యష్టిపాడవున?
పోఁక ముడియు ఱైకముడియు జాఱంగఁ
పాకంబు దప్పి దుర్బల వైతి వేమె?
రమణి! యంగము దినరాజమండలము
క్రమమునఁ బరిపాండురం బయ్యె నేమె?
చెప్పకుండెదు గాక చెలి! యివి యెల్లఁ
దప్పక యల్ల విద్యాధర మల్ల
సందర్శనంబున సంభవించినవి;
యెందైన వికసించునే మఱి నల్ల
వావిలిపూవులు వనజారిలేక?
యీ వెఱుంగవుగాక యెఱుఁగమే మేము? 15, 19.

విదూ—కలలోఁ గానఁబడినదియు, నుయ్యెల నెక్కి యూఁగినదియు, విద్ధసంచారితసాలభంజికారూపమున వెలసినదియు, కందుకకేళినల్పినదియు, కావ్యబంధమును గల్పించినదియు, నిమ్ముదితయే సుమీ! ఈమెను జూచుచుండుటచేతనే నీహృదయము బొత్తుగాఁ జెదరిపోవుచున్నది.

[తెరలో]

కాఁబట్టి చెలీ! మృగాంకావళీ! నే నిప్పుడు నిసృష్టార్థదూతీతంత్రము నడపెదను.

రాజు—అదియే యిది. ఇప్పుడు మన్మథుఁడు మృగాంకావళి యనుపంచాక్షరిని నామనసునం దెక్కించుచున్నాఁడు.

[మరలఁ దెరలో]

నీయవస్థను నివేదించుటకయి మహారాజుగారిసమక్షమునఁ జదువఁదగిన రెండుపద్యములు కూడ రచియించినాను. ప్రియసఖి వినఁ గోరెదను.

ఉ. "చందనకర్దమోల్లిఖితుఁ జంద్రునిఁ బ్రామెడుఁ బండ్లు గీఁటుచుం
గందుని కివ్విధూపు లని కట్టలుకన్ విరు లెల్లఁ ద్రుంచెదున్
వందనయోగ్యు మన్మథునిఁ బట్టుకతిట్టెదు నెత్తిపొడ్చుచున్
సుందరి వెఱ్ఱిగొన్నదయి శోభనమూర్తినిఁ గాంచి నిన్నెగిన్." 20.

మఱియు

సీ. "తెకతెక నుడుకునంగకముల వేఁడిచేఁ గాఁగులతో నీరు గాఁచవచ్చుఁ
గంటికి నేలకొక్కటె ధారగాఁ బాఱు కన్నీటఁ గాలువల్ గట్టవచ్చు
నిబిడమై ప్రసరించు నిట్టూర్పుచే దీపవర్తిలతికల నార్పంగవచ్చుఁ
బాండిమం బన నొప్పుపాలవెల్లి మునింగి యంగలక్ష్మిని వెదకంగవచ్చు
నేమి చెప్పుదు దేవ! యిం కీవు వచ్చు
త్రోవ నాతాయనమునందుఁ దొంగి తొంగి
చూచుచుండును రేయెల్ల సుదతి వినుము
చంద్రకిరణమ్ములకుఁ జేయి చాటు చేసి." 21.

విదూ—నాకుఁ జూడఁగా నెవ్వరో బ్రహ్మరాక్షసులు ఈయంగరుచవికలోఁ బ్రవేశించి మనలను బట్టుకొని వంచించుటకయి యిట్లు ప్రేలుచున్నారని తోఁచుచున్నది. ఇదిగాక సంధ్యాసమయము భూతములకుఁ బ్రీతికరము. కనుక దిగుదము.

రాజు—సరే లెమ్ము. (దిగుట నభినయించుచున్నారు.)

[తెరలో]

దేవరవారి కీసాయంతనసంధ్య సుఖదాయిని యగునుగాక! ఇప్పుడు,

మ. దినజీవుండు గతింప నెంజిలి విరక్తిం జెంది సూర్యుండు వే
చనె నస్తాద్రికిఁ దాల్చి కోష్ణకరకాషాయాంబరంబుల్, మఱిన్
జినుఁగుంజీఁకటి నిందుకంత నలుపుం జేకొంచు లోకంబు వొ
ల్చు నిదే ధూమ్రపురాణచిత్రపటసంశోభాస్పదంబై ప్రభూ. 22.

మఱియు నిది

సీ. సైరంధ్రు లతివలఁ జక్కఁ గైసేయుచోఁ గంకణంబులు ...గ్రహవిధుల్ జరపువేళ.
నేప్పమైఁ బొత్తొడఁ గూర్పంగ దూతిక ... మిమిమీఱు మల్లెపూఁబాన్పు లమర్చువేళ
భోగంపుటిగురాకుఁ బో... ... మదనుండు సమరసన్నాహంబుఁ బూని యొనర్చువేళ
నిమర ... ... వెండి

గీ. విమలసౌధాగ్రమణికుట్టిమములపయినిఁ
జల్లనిపటీరసలిలంబుఁ జల్లువేళ,
కోమరుఁబ్రాయంపు దంపతుల్ కోర్కెలూర
మించి యభిలాషముల సంభ్రమించువేళ. 23.

రాజా — సంధ్యోపాసనముఁ జేసికొనుటకు దేవీభవనమునకుఁ బోవుదము.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

# పృథివిరాజుసాహసములు

మీవారు దేశపు రాణా యగు రాయమల్లునకు సంగుఁడు పృథివిరాజు జయమల్లుఁడు నను ముగ్గురు కొడుకులుండిరి. అందు పృథివిరాజు నిరుపమానసాహసుఁడు. మహాతేజశ్శాలి. అతఁడు పదునాలుగేండ్లు వయసుగలిగినది మొదలు ప్రతికక్షు లెందఱువచ్చినను లెక్కసేయక యాయుధసహాయుఁడై యనేకవీరకర్మముల నొనర్చుచుండెను. మీవారు నందే గాక చుట్టుప్రక్కల దేశములందుఁ గూడ పృథివిరాజు ధైర్య సాహసములకు పెట్టినది పేరు. అందు చేతనతని యకాల మరణమునకుఁ దరువాత కొన్నివందల యేండ్లవఱకు జనులాతని వీరవిహారముల నెంతో చిత్రముగఁ జెప్పుకొనుచువచ్చిరి.

పృథివిరాజు తన బలము తానెఱిఁగినవాఁడగుటచేఁ దనకు తరతరములనుండి శత్రువులయిన మహమ్మదీయులతోఁ జిత్తూరులోని శూరులంగూర్చుకొని యుద్ధము సేయుట పంతముగాఁ దలంచుకొనును. తనయన్న సంగుఁడు తనకన్న శాంతుఁడును వివేకియునైనను అతఁడు సింహాసన మెక్కఁడనియుఁ దానె సింహాసన మెక్కి చిత్తూరు నేలునట్లు బ్రహ్మ వ్రాసి వేసినాఁడనియు నతఁడు పలుమారు చెప్పుచుండును. ఒకనాఁడు పృథ్విరాజు పినతండ్రియగు సురేశమల్లుఁడును సోదరులునుండఁగ పైన చెప్పినట్లు పలికెను. ఆమాటలువిని సంగుఁడు తమ్మునితో నిట్లనియె.

"తమ్ముఁడా! దేవతలయభీష్టమే చెల్లనిమ్ము. విధినిర్మాణ మట్లున్నయెడల నేను జ్యేష్ఠుఁడనయినను రాజ్యమును నీనిమిత్తమయి విడిచిపెట్టెదను. అయినను మన యూరుబైట వ్యాఘ్రగిరిమీఁదనున్న చారణీదేవియొక్క యర్చకురాలి యొద్దకుఁ బోయి తండ్రియనంతరమున మాలో నెవ్వఁడు రాజగునని మన మడుగుదము." అందుకు సోదరు లంగీకరించి సురేశమల్లునితో వ్యాఘ్రగిరికిఁ బోయిరి. అత్తఱి నమ్మవారి యర్చకురాలచ్చట లేనందున నామెవచ్చువఱకు వారందు నిలువనిశ్చయించిరి. పృథివిరాజును జయమల్లుఁడు నాయర్చకురాలి మంచముమీఁద గూర్చుండిరి. సంగుఁడు నేలఁబరచిన యొక సివంగి చర్మముపై గూరుచుండెను. సురేశమల్లుఁడు వాని ప్రక్కనే మోకాలు సివంగి చర్మమునకుఁ దగులునట్లు నేలఁ గూర్చుండెను. అంతఁ గొంత సేపటికర్చకురాలువచ్చుటయు ముందుగా పృథివిరాజు లేచి తమవచ్చినపని నామెకెఱిఁగించెను. ఎఱిఁగించుటయు నామె సంగునివంకఁ దిరిగి యిట్లనియె.

"సివంగిచర్మమే పూర్వము రాజులకు సింహాసనము. దానిని నీ విప్పు డధిష్ఠించితివి గనుక ముందు మీవారుసింహాసనమును నీ వయధిష్ఠింపఁగలవు" అని పిదప సురేశమల్లుని వంకఁదిరిగి యనేకసంవత్సరములు బహుశ్రమల ననుభవించిన వెనుక నీవును దేశమునుప్రభుత్వమును లభింపగలవు. అవి యెట్లనిన నింకఁ గొంతకాలమునకు పితృవిహీనుఁడగు నొక రాజకుమారుని బగతుర బాఁబడకుండఁ దల్లి సంరక్షించుచుండును. ఆమెకతంబున నీకు రాచరికము లభించునని మొగమాటము విడిచి పలికెను.

ఆపలుకులువిని పృథివిరాజు మండిపడి పట్టరాని బిట్టలుకయు నీర్ష్యయుఁ దన్నుం బురికొల్పఁ గత్తిదూసి సంగుని జంపుటకై వానిమీఁద దుమికెను. అంతలో సురేశమల్లుఁ డడ్డుపడి సంగునిరక్షింప వారలకు మహాకలహము సంభవించె. ఆయర్చకురాలును మిక్కిలి భయపడి తన నెక్కడ చంపుదురో యని గుహవిడిచి పారిపోయెను. ఆ మెచిన్నగుహ రాజపుత్రులదూషణభాషణములతోను ఖడ్గసంఘట్టనములతోను ప్రతిధ్వనుల నిచ్చెను.

ఆదినమున వ్యాఘ్రగిరికి సమీపమున నొక మఠమువద్ద రహతూరువంశస్థుఁడగు నొక రాజపుత్రుఁడు గుఱ్ఱముపై జీనువేసికొని యెక్కడకో పయనమగుటకు సిద్ధముగ నుండెను. అప్పుడు వానియొద్దకు నొక పురుషుఁడు తనగుఱ్ఱమును మిక్కిలి వేగముగా పరుగెత్తించుచు వచ్చెను. అతని శరీరమున నైదుకత్తిపోటులుండెను. వానిగుఱ్ఱము మిక్కిలి యలసటపడి నోట నురుగులు గ్రక్కుచుండెను. రక్తమును స్నానముచేసినట్లు వానిదేహమంతయు నెఱ్ఱపడి యుండెను. బాణము తగులుటచే నొక కన్ను పోయియుండెను. రహతూరువంశస్థుఁడు నీవెవ్వఁడవని వానినడుగ నతఁడు "నేను రాయమల్లుకుమారుఁడ నగుసంగుఁడను. నన్ను నాసోదరులు చంపనెంచి" రని చెప్ప రహతూరుఁడు వానికభయమిచ్చి చేయూతయిచ్చి గుఱ్ఱముపైనుండిదింపి సేదఁదేర్చ నప్పటికి వారియెదుట గుఱ్ఱపుదళము వచ్చుచున్న జాడదెలుపు దుమ్మగుపడెను. అది చూచి సంగుఁడు "అదె నాతమ్ముఁడు జయమల్లుఁడు నన్నుం దెగటార్చుటకు వచ్చుచున్నాఁడు. పృథివిరాజు సురేశమల్లుఁడు నొండొరులందాకి పోరి యలసటఁజెంది కదలలేక యచ్చట నేయుండి" రని పలికెను. రహతూరువంశస్థుఁ డామాటలువిని "భయములేదు. ఈమఠములోనికి వారురాకుండ నేను నిలిపెదను. ఇంతలో నీవు నిరపాయముగఁ బారిపొమ్మని ధైర్యముచెప్పి వానినావలకుఁబంచె. అంతఁగొంత సేపటికి జయమల్లుఁడు వచ్చి రహతూరు వంశజునిఁజూచి సంగుని మాకప్పగింపవలసిన" దనియడుగ నతఁడు సంగుఁడు నన్ను శరణుఁజొచ్చెఁగావున నతని నప్పగింపనని నిర్భయముగాఁ

బలికెను. అప్పుడు జయమల్లుఁడు "అట్లయిన మేమే వానినిబట్టుకొనెదమని మఠముం బ్రవేశింపఁబోవ రహతూరుఁడు కోపాయత్తుఁడై కత్తిదూసి జయమల్లుని వానిసేనను లోనంజొరనీక నిరోధించె. అంతట కొండొకసేపువఱకుసందడికయ్యంబుజరుగ శరణాగత రక్షణబిరుదమును బూనిన రహతూరుఁడు ప్రాణములువిడిచెను. అతఁడు గూలిన వెనుక జయమల్లుఁడు మొదలగువారు మఠముంజొచ్చి యందు సంగునిఁగానక యతఁడు మరలతప్పించుకొని పారిపోయెనని విషాదమునొంది చనిరి.

ఈవార్త రాయమల్లునకుఁ దెలిసినతోడనే యతఁడు పృథివిరాజును మందలించి చీవాట్లుపెట్టియిట్లనియె. "నాగారాపుకొడుకగుసంగుని నాకుదక్కనీయక దుండగుడ వైతివి. పాపము వాఁడు నీకు వెఱచియేగదా నిలువనీడలేక యడవులఁ గొండలఁ గ్రుమ్మరుచున్నవాఁడు. నీమొగముఁ జూడరాదు. నావద్దనుండిలేచిపొమ్ము. పోయి నీ వెప్పుడు పోరాటములె కోరుచుందువు గావున యెందేని పోరులుసలుపుచు బ్రతుకుము.

అభిమానధనుఁడగుపృథివిరాజుతండ్రిపలుకులువిని రోషముఁజెంది తనగాయములు కుదిరినవెనుక తండ్రివద్ద సెలవుగైకొని యొకగుఱ్ఱమునెక్కి యైదుగురుసేవకులను వెంటఁగొని తనయాయుధముల సంగ్రహించుకొని తానుగొప్పకార్యములఁజేసి సుప్రసిద్ధుఁడైనప్పుడుగాని మరలఁ దండ్రియింటికి రాఁగూడదని నిశ్చయించుకొని యిల్లువిడిచి విదేశములపాలై పోయెను.

రాజస్థానమున గద్వారను చిన్నదేశముకలదు. దానిని పూర్వము మీనవంశజులగు రాజు లేలుచుండిరి. చిత్తూరురాజు లాదేశమును మీనకులజులవద్దనుండి జయించి పుచ్చుకొని తమపాలనలో నుంచిరి. రాయమల్లుని సోదరుఁడు మీవారును పాలించిన కాలముల గద్వారు సంస్థానము మీవారునకు లోఁబడక స్వాతంత్ర్యము నొందెను. రాయమల్లు మరల దానిని లోబరచుకొనలేకపోయెను. పృథివిరా జిల్లువిడిచి క్రమక్రమముగా నాదేశమును జేరెను. అతఁడు పోవునప్పటి కాదేశము నందంతట బందిపోటు దొంగలు నిరంకుశవర్తనులయి పట్టపగలు దోపుడులుచేయుచు చెలరేగియుండిరి. మీనవంశజుఁ డొకఁ డాదేశమునకుఁ దాను ప్రభువునని చెప్పకొనుచుండును; కాని యతని యధికారము పేరునకు మాత్రమే. రాయమల్లుఁ డాదేశమున నతని యధికారము స్థాపింపలేకపోవుటయేగాక దొంగలదౌర్జన్యమైన నడఁపలేకపోయెను. పృథివిరాజాదేశమును జయించి మరలఁ దనతండ్రి కర్పింపవలయునని నిశ్చయించుకొని యేదేని యుపాయము దొరకకపోవునాయని ముఖ్యపట్టణమునకుంబోయెను. ఇంతలో నతనివద్ద నున్న ద్రవ్యమంతయు వ్యయమయ్యెను. అతనియనుచరులతనికన్న నిరుపేదలైయుండిరి.

తనయనుచరులకుం దనకు నొకపూట బసయు నన్నమును సమకూర్చుకొనుటకుఁ దన వ్రేల నున్న వజ్రపుటుంగరము గుదువబెట్టుట దప్ప గత్యంతరము కానఁబడదయ్యె. అతఁడా యుంగరమును దీసికొనిపోయి ఓజుఁ డను నొక వర్తకునికిఁ జూపి దానిమీఁద కొంత సొమ్మిమ్మనెను. దైవవశమున నా వర్తకుఁడు మునుపా యుంగరమును పృథివిరాజున కమ్మిన యతఁడే యయ్యెను. ఆవణిజుఁ డా యుంగరమును రాజకుమారుని గుర్తుపట్టి తద్వృత్తాంతము వినఁగోర పృథివిరాజు తనసంకల్పము మర్మము విడిచి యతనితోఁ జెప్పెను. అది విని వర్తకుఁడు సంతసించి యుపాయము చే గద్వారు దేశమున నాయాసముగ గెలువవచ్చునని యతనికి ధైర్యము చెప్పి వానికిం దోడ్పడ నెంచెను.

అనంతరము పృథివిరాజు నేర్పరి యగు నోజుని యాలోచనము విని మారువేసము వేసికొని యూరుపేరు దెలియనీక తనయనుచరులతోఁ గూడి యచ్చట మీనవంశరాజు నొద్దకొలువునకుఁ గుదిరి వానికిమిక్కిలి విధేయుఁడై భక్తిశ్రద్ధలతోఁ బరిచర్య సేయుచుండె. ఇట్లుండ నొకనాడు పండుగరాఁగా మీనరాజు నమ్మికగల తనబంట్లకందఱకు సెలవిచ్చెను. పృథివిరాజును వానికడ సెలవుఁ గైకొని తనయనుచరులను మాత్రము కోటలో రాజువద్దనిలిపి తాను పండుగ సౌఖ్యమనుభవింపక యూరుబైట చెట్లచాటున దాఁగుకొనెను. అంతలోఁ గోటలోఁ బృథివి రాజుచే విడువఁబడిన సేవకులైదుగురు పరివారశూన్యుఁడై యొంటిగనున్న మీనరాజుపయింబడి వానిందుముట్టింపఁదలంప నతఁడు ప్రాణభీతుఁడై గుఱ్ఱముపైనెక్కి కోటవెలువడి యూరుబైట కొండలలోఁ దలదాఁచుకొనుటకుఁ బారిపోవుచుండెను. అతఁడువచ్చుదారిలోనే చెట్లచాటున దాఁగియున్న పృథివి రాజు తనపన్నినకుట్ర నిర్విఘ్నముగ నెఱవేరినందుకు సంతసించి పరుగెత్తుచున్న మీనరాజును బట్టుకొని బల్లెముతో పొడిచి వానికష్టము నంతము నొందించెను. పిమ్మట మీనరాజు పరిజనులు కొంతయాగడము సేయ పృథివిరాజును వాని యనుచరులును వారి నోడించి పట్టణము పరశురామప్రీతిగావించి దేశమును స్వాధీనము చేసికొనిరి. పృథివి రాజు తానప్పుడు సర్వస్వతంత్రుఁడయ్యు నా దేశమునకు రాజగుట కిష్టములేక యోజుని దానికిఁ బాలకునిగా నియమించి తనతండ్రి పేరనే పాలింపుమని వానికిఁ జెప్పి తనకక్కడ కాలునిలువకపోవుటచే ననేక సాహసకార్యముల నింక నొనర్చి ప్రఖ్యాతి గాంచవలయు నని గద్వారువిడిచి యనుచరసమేతుఁడై యన్యదేశములకుఁ బోవనిశ్చయించుకొనెను.

ఆకాలమున మీవారు రాజ్యమునందలి బదనూరుపట్టణములో రాజ్యభ్రష్టుఁడైన యొక రాజపుత్ర ప్రభువుండెను. అతనిరాజధాని తోడాయనుపట్టణము. అతఁడొక

తురకరాజువలన జయింపఁబడి యూరువిడిచి తలదాఁచుకొనుటకు బదనూరునకువచ్చి మరల దనరాజ్యమును దానుసంపాదించుకొనుట కనేకపర్యాయములు సేవకులఁబంపి విఫలప్రయత్నుఁడై యూరకొనియె. ఆరాజునకు తారాభాయియను నొక చక్కని కూతురు గలదు. ఆబాలిక సూర్యరశ్మిరాని యంతఃపురములఁ గూపస్థ మండూకము వలె బడియుండుట కిష్టములేక ఘోషావిడిచి విల్లువంచుటయుఁ గత్తిదూయుటయు గుఱ్ఱపుసవారు చేయుటయు ఫౌజులంగూర్చుకొని కార్యములు నడపుటయు నేర్చి తండ్రిని మరల రాజ్యప్రతిష్ఠితునిఁ జేయనిచ్చగించె. ఆవన్నెలాఁడి చక్కఁదనమును సాహసమును విని జయమల్లుఁడు తనకాకన్నియనిమ్మని తండ్రికి సందేశమంపెను. ఆమె తండ్రి యామాటకుత్తరమును దానియ్యక యాపని కూతురుమీఁదనే పెట్టఁగా నామె "నాతండ్రికెవఁడు మరల రాజ్యమును సంపాదించియిచ్చునో యతఁడే నాపాణిగ్రహణము సేయుఁగాక" యని యుత్తరమిచ్చెను. జయమల్లుఁ డట్లుచేయుదునని ప్రమాణముచేసి నమ్మిక వొడమునట్లు సంచరించి తారాదేవినిం జూడఁగోర నామె తండ్రి దానికంగీకరించె. వారుభయులు పరస్పరసందర్శనము చేయువేళ జయమల్లుఁ డామెచక్కఁదనమునుంజూచి పరవశత్వముఁజెంది మతిభ్రష్టుఁడౌటచేతనో లేక రాజపుత్రులందఱు మైకమునిమిత్తముద్రావు నల్లమందు మద్దతు మితిమీరఁద్రావుటచేతనో యామెగౌరవమునకుఁ దన గౌరవమునకుఁ దగనట్లు వర్తించి యాబాలిక నవమానించె. వెంటనే యభిమాననిధి యగునామెతండ్రి ఖడ్గపాణియైవచ్చి జయమల్లుని నిలుచున్నవాని నిలుచున్నయట్లె ఖండించివైచె.

జయమల్లుని మరణవార్తలు రాయమల్లుమహారాజునకుఁ దెలిసినప్పుడు వాని కొలువునందున్న రాజపుత్రు లనేకులు కోపోద్దీపితులై తారాదేవి తండ్రినిం దెగటార్చి పగదీర్చుకొనక తప్పదని రాణాతో విన్నవించిరి. రాణావారిని వారించి యిట్లనియె. "రాజ్యమును గోల్పోయి నిలువనీడలేక మనయండనుండి యెట్టెటో కాలక్షేపము సేయుచున్న యారాజునకంత యవమానము చేసినవాఁడు నాకొడుకైనను జావవలసినవాఁడే. మానరక్షణమునకై యీ సాహసమొనర్చిన యారాజు శౌర్యమునకు మెచ్చి బదనూరుభూముల నతనికి బహుమానములుగ నిచ్చుచున్నాను.

అంతం గొన్నినాళ్లకు పృథివిరాజు తనసోదరుని మరణమును తారాదేవియొనర్చిన ప్రతిజ్ఞయును విని నత్వరంబుగ బదనూరునకువచ్చి తన్ను వివాహమాడుమని యామె నడిగెను. తనతండ్రిని రాజ్యప్రతిష్ఠితునిఁ జేయువానినేగాని వివాహమాడనని యామె యెప్పటియట్లు బలుకుటయుఁ బృథివిరాజట్లు చేయుదునని శపథముచేయ వానిసాహ

సములయందు నమ్మికగలిగి తారాదేవినిచ్చి యామెతండ్రి యతనికి వివాహము చేసెను. వధూవరులిరువురును తోడాపట్టణమును బట్టుకొనుటకు సమయము వెదకుచుండిరి. అంతలో తురకల మొహరముపండుగ వచ్చెను.

తురకరాజును వాని సైనికులు చుట్టములు నానందపరవశులై యుత్సవములం జూచుచుండిరి. పండుగకడపటిదినము నీళ్లఁబడినవెనక పీరులను శవాకారముగ కట్టి తురకలు నాలుగువీధులమొగలో బెట్టి వారాచారప్రకారము దుఃఖించుచుండిరి. జనులనేకులు గుంపులుగూడి యావినోదమును జూచుచుండిరి. అప్పుడు గంభీరాకారములును విచిత్రవేషములుం గలిగిన మువ్వురుమనుష్యులాగుంపులోఁ గానఁబడిరి. తురకరాజు తనమేడమీఁద నుండి యాయుత్సవమును జూచుచు క్రొత్తమనుష్యులపై దృష్టినిలిపి వారెవ్వరని ప్రక్కవారి నడిగెను. ఆమాటలు వానినోటనుండి కడతేరరాకమునుపె రివ్వురివ్వున నొకబాణమాగుంపులోనుండి వెడలి నిలుచున్న యారాజును గుభాలున నేలంబడవైచి శవముగఁ జేసెను. అంతట నగరమంతయుఁ గళవళముపుట్టెను. ఉత్సవముఁ జూడవచ్చినవారు నిర్విణ్ణులై పరుగెత్తిరి. మ్లేచ్ఛసైనికులు యథాయథలై పలాయితులైరి. ఆక్రొత్తమనుష్యులు మువ్వురు పృథివిరాజు తారాదేవివారి సేవకుఁడు దక్క మరొకరుగారు. వారువచ్చినపని నిర్వర్తింపఁబడినదిగదాయని యూరుబైటకుం బోవుచుండిరి. అప్పుడు కొందఱు మ్లేచ్ఛసైనికులు ధైర్యము దెచ్చుకొని వారిని దఱుమ నారంభించిరి. ఆమువ్వురు వారిని లెక్కసేయక చనుచుండ నగరద్వారమువద్ద కొండవంటి యొకయేనుఁగు వారికడ్డమువచ్చె. తోడనే తారాదేవి యొరలోనుండి ఖడ్గము నూడబెఱికి ఝళిపించి తొండమును నఱికియేనుఁగును పీనుఁగును గావించె.

అనంతర మామువ్వురు నూరుబైట సిద్ధముగానున్న తమసైన్యముం గలిసికొని యనాయకమై యరాచకమైన మ్లేచ్ఛసైన్యము పయింబడి దానిం జెల్లాచెదురుగా జేసిరి. కాలికొలఁది పరుగెత్తినవారుతక్కఁ దక్కిన మ్లేచ్ఛులు హతులైరి. తారాదేవి యొక్క మనోరథము సంపూర్ణముగ సఫలమయ్యె. తోడానగర మామెతండ్రి స్వాధీనమయ్యె. నాటి తురకరాజునకు జరగిన పరాభవమును విని యజమీరును బాలించుచున్న మ్లేచ్ఛప్రభువు పృథివిరాజును దండింపవలయునని నిశ్చయించుకొనెను. ఆవార్త విని పృథివిరాజు వాఁడు తనమీఁదికివచ్చువఱకుగనిపెట్టుకొనియుండక తానె వానిమీఁదికి ముందుగ యుద్ధమునకు సిద్ధమయి సైన్యముంగూర్చుకొని తనజాడ వారెఱుంగకుండ నడిరేయి పయనముచేసి యుదయమగునప్పటి కాయూరుఁ జేరి వారిదళంబుల నోడించి కోట నొక్కపూఁటలోఁ బట్టుకొనియె.

రాయమల్లుఁడు తనకుమారుని మహాసాహసములువిని యానందభరితుఁడై వానిం దనసన్నిధికి రమ్మని వర్తమానమంపె. జయమల్లుఁడు కులమునకు పరాభవముదెచ్చి దుర్మరణమునొందుటయు సంగునిజాడ యొక్కింతయుఁ దెలియరాకుండుటయు దలంచి రాయమల్లుఁడు పృథివిరాజొక్కఁడే తనకుంగొడుకని యెంచి చిత్తూరునకు రావించి వానిని సబహుమానముగా నాదరించె. పృథివిరాజును తండ్రికి విధేయుఁడై యుండ దలంచెను; కాని వానికిఁ జిత్తూరునగరమున శృంగారకర్తలుమాని సోమరియై భోగపరాయణుఁడై యుండుట కిష్టములేకపోవుటచే తనయిచ్ఛ వచ్చిన తెఱంగున వీరవిహారము సలుపుటకు మీవారుదేశమున పడమటిభాగముననున్న కమల్ మియర్ కోటలో కాపురము చేయఁదలంచి యచ్చటికిఁబోయెను. ఆకోటయిప్పుడుమిక్కిలి పాడుపడియున్నను మిగిలిన భాగములంజూచువారికి దానితొంటి గొప్పతనము తెలియకపోదు. దృఢమయిన రాతిగోడలు మహోన్నతములయిన గోపురములు గురుజులు మంచిమంచి మేడలు గలిగి యాకాలమున నదిసకలసౌఖ్యనిధానమై శత్రుదుర్భేద్యమయి యుండెను. పృథివిరాజందు భార్యాసమేతుఁడై వసియించి దుష్టుల దండించుచు దొంగలనడఁచుచు హాయిగనుండె. రాజపుత్రులనేకులు యామహావీరునిఁ గొలుచుటకువచ్చి యాతఁడు చిచ్చుఁగుమన్న నుఱుకుటకు సిద్ధముగనుండిరి. ఇట్లుండి పృథివిరాజొకనాఁడు తండ్రిని దర్శించుటకు చిత్తూరునకు వచ్చెను. అప్పుడురాయమల్లుడు మాళవరాజు యొక్క సేవకునితో మిక్కిలి చనువిచ్చి తనగౌరవమునకుఁ దగనట్లు వానితో మాటలాడఁజొచ్చె. ఆసంభాషణము విని పృథివిరాజు సేవకుఁడు చనినవెనుక తండ్రినిబిలిచి యట్టినీచుల కంతచనువిచ్చి మాటలాడుట రాణావంటివాని కనుచితమనియు నాడుజరిగినసంభాషణ తనకేగాక రాజబంధువుల కందఱకు నలుకపుట్టించినదనియు నట్టి చనువిలంక నియ్యఁగూడదనియు జెప్పెను. రాయమల్లుఁ డామాటలువిని కుమారునితో "నాయనా! నీవు మహాసాహసుఁడవు. రాజులం బట్టి బంధింపఁగలవు. నాకంత ప్రయోజకత్వము లేదు. నేను చుట్టుప్రక్క రాజులతో మంచిమాట చేసికొని యెట్లెటో నారాజ్యము గాపాడుకొనుచున్నాడ" నని ప్రత్యుత్తరమిచ్చెను.

పృథివిరాజదివిని తండ్రికిమాటలతో నుత్తరమియ్యక వెంటనే యచ్చోటువాసి తనసెలవునకుంబోయి యొక సేనంగూర్చుకొని మాళవదేశముపై దండువిడిసె. మాళవరాజు వానిదౌర్జన్యమునకు సైపక మహాసేనాసమేతుఁడై వేశ్యాంగనల యాటపాటలు హెగ్గడల హెచ్చరికలు వందిమాగధులకైవారములు సెలంగ మహేంద్రవైభవముతో గయ్యమునకు బయలుదేరెను. ఈమహాసేన యొకనాటిరేయి యొకచో విడిసియుండి సంగీత

సాహిత్యములతో మహాకోలాహలము చేయుచుండ రాజు గుడారమునకు సమీపమున పెద్దకలవలము పుట్టెను. అది యేమగునని కొందఱు చూచునప్పటికి శూరశిఖామణులు కొందఱాయుధపాణులై గుఱ్ఱములనెక్కి శిబిరముం జొచ్చి నిర్భయముగా రాజున్న కడ కరుగుచుండిరి. ఆకస్మికముగా శత్రువులు పయింబడుటచే మాళవసైనికులు నిశ్చేష్టులై పగతురను నిలువరింప నేరరైరి. అప్పుడు పృథివిరాజు సింగపుంగొదమవోలె మాళవరాజున్న గుడారములోనికి దుమికి యామహారాజుం జెరబట్టి వానిసైనికులు రిచ్చపడి చూచుచుండ వానిం గొనిపోయె. అంతఁ గొంతవడికి మాళవసైనికులు ఱిచ్చవాటునుండి మేలుకాంచి యాయుధముల సంగ్రహించి తమ రాజును విడిపించుటకు పృథివిరాజు వెన్నంటి తరుమఁజొచ్చిరి. ఆసైనికులు తనకుఁగూత వేటుదూరంబునకు వచ్చినప్పుడు పృథివిరాజు వారిని వారించి సమీపమునకు రావలదనియు సాహసించి రాజును విడిపించుటకు వచ్చిరేని రాజునప్పుడ పొడిచి చంపెదననియు రాక నిలిచినపక్షమున రాజునకేయపాయమును సేయననియు మాళవరాజును తనజనకుని పాదములపయింబడవైచి మరల వానిని విడిచిపుత్తుననియు వారికి సందేశమంపెను. ఆ మాటలువిని మాళవసైనికులు వెనుకకుం జనిరి.

పృథివిరాజు మాళవేంద్రునిదీసికొని చిత్తూరునకుఁ బోవునప్పటికి రాయమల్లుఁడు కొలువుదీర్చియుండె. వీరరసావతారుఁడగు కొడుకును, బిక్కమొగముతోనున్న మాళవపతినిజూచి రాయమల్లుఁడు మాళవపతి నదివఱకెన్నఁడుఁ జూచియుండమి నతఁడెవ్వఁడని కొడుకుం దరచిశరచి యడిగెను. కొడుకు తండ్రితో “నీతఁడెవ్వఁడో నేను చెప్పను. తొల్లి మిక్కిలి చనువుతో వీనితో మాటలాడిన యాసేవకునిం బిలుపింపుడు. అతఁడే చెప్పగలఁ” డనిపలికెను. రాణాయాసేవకుని బిలిపించి యతఁడెవ్వఁడని యడుగ నాతఁడు మహేంద్రవైభవుఁడగు తనయేలిక యంత నీచదశలోనుండుట గనుంగొని ఱిచ్చవడి నోటమాటరాక యెట్టకేల కతఁడు మాళవేంద్రుఁడని రాణాతో విన్నవించెను. రాణాయును వాని సామాన్యునట్లాదరింపక రాజునకుం దగు గౌరవముతో నాదరించి చిత్తూరులోఁ గొన్నిదినములుంచి వానివద్దనుండి కప్పముగ్రహించి లోఁబరచుకొని సబహుమానముగ విడిచిపుచ్చె. పృథివిరాజు తండ్రికితన ప్రతాపముఁ జూపఁగలిగితిననిసంతసించి మరల కమలమియరుకోటకుం జనియె. ఇట్టిశూరకర్మముల పృథివిరాజవలీలగా ననాయాసముగఁ జేయుచుండును గాని వానికై పెద్దప్రయత్నముఁ జేయనక్కరలేదు.

పృథివిరాజు కమలమీయరుకోటకుఁ బోయి కొన్నిదినము లుండునప్పటికి వాని పినతండ్రియగు సురేశమల్లుఁడు రాణాపై తిరుగుబాటుచేసి యుద్ధమునకు సిద్ధమయ్యెను.

పూర్వము చారణీదేవి యర్చకురాలు తనకు ప్రభుత్వము రాజ్యమువచ్చునని చెప్పినమాట మనసులోనుంచుకొని సురేశమల్లుఁడది యెంతకాలమునకు సఫలము కాదయ్యెనని వగచి సాహసేలక్ష్మియనుమాట నమ్మి భుజబలముచేత రాజ్యము సంపాదింపఁ దలఁచి తన సోదరుఁడును మహారాణాయు నగు రాయమల్లుని మీఁద గత్తికట్టెను. రాణాకుమున్న మిక్కిలినమ్మకముగల వాఁడును దగ్గరచుట్టము నగు సారంగదేవుఁ డనురాజపుత్రుఁడు రాజద్రోహియై సురేశమల్లుతోఁ జేరెను. వారిరువురుఁగలసి మేవాడుదేశముఁజొచ్చి గ్రామంబుల దోఁచుకొని గృహంబుల పరశురామ ప్రీతిగావించి కొంతదేశము నాక్రమించిరి. రాయమల్లుఁడు తనసైన్యములం గూర్చుకొని వారిపై నడచి యెదుర్కొని సంకులసమరము గావించి తాను నొక్కసామాన్యపు జోదువలెపోరి యిరువదిరెండు గాయములఁదిని యేమియుంజేయలేక యుండెను. అప్పుడు రాయమల్లుని సైన్యము పగతురచేత నిర్మూలింపఁ బడుటకు సిద్ధముగ నుండెను. అంతలో పృథివిరాజువచ్చి తండ్రిసేన నిర్మూలింపఁ బడకుండఁ గాపాడెను; కాని శత్రువులను పరాజయము నొందింపలేదు.

ఉభయులసేనలు నొండొంటికిఁదీసిపోక వెనుకంజ యిడక చావునకు వెరువక రాత్రులాయుధముల మీఁదనే బవ్వళించుచు నెప్పుడు తెల్లవారు నెప్పుడు పోరుసేయ గలుగునని యువ్విళులూరుచు దివసములంబుచ్చుచుండిరి. అట్లుండ నొకనాఁడురాత్రి సురేశమల్లుఁడు మంచము పై బండుకొని వ్రణవైద్యుఁ డగు నొకమంగలివానిచే గాయముల గుట్టించుకొనుచుండెను. అప్పుడు పృథివిరాజు మెల్ల మెల్లగ శిబిరముంజొచ్చి సైనికులచేఁ జిక్కకుండ పినతండ్రి గుడారమునకు వచ్చివానికట్టెదుటనిలిచె. వానిం జూచిసురేశమల్లుఁడు భయవిస్మయములతో బలిమినిలేచెను. లేచునప్పటికి యదివఱకు కుట్టిన గాయములనియుఁ బటాలునఁబగిలి నెత్తురులంగ్రక్కఁజొచ్చె. పృథివిరాజువాని సంభ్రమమువారించి భయములేదని నేమమడిగెను. సురేశమల్లుఁడును "నాయనా! సుఖముగానున్నాను. నీరాకచే మరింత సుఖముగలిగినదిసుమీ" యని కుమారునకు ప్రత్యుత్తరమిచ్చెను. పిదప పృథివిరాజు నేను మిక్కిలి యాకలిగొని యున్నాను. నిన్నెప్పుడు చూతునో యెట్లుచూతునో యని బెంగగొని మాతండ్రి నైనం దర్శింపక యన్నమైనం దినకనీతావునకు వచ్చితిని. నాకించుకయన్నముబెట్టింపు" మని పినతండ్రిని ప్రార్థించె. సురేశమల్లుఁడు నన్నము తెప్పింప పగలెల్ల నొకరిప్రాణముల నొకరుదీసికొనుట కై ప్రయత్నము చేసిన యారాజకొడుకులిరువురు నారాత్రి ఏకట్టకము నెయ్యము మెరయ కలసిమెలసి భుజించిరి. అనంతరము పృథివిరాజు పినతండ్రితో "రేపుమనకయ్యమును

ముగింపవలయు'నని'' పలుక "నాయనా! పెందలకడ రమ్ము పొమ్మని సురేశమల్లుఁడు బదులు చెప్పి వానిం బుచ్చె.

మఱునాఁ డుదయమున యుద్ధమారంభమయ్యెను. ఆకయ్యమున నెప్పటియట్లు పృథివిరాజే జయమునందె. సారంగదేవుఁడును సురేశమల్లుఁడును యుద్ధభూమి విడిచి పలాయితులైరి. పృథివిరాజు వారిం దఱుముకొనిపోవ నెడనెడ చిన్న చిన్న పోరాటంబులు జరుగుచుండె. వానిలో సయిత మెప్పుడు పృథివిరాజే విజయము నందుచువచ్చె. ప్రళయాంతకునిఁ బోలు రాచకుమారుని దాడికోడి సురేశమల్లెట్టకేల కొకయడవిం జొచ్చి యందు నట్టనడుమ దుర్భేద్యమగు నొకప్రదేశము నెలవుగాఁ జేసికొని పగతురకు తమ జాడలు తెలియవనుకొని యచ్చట నుండిరి. అట్లుండ నొకనాఁడు రేయి నిశ్శబ్దమైన యడవిలో కత్తులరాపిడి చప్పుడు వినంబడియె. అదివిని సురేశమల్లుఁడు 'మాయన్న కొడుకు వచ్చినట్లు తోఁచుచున్నదని' యింక నేమో చెప్పఁబోవుచుండఁగనే పృథివిరాజు సపరివారముగా వానియుంనరకు దుమికి ఖడ్గముతోఁ బినతండ్రి నొక్కయేటు వేయుటయు సారంగదేవుఁడు వానికడ్డమువచ్చి "సురేశమల్లుఁడు గాయములచేఁ బీడితుఁడై కదలలేక యున్నవాఁడు. తొల్లి యిరువది దెబ్బలకైనను సరకు సేయని యీశూరుఁడిప్పుడొకగుద్దునకైన నోపలేఁడు గావున నవధ్యుఁడని'' పలికె. అప్పుడు సురేశమల్లుఁడు 'నేను పోయినను మాయన్న కొడుకు చేతిలోనే గదా' యని పృథివిరాజువంక దిరిగి 'కుమారా! కయ్యము మానుము. నీవు నన్నుజంపిన నదియొక లెక్కలోనిదిగాదు. నాకుఁ గుమారులుగలరు. వారు రాజపుత్రులగుటచే వారికి సాయసంపత్తులు గలుగును; కాని మేము నిన్నె చంపుట సంభవించినయెడల చిత్తూరుగతి యేమగునో? నిన్నుజంపి నే నెల్లకాలము లోకనిందపాలుగావలసి వచ్చునని వీరపురుషోచితముగఁ బలికెను. దయనీయములగు పినతండ్రిపలుకులు విని పృథివిరాజు హృదయము గరుగఁ గత్తులొరలలో నుంచుఁడని తన సైనికులకానతిచ్చెను. పిమ్మట పినతండ్రియుం గొడుకును నొండొరుల బిగ్గ గవుంగలించుకొనిరి. తోడనే నిరుబలములు తమతమప్రాఁతపగలు కొండొకతడవు మరచి కలసిమెలసి కూరుచుండి యిష్టగోష్ఠిం బ్రవర్తిల్లిరి.

అనంతరము పృథివిరాజు పినతండ్రిని జూచి 'అయ్యా నేనువచ్చునప్పటికి మీరేమి చేయుచుండి''రని యడిగెను. చేయుట కేమున్నది. ఉన్నమట్టుకు దిని యుబుసుపోక పిచ్చపాడి చెప్పుకొనుచుంటి మని సురేశమల్లుఁడుత్తరమిచ్చెను. "కాని నీజాడలరయుటకై నేను విశ్వప్రయత్నము చేయుచుండుట నీ వెఱిఁగియు నింతయజాగ్రత్తతో నేలయుంటి''వని మరల కుమారుఁడడుగఁ బినతండ్రి యిట్లనియె. నాయనా! నేనేమి

చేయఁగలను? నీవునన్నెక్కడ కాలూది నిలువనుండఁ దలఁచుచుంటివి. నేనెచ్చటనైన తలదాఁచుకోవలయును గదా! అందుచే నిచ్చటనుంటి''నని సురేశమల్లుఁడు ప్రత్యుత్తర మిచ్చె. ఆరాత్రి యట్లు గడపి మఱునాఁడుదయమున పృథివి రాజు పినతండ్రిని జూచి యచ్చటకు సమీపమున నున్న భవానీదేవాలయమునకుఁ దనతో వచ్చి యాదేవికి బలిసమర్పింపుమని యడిగెను. సురేశమల్లుఁడు లోకానుభవ మెఱిఁగిన వాఁడగుటచే పృథివిరాజు దన కీనెపమున నేదేని యపాయము సేయునని యనుమానించియో యంతకు మున్న కొన్ని నెలలనుండి తెరపిలేక పోరులుసలుపుచు గాయములచేఁ బీడితుఁడై కదలఁజాలకయో పృథివిరాజును జూచి క్రిందటి రాతిరి తగిలిన గట్టిదెబ్బచే తాను కదలఁజాల కున్నవాఁడనని వంకపెట్టి తనబదులు సారంగదేవునిఁ గొంపొమ్మని యొత్తి పలికెను.

ఎవరు వచ్చినను మంచిదె యని పృథివిరాజు సారంగదేవుని దనవెంట నాలయంబునకుఁ గొంపోయి యచ్చటవానిఁ జంప నుంకించుటయు నావీరుఁడును పృథివిరాజునకు లొంగక కొంతసేపు పోరొనర్చి తుదకు వాని చేత హతుడయ్యె. తొల్లి మీవారు రాజులలో మొట్టమొదటి వానికి నప్రతిహతమగు ఖడ్గము ప్రసాదించిన యామహాదేవికిఁ బృథివిరాజు భక్తి మెరయ సారంగదేవునితల బలిగాసమర్పించి తండ్రికిఁ గల ప్రాఁతపగ దీర్చికొని సంతుష్టాంతరంగుఁడయ్యె.

సారంగదేవుని దుర్మరణవార్తలువిని సురేశమల్లుఁడు నేదియో నెపము పెట్టి యన్నకొడుకుతో జనకపోవుట చాలమేలయ్యె నని సంతసించి గుఱ్ఱమునెక్కి ప్రాణభయంబున నచ్చోటు విడిచి సపరివారముగ నొండొక యెడకుఁ బోవఁదలంచి మున్ను తాను జయించి యాక్రమించిన భూములకుం జనియె. ఆభూములలో నిరపాయముగఁ దానున్నన్ని నాళ్లుండి పగతురబారికోడి తానందు నిలువ లేనప్పుడు తనభూములు రాణాను దక్కనిచ్చుట కిష్టములేక సురేశమల్లుఁడు రాజుకన్న బలవంతులు బ్రాహ్మణులేకదా యనినమ్మి వారికి దానమిచ్చిన మాన్యములు రాజు మరల గ్రహించుటకు భయపడునని యాభూములను వారికి దానమిచ్చి తా నెందేనిం జనియె. రాణా సురేశమల్లుఁడు చేసిన యాపనికిఁ గోపోద్దీపితుఁ డయ్యు బ్రాహ్మణ క్షేత్రములను మరల గ్రహించినచో దాను దన వంశస్థులును నఱువదివేల యేండ్ల నరకకూపముల బాధపడవలయునని నమ్మి యాబాధలు పడుటకిష్టములేక బ్రాహ్మణుల జోలికి పోక యొక దండముపెట్టి యూరకొనెను.

అనంతరము సురేశమల్లుఁడు మీవారు శాశ్వతముగ విడిచి దక్షిణాభిముఖుఁడై

చని యడవుల కొండల గ్రుమ్మరు చుండ నొక్కనాఁ డొక యాఁడుమేఁక తనపిల్లను తోడేలు కబళింపకుండ సంరక్షించు చుండఁగాఁ జూచి తొల్లి చారుణీ దేవి యర్చకురాలు తనకుజెప్పిన భవిష్య ద్వృత్తాంతము జ్ఞప్తికిం దెచ్చుకొని యాసమయ మిప్పుడు వచ్చిన దని యామేఁకను బిల్లను తోడేలు బారినుండి కాపాడి యాప్రాంతములందె చరియించుచు మెల్లమెల్లగ నచ్చటి యాటవికుల లోబరుచుకొని చుట్టుప్రక్కల దేశ మాక్రమించుకొని దేవలయను గ్రామము దనకు నివాసముగఁ జేసికొని యందొక కోట గట్టి రాజై తన జీవిత శేష మచ్చటనే గడపెను. దైవయోగమున సురేశమల్లుఁడు తానుచిత్తూరునకు దొంగయైనను యచ్చటం బుట్టిపెరిగిన వాఁడగుటచే నాపట్టణ మందును మీవారు దేశమునందును ప్రేమము విడువఁజాలక తానాపురమం దభిమానము గల వాఁడగుటయే గాక యెల్లయపుడు చిత్తూరునే మాతృస్థానముగ నెంచుకొన వలసినదని తనకొడుకుల కవసానకాలమున జెప్పిపోయె. ఆమాటలయందు వానికొడుకులు విశ్వాసముంచుట చేతనే చిత్తూరున కగ్బరు చక్రవర్తి వలన మహాపాయము వాటిల్లి నపుడు రాణాయ ప్రయోజకుఁడై చావునకు వెఱచి యిల్లు దూరి నప్పుడు సురేశమల్లుని తనయులలో నొకఁడు చిత్తూరు నిమిత్తము తనప్రాణములు ధారవోసె.

ఇట్లు పినతండ్రిని స్వదేశమునుండి బారదోలి యనంతరము పృథివిరాజు తనయన్న యగు సంగుఁ డప్పటికిని జీవించియున్న వాఁడనియు వానికి వివాహప్రయత్నములు జరుగుచున్నవనియు విని తొల్లి చారుణీదేవి యర్చకురాలు చెప్పినమాటతలంచి సంగుఁడు జీవించినచో దనకురాజయోగముబట్టదని వానిని వెదకివెదకి జంపుటకు బయనమైపోవ నిశ్చయించుకొనియె. అంతలో వాని సోదరివచ్చి దీనమగు తనవృత్తాంతముజెప్పి సోదరుని పయనమాపెను.

రాయమల్లుఁడు తనకూతును సిరోహిదేశపురాజునకిచ్చి వివాహముచేసెను. ఆ కన్యక చక్కదనంబునకును సౌజన్యతకును బాతివ్రత్యమునకును బేరువడసిన యోగ్యురాలైనను మగఁడామెను నిరంతరమును దగిన యాదరణము సేయక నీచముగా చూచు చుండెను. ఆరాజునల్లమందు మద్యము మితమీఱునట్లు ద్రావియొడలెఱుంగక భార్యను కొప్పువట్టిపాన్పుమీఁదనుండి లాగిరాత్రియంతయు గటికినేలంబండుకొన జేయు చుండెను. అభిజాత్యముగల రాజకన్యక కంతకంటె నెక్కుడవమానములేదు గావున యాబాలిక తనదైన్యమును బాపుమని సోదరునకు విజ్ఞాపనమునంపుకొనియె. పృథివి రాజుసోదరీ వత్సలుండైసంగుని మీఁదికిబోవవలసిన పయనము మానిసిరోహిపట్టణమునకు బయనమైపోయి యానగరముజేరి యర్ధరాత్రమున నెవ్వరెఱుంగకుండ కోటగోడలం

దాటి యంతఃపురము ప్రవేశించి పండుకొన్న గదిలో నిలిచె. అప్పుడు సిరోహిరాజు నల్లమందుమత్తుచే మేనుమఱచి మంచముపై బవ్వళించియుండె. వానిభార్యయు భర్తచే తనవమానింపఁబడి పట్టి నేలం బండుకొనియుండె.

పృథివిరాజు తన గారాపు చెలియలి దురవస్థ కన్నులారఁ గనుంగొని కోపావేశంబున పరవశత్వంబు జెంది పరాభవానలముం జల్లార్పఁగోరి నిద్రించుచున్న మఱఁది మీఁదికి ఖడ్గము నెత్తెను. తనయన్న మగనిం దెగటార్చుటకు నంకించుటఁ జూచి యా బాలిక మహాపతివ్రతయగుటచే నట్టిక్రూరకార్యమున కిష్టపడక సోదరుని వారించి భర్త ప్రాణముల రక్షించెను. ఈకళవళములో సిరోహిరాజు మేలుకాంచి యమదూతవలె నెదుటనిలిచిన బావంజూచి భయముచే వడకుచుండ పృథివిరాజు వాని నుద్దేశించి యిట్లనియె. 'నీవు మా చెలియలికి గావించిన బరాభవమునకు దగిన ప్రాయశ్చిత్తంబు జెప్పెద వినుము. నీవామె పాదములంబడి వేఁడుకొని యామె చెప్పుల నీతలందాల్చితివా నిన్ను రక్షించెద. లేనిచో నొక్క యేటున నిన్ను గడతేర్చెద' నని గంభీరనాదముతో బలుక నా నల్లమందు పిరికి చేయున దేమియు లేక ప్రాణభయంబున నాపని కొడంబడి యట్లు చేసె.

తన చెప్పినచొప్పున నతఁడు కావించినతోడనే పృథివిరాజు మఱదిం గౌగలించుకొని వానిపై నెనరు కలిగి యాదరింప వారిరువురు కలసిమెలసి సౌహార్దమున నుండిరి; కాని రాచకొమరునకు భార్య చెప్పులు నెత్తిని దాల్చుటకన్న నెక్కుడవమానము లేదుగనుక శిరోహిరాజు హృదయమున నీపరాభవాగ్ని రవులుచుండె. పందయగుటచే నప్పుడేమియు జేయలేక యతఁడు సమయమునకై నిరీక్షించుచుండె. పృథివిరాజు రాచనగరు దొంగతనముగా ప్రవేశించనను రాజుగారికి స్నేహపాత్రుఁడై విందుల నారగించుచు మహానందమున కొన్ని దినము లచ్చట పుచ్చి తన కమల్మియరు కోటకు బోవ బయనమై మఱఁదిని వీడుకొనియె. సిరోహి మంచిమంచి మిఠాయిలకు ప్రసిద్ధికెక్కిన దగుటచే రాజమార్గ మధ్యమున దినుమని పృథివిరాజునకుఁ గొన్ని భక్ష్యముల నొసంగె.

పృథివిరాజు తనపై తనతండ్రిపై గత్తి కట్టిన పినతండ్రి శిబిరమునకుఁ బోయి నిర్భయముగ నిశ్శంకముగ నన్నముతిన్న సాహసికుఁడగుటచే దన బావ యిచ్చిన భక్ష్యములను గూడ మనంబున నే యనుమానంబు నిలుపక పుచ్చుకొని మార్గమధ్యమున వానిని భక్షించెను. భక్షించి కొంత దవ్వరుగు నప్పటికి వాని గుండెలు బరువెక్కెను. నోటమాట రాదయ్యె. గుఱ్ఱముపై గూరుచుండ లేకపోయెను. అతఁ డప్పటికిఁ దనకోటకు కొంతదూరములో నున్న మామాదేవియాలయము వద్దకు వచ్చె. అక్కడనుండి యొక యడుగైన గదలలేక యతఁడు కడసారి తన ప్రియురాలిని గనుంగొనఁగోరి తారాదేవి నచ్చటికి రమ్మని వర్తమాన

మంపెను ; కానియాదేవివచ్చులోపలనె తనకుంబ్రియనిధానంబైన యాకోటపై దృష్టి నిలిపిచూచుచు శిరోహిరాజు చేసిన విషప్రయోగముకతంబున ప్రాణంబులువిడిచె.

అనంతరముతారాదేవి యచ్చటకువచ్చి భర్తృకళేబరమునుగాంచి విలపించివీర పుత్రికయు వీరపత్నియునగుటంజేసి పతివ్రతలమార్గమనుసరింప నిశ్చయించి భర్తకు జితిపరిపించి నిర్విచారముగస్వయంవరమున కరుగు కన్యకవోలె జిచ్చురికి తనభర్తతోఁ గూడ పరమపదమొందెను. ఇప్పటి కాదంపతులుగతించిరమారమి నాలుగువందల సంవత్సరములైనను మామాదేవిగుడివద్ద నేటికిని తద్దంపతులు తమదేహములు నగ్నిహోత్రున కాహుతిచేసిన స్థలంబు గనంబడుచుండునఁట. పృధివిరాజుతనచేసిన యుద్ధములన్నిటి యందుజయముకపటోపాయములచే నొందినను మొత్తముమీఁద నతఁడధికసాహసుం డనియు రణమునవెనుకంజనిడని వాఁడనియు పిరికికండలేని వాఁడనియుజెప్ప వచ్చును,

అన్నను జంపి తాను చిత్తూరు సింహాసన మెక్కఁదలంచుట యీతనియందొక గొప్పలోపమే యనవచ్చును. ఈతఁడుగాక రాజపుత్రులలో మిక్కిలి ప్రసిద్ధికెక్కిన పృధివిరాజింకొకడు గలఁడు. అతఁడు చోహాణవంశస్థుఁడు. ఢిల్లీచక్రవర్తి. అతఁడే మహమ్మదుగోరీయను మ్లేచ్ఛరాజును మొట్టమొదట జయించి మరలనామ్లేచ్ఛుఁడు కన్యాకుబ్జభూపాలుఁడగు జయచందునిగలసి యెత్తివచ్చినప్పుడు వారిరువురచేతనోడింప బడిరణముఖంబున ప్రాణములువిడిచిన శూరశిఖామణి. చిత్తూరు రాజుకొమారుఁడగుని పృధివిరాజును ఢిల్లీచక్రవర్తియగు నాపృధివిరాజని చదువరులు భ్రమచెందఁదగదు. కాలాంతర మందాపృధివిరాజుచరిత్రము గూడ మనోరమలోఁ బ్రకటింపఁబడును.

# వివేకానందస్వామి.

ఆసేతుహిమాచల మగు భరతఖండమునం దంతట కీర్తి వ్యాపించి యున్న నీమహాత్ముని చరిత్ర మెక్కడ మాకు సమగ్రముగా లభింపలేదు. అందుచే నీతని చరిత్రము సంగ్రహముగా వ్రాయవలసివచ్చినది.

ఈయన బంగాళాదేశస్థుఁడగు శూద్రుఁడని కొందఱు క్షత్రియుఁడని కొందఱుఁ జెప్పుచున్నారు. పూర్వాశ్రమమునం దీయన పేరు నరేంద్రనాథదత్తు. సన్యసించినవెనుక నీయన వివేకానందస్వామి యని పేరుపెట్టుకొనెను. నరేంద్రనాథదత్తుయొక్క తల్లిదండ్రు లెవ్వరో వారెట్టివారో యీతనిబాల్య మేవిధముగా గడుపబడినదో మనము తెలిసికొనుటకుం దగినయాధారము లేవియులభింపలేదు. కానియీతనితండ్రి కలకత్తానగరవాసుఁడే యనియు నరేంద్రనాథదత్తు తత్పట్టణమునందే పుట్టి పెరిగి యింగ్లీషువిద్య చదువుకొని తుదకు పట్టపరీక్షయం దనగా బి- యే- పరీక్షయందుఁ గృతార్థుఁ డయ్యెనని కొన్ని గ్రంథములం జదివినారము. ఈయన ప్రథమమందు బ్రహ్మసమాజ మతాచార్యుఁ డగు కేశవచంద్రసేననితోఁ గలసి యామతాభిమానముగలిగియుండెనఁట. అనంతరము శ్రీరామకృష్ణ పరమహంసయొక్క మహిమలు విని యతనిశిష్యుఁడై నరేంద్రనాథదత్తు వాని యనుగ్రహమువలన వేదాంతవిద్యోపదేశమునొంది బ్రహ్మజ్ఞానసంపన్నుఁడై గురువుగారి మరణానంతరమున లౌకికవ్యాపారములపై విరక్తిపొడమ సన్యసించి వివేకానందస్వామి యనుపేరం బ్రసిద్ధుఁడై తన జీవితశేషమంతయు లోకోపకారార్థమై గడపి యుపనిషన్మతమును భరతఖండమునందేగాక యమెరికాఖండమునందును యూరపుఖండమునందును బోధించెను. ఈయన సన్యసింపకమునుపును సన్యసించినవెనుక కొంతకాలమును మనదేశమందేయున్నను వానిపే రెవ్వరికిం దెలియరాదయ్యె. అమెరికాఖండమునకుఁ బోయినవెనుకనే యీతనియం దణగియున్న జ్ఞానవిశేషమంతయు బయలుపడుటయు నందుమూలమున లోకమంతయు నతని నెఱుఁగుటయు సంభవించెను.

అమెరికాఖండమున యూనైటెడ్డు స్టేట్సను దేశముగలదు. అందు షికాగో యను గొప్పనగరమున్నది. ఆదేశస్థులందఱు కోట్లకొలఁది ధనము చందాలమూలమున జేర్చి షికాగోనగరమున 1893 సం॥ రమున గొప్పప్రదర్శనము జరిగించిరి. ఆప్రదేశమునందే దేశపుమనుష్యులు మున్నెన్నఁడు జూచియుండని చిత్రములు చూచునట్లును విని

నది. ఈయన యీ దేశమున బోధించినది వేదాంతమతము. అనగా నుపనిషత్తులలోని మతము. ఆయనకు శంకరాచార్యునియందును రామానుజాచార్యునియందును మిక్కిలి గౌరవము గలదు. వేదాంతమతము సర్వోత్కృష్టమైన దనియు నది తక్కినమతములవంటిది గాదనియు మహమ్మదీయమతము క్రైస్తవమతము మొదలుగునవి యొక్కొక్కపురుషునిమీఁద నిలిచియున్నవనియు నాపురుషుఁడు లేడనిగాని యాపురుషునియం దట్టి మహిమలు లేవనిగాని నిర్ధారణచేయఁబడినప్పుడు తప్పక యామతములు నశింపవలసియున్నవనియు వేదాంతమత మెవరో యొకపురుషునిమీఁద నిలిచియుండలేదు గావున నది సర్వకాలములందు సర్వదేశములయందు సకలజాతులవారికి నవలంబనీయ మనియు నతఁడు బోధించెను.

పీఠములమీఁద నెక్కి మనకు గురుస్వాముల మని చెప్పుకొనుచు సన్యాసులయ్యు జమీందారులకంటె నెక్కువభోగముల ననుభవించు మతగురువులు నశించినప్పుడుగాని మనదేశ మభివృద్ధిపొందదని యాయన పలుచోట్ల నొక్కిచెప్పెను. వేదాంతవిద్య జాతిభేదములేక సకలజనులకు నుపదేశింపఁ దగినదనియును చండాలాదినీచజాతులకుఁగూడ విద్యాబుద్ధులుచెప్పి బాగుచేయవలసినభారము మనమీఁద నున్నదనియు నీచజాతులు హీనస్థితిలోనుండుటచేతనే మనదేశము చెడిపోయినదనియుఁ గావున వారిస్థితిని జక్కఁజేయుటకు మనమందఱము పాటుపడవలసిన దనియు వివేకానందస్వామి యనేకోపన్యాసములలో బ్రసంగించుచువచ్చెను. అంతియగాక తాను చనిపోవులోపుగ పదిమంది మాలవాండ్రనైన నుత్తమబ్రాహ్మణులుగఁజేసి మృతినొందుదునని చెప్పెను. కాని యీకార్యము నెరవేరకముందె యాయనమృతిపొందెను. తక్కువజాతులవారి నున్నతస్థితికి దెచ్చుట కీయన కిష్టమే. ఆవిషయమున నొకయుపన్యాసమం దాయన యిట్లుచెప్పియున్నారు. "బ్రాహ్మణులు మొదలగు నగ్రవర్ణములవారు తమ యాచారవ్యవహారములు వదలుకొని తక్కువజాతులలో కలియఁగూడదు. కాని మాలవాండ్రు మొదలగు తక్కువజాతులవారికి వేదశాస్త్రములు మొదలగువిద్యలు చెప్పి వారి నగ్రవర్ణులతో సమానులుగఁ జేయవలయును. ఇదియే నీచజాతుల నున్నతస్థితికిఁ దెచ్చుట.

అమెరికాఖండమునందు మతమహాసభ ముగిసినవెనుక వివేకానందునియుపన్యాసముల నెంత వినినం దనివితీరక యచ్చటివారనేకులు కొంతకాలము తద్దేశమున నుండి యుపన్యాసముల నింక నిమ్మని ప్రార్థించిరి. అందుచే నాయన మరిరెండుసంవత్సరము లచ్చట నుండవలసివచ్చెను. ఆకాలమునం దాయన ప్రతిదిన ముదయము మధ్యాహ్నము

సాయంకాలము వేరువేరుస్థలములయందు ప్రజ లడిగిన మతవిషయములగూర్చి యుపన్యాసించుచు స్థలాంతరములనుండివచ్చిన పెక్కుజాబుల కుత్తరములవ్రాయుచు నిమిషమైన వ్యవధిలేక యుండెను. అమెరికాఖండమునందున్న యనేక సంఘములు సమాజములు సభలు నొకదాని నొకటి మించునట్లుగౌరవపురస్కారముగా వానిని రావించి యాతఁడు చేసిన యుపన్యాసముల విని సంతసించెను. ఆదేశమునందు నాస్తికులుండుటచేత వారందఱు స్వామిని తమతమ సమాజములకు బిలిపించి యీశ్వరుఁడున్నాఁడని ఋజువు చేయు మని యాయన నడిగి యనేక విషమప్రశ్నలువేసి చిక్కుచిక్కులం బెట్టిరి. కాని యతఁడు వారి కాధారములయిన ప్రకృతిశాస్త్రములచేతనే వారి నోళ్లడచి యీశ్వరాస్తిక్యమును స్థాపించి యాసమాజములలో నెగ్గి వచ్చెనఁట. అమెరికాఖండమునం దతఁడున్న కాలములో కొందఱు నాస్తికులాస్తికులయిరి. కొందఱు క్రైస్తవులు స్వమతములను విడిచి వివేకానందస్వామికి శిష్యులై తమ పూర్వనామములఁ గూడ మార్చుకొనిరి. ఒకదొరగారు యోగానందస్వామియని పేరుపెట్టుకొనిరి. ఒకదొరసాని తనతొల్లిఁటి పేరువిడచి నివేదితయను పేరంబరగుచున్నయది. ఆమెయే హిందూదేశమునకు వచ్చి కలకత్తా కాశీ మొదలగు నగరములలో మన మతవిషయములగు నుపన్యాసములనిచ్చి కొన్ని గ్రంథములను గూడ రచియించినది.

వివేకానందుఁడింక కొంత కాలమువఱకు జీవించి యున్న పక్షమున నమెరికాలో కాలిఫోర్నియా యను మండలమున నొక దేవాలయమును గట్టింపవలయునని సంకల్పించుకొనియె. ఇట్లమెరికాఖండములో నతఁడు వేదాంతమతమును గూర్చి రెండు సంవత్సరములు కొంతపనిచేసి స్వదేశమును జూడవలయునని బయలుదేరి ముందుగా సింహళద్వీపమునకు రాజధానియైన కొలంబో నగరమున దిగెను. ఆనగరమున నతఁడు దిగినాడను వార్త విని నదిమొదలు మనదేశస్థులు జగత్ప్రసిద్ధిగాంచిన యామహాత్ముని దమతమపట్టణముల కెప్పుడు రావించి వాని వాక్యామృతము నెప్పుడు గ్రోలుదుమాయని యువ్విళ్లూరుచు, వానిని గౌరవపూర్వకముగాఁ బిలిచిరి. వివేకానందస్వామి కొలంబోనుంచి బయలుదేరి పూర్వము తనకు సహాయముచేసి తన్నమెరికాఖండమునకు బంపిన చెన్నపురివాసుల యెడల కృతజ్ఞుఁడై వారిని జూడవచ్చెను. ఆసమయమునఁ జెన్నపురివాసు లాయనకుఁ గావించిన మహాగౌరవముఁ జూచితీరవలయును; కాని వర్ణింప నలవిగాదు. అతఁడచ్చటఁ గొన్ని యుపన్యాసముల నిచ్చి యనంతరము కలకత్తానగరమునకుఁ బోయెను. తమదేశములోనున్నంతకాల మాయనప్రజ్ఞల నించుకయు నెఱుంగని బంగాళాదేశస్థులు

విదేశములలో మిక్కిలి పేరువడసిన యాసన్యాసిని మిక్కిలి గౌరవించి వాని యుపన్యాసములవలన లాభముపొందిరి. పిమ్మట వివేకానందుఁడు బొంబాయి, యలహాబాదు మొదలగుప్రదేశములకుఁబోయి దాదాపుగ హిందూదేశమంతయుఁ దిరిగి వేదాంతమత మందఱ కుపదేశించి యనంతర మింగ్లాండుదేశమునకుఁ బోయెను.

అక్కడ చతుర్వేదములపారమును జూచినవాఁడును శాస్త్రముల రహస్యమెఱిఁగినవాఁడును స్మృతుల ధర్మమును తెలిసినవాఁడును సంస్కృతభాష కూలంకషముగ నేర్చినవాఁడును విద్యాసముద్రుఁడునగు మోక్షమూలరు పండితుఁడు నివసించి యుండుటఁచే వివేకానందుఁ డామహాపురుషుని దర్శించుటకుఁబోయెను. వేదాంతవిద్యాభిమానులగునాపండితు లిరువురునొండొరుల గౌరవించుకొని హిందూదేశమునుగూర్చి చాలసేపు ముచ్చటించిరియొకదినము సంతోషమునగడపిరి. వివేకానందుఁడు మోక్షమూలరు పండితునితోఁగలసి యాతనియింటనున్నపుడు మహర్షితోఁ గలసి యొకయాశ్రమమున నున్నట్లే యున్నదనిచెప్పెను. వివేకానందస్వామి యింగ్లాండులో నున్నపుడు తద్దేశస్థులు వాని యుపన్యాసములను మిక్కిలి శ్రద్ధతోను గౌరవముతోనువినిరి. వివేకానందస్వామికి సంఘసంస్కారమునందిష్టములేదనియు హిందువులందఱు పూర్వాచారప్రకారము తప్పక నడచుకొనవలసినదని యాయన యభిప్రాయమనియుఁ గొందఱుచెప్పుచున్నారు; కాని వారి మాటలుసరికావు.

వివేకానందస్వామి తాను స్వల్పసంస్కారముల జేయువాఁడను కాననియు సంస్కర్తలకంటె నెక్కువ సంస్కర్తననియు గొన్నికొన్ని యుపన్యాసములలోఁ జెప్పెను. ఆయన చరిత్రమును జక్కగా బరీక్షించినవారికి మొదటినుండియు నాయన సంస్కర్తయేయని తోఁచకమానదు. కలియుగమందు సన్యాసము బ్రాహ్మణులకేనిషిద్ధమనియున్నది. అట్లుండఁగా తాను బ్రాహ్మణేతరుఁడయ్యు వివేకానందస్వామిసన్యసించుటయేయొకసంస్కారము. అట్లుసన్యసించి సన్యాసిధర్మములనెఱపుచు కర్మభూమియగు భరతఖండమునందుండక మహాసముద్రము దాటి నౌకాయాత్రలుచేసి కర్మబాహ్యములగు మ్లేచ్ఛదేశములకుఁబోయి జాతిమతభేదములు లేనిక్రైస్తవులతోఁ గలసిమెలసి చిరకాలమునుండి వారియిండ్ల భోజనములుచేసి మనవారి యభిప్రాయప్రకారముగా బ్రాహ్మణులకొక్కరికే యుపదేశింపఁబడఁదగిన వైదిక ధర్మములను బ్రహ్మవిద్యను ననార్యులగు మ్లేచ్ఛుల కుపదేశించి మనమతమునకు విరుద్ధముగా చరించిన వివేకానందస్వామి సంస్కారమునకు విరోధియని పలుకుట కేవల హాస్యాస్పదముగాదా? ఆయనచేసిన

యుపదేశమిది. "ఇంగ్లీషువారు చేయుచున్నారను కారణముచేత నే పని చేయవలదు. అది మంచిదేయైనపక్షమునఁ జేయవలయును. మన శాస్త్రములఁ జదువకుండ నిరాకరింపవద్దు. మన మతగ్రంథము లన్నియుం జదివి యందులోనున్న మంచిగ్రహింపవలయును. మనశాస్త్రములలో దేశాభివృద్ధికిభంగకరములైన సంగతు లనేకములున్నవి. వానిని మంచివానిఁగ మార్చుకొని మనమభివృద్ధిపొందవలయును. మనమందఱము మూఢవిశ్వాసములోఁ బడియున్నారము. ఆమూఢ విశ్వాసము నశించినప్పుడుగాని దేశము బాగుపడదు. విదేశప్రయాణములు హిందువు లందఱు యథేచ్ఛముగా చేసి యాయాదేశములందున్న క్రొత్తవిద్యలు నేర్చుకొని మనదేశమును బాగుచేయవలసినదే కాని దేశమునువిడిచిపోవుట తప్పుగాదు." ఈమొదలగు సంగతులే యతఁడు తన యుపన్యాసములలోఁ దరుచుగఁ జెప్పుచు వచ్చెను. మతమునందు సంఘమునందు ననేకసంస్కారముల నాయన చేయ సంకల్పించెను. విదేశప్రయాణము మొదలగు సంస్కారమునం దాయనకు మిక్కిలి యిష్టమని తెలియజేయుటకై యాయన జపానుదేశమునుండి వ్రాసిన జాబును యుపన్యాసములలో కొన్నిభాగముల నీక్రింద తెలిగించి యుదాహరించుచున్నాము.

"జపానుదేశస్థులు ప్రస్తుతకాలమున కనుగుణముగా నడుచుకొనుట యావశ్యకమని తెలిసికొనిరి. వారు తమదేశస్థులలో నొకఁడు కనిపెట్టిన క్రొత్తఫిరంగులతో సన్నాహము చేయఁబడిన యొకమహాసేనను సిద్ధముచేసియున్నారు. ఆఫిరంగులు తక్కిన దేశములవానికిఁదీసిపోవు. అగ్గిపుల్లల యంత్రశాలలు చూచువారికి మిక్కిలి వినోదమును కలిగించుచున్నవి. జపానువారు ప్రతివస్తువును తమదేశమునందే చేసికొనుటకు ప్రయత్నించుచున్నారు. ఈకాలపు నాగరికత నిచ్చటి మత గురువులుగూడ నేర్చి యవలంబించినారు. జపానువారి గొప్పతనమంతయు నేనొక్కజాబులో వ్రాయఁజాలను. కాని మనవాండ్రలో పడుచువాండ్రు సంవత్సరమునకుఁ గొందఱు చొప్పున వచ్చి యీదేశమును జూతురుగాక యని కోరుచున్నాను. వారిట్లున్నవారు. మీరెట్లున్నవారు? యావజ్జీవము శుష్కప్రియములు పలుకుచు కాలము పాడుచేయుచున్నారు. ఒకమారువచ్చి యీదేశస్థులనుజూచి సిగ్గుపడి తలలువంచుకొనుఁడు. కూర్చుని ముసలివాండ్రవలె కదలలేక యిల్లువిడిచిన జాతిపోవునని భయపడుచున్నారా? వేయియేడ్లనుండి మూఢవిశ్వాసములో మునిఁగి తేలుచు నీయన్నము ముట్టవచ్చు నా యన్నము ముట్టఁగూడదను కుశంకలతోఁ గాలమంతయు గడపుచు భూతదయనంతను జంపుకొని మీరిప్పుడున్నారు. చచ్చిచెడి పుస్తకములను వల్లనవేసి పెద్దపరీక్షలయందుఁ జేరి

యేక చేరీలోనో ముప్పది రూపాయలు గుమాస్తాపనికి దేవులాడుటయో లేక ప్లీడరగుటయో మీ పురుషార్థముగా నున్నట్లు గానఁబడుచున్నది. మీ పుస్తకములను మీ బియ్యే గౌనులను మీ పట్టాలను మిమ్ములను ముంచివేయుటకు సముద్రములో నీరులేదా? రండి పౌరుషము దెచ్చుకొనుండి. మీ కూపములు విడచి బైటికిరండి. ఇతరజాతు లేవిధముగా మహాభివృద్ధిని బొందుచున్నవో చూడుడి. వెనుకకుఁ జూడక ముందడుగే వేయుఁడి.

వివేకానందస్వామి వర్ణముల విషయమున నొక యుపన్యాసము సేయుచు నిట్లనిరి. ఒకవర్ణమునకుఁ దక్కినవర్ణములకంటె నెక్కువ యధికారము గౌరవము నిచ్చు దినములు గతించిపోయినవి. అవి మరలరావు. వానినిగురించి మనము పోరాడుచున్న పక్షమున మనము క్రమక్రమంబున బలహీనుల మగుదుము. ఈవర్ణవిషయమున మహమ్మదీయ మతముగూడ కొంతపని చేసినది. మహమ్మదీయ పరిపాలన యధమజాతులకును బీదలకును విముక్తి గలుగఁజేసినది. అందుచేతనే హిందువులలో నైదవవంతు జనులు తురకలైరి. ఇదియంతయు బలవంతముగా ఖడ్గముతోనే వారు చేసిరని మనమనరాదు. అట్లనుట కేవలముపిచ్చి. మన మేమియు సేయక యూరకున్న పక్షమున నీ చెన్నపురిరాజధానియందలి జనులలో సగముక్రైస్తవులగుదురు. నేను మలబారుజిల్లాలో నొక విచిత్రమైనయాచారము చూచితిని. మాలవాఁడు బ్రాహ్మణులునడచునట్టి దారినినడువరాదు. ఆమాలవాఁడే క్రైస్తవుడో మహమ్మదీయుడో యైవచ్చినప్పుడు మనము వానిని స్పృశియించుటకైన సందేహింపము. దీనినిబట్టి మన మేమి తెలిసికొనవలయును? ఆమలబారులోనుండు వారందఱు పిచ్చివాండ్రనియు వారియిండ్లు పిచ్చివాండ్ర వైద్యశాలలనియు గ్రహింపవలయును. ఇట్టి దుష్టాచారములుగలజాతులవా రుండుటతెలవంపులు గావా? శూద్రుఁడు వేదము విన్నపక్షమున వాని చెవిలో సీసముకరగించి పోయవలయునట. వాఁడు వేదముచ్చరించిన నాలుక కోయవలయునఁట! ఇట్టిభయంకరవాక్యములుగల గ్రంథములనేకములు మనపూర్వులువ్రాసినవున్నవి. అట్లువ్రాసిన పాపాత్ముల నేకులు ప్రతిష్ఠలను నంప ప్రతికాలమునందు నుండుచువచ్చిరి.

ఈకాలమునందు వర్ణభేదములను గూర్చియెన్నో వివాదములు పొడముచున్నవని నేను విచారించుచున్నాను. ఇట్టివాదములుండఁగూడదు. ఇవి యుభయులకునందు ముఖ్యముగ బ్రాహ్మణులకుమంచిదిగాదు ఏలయన అగ్రవర్ణములకుఁగల ప్రత్యేక గౌరవము లడుగంటినవి. కావున బ్రాహ్మణుఁడు తక్కిన వర్ణముల వృద్ధికొఱకు పాటుపడవల

యును. అట్లు చేసినవాఁడు దానినెంతకాలము చేయునో యంతవఱకు బ్రాహ్మణుఁడు. అట్లు చేయక ధనార్జనము చేసి కొన్నవాఁడు బ్రాహ్మణుఁడు కాఁడు.

శూద్రులకు! నేనొక్కమాట చెప్పుచున్నాను. మీరు తొందరపడక వేచి యుండుఁడు. వంక దొరికినప్పుడల్ల బ్రాహ్మణులతో వివాదము లాడవద్దు. ఏలయన యింతకాల మణగియుండుట మీలోపమే. బ్రహ్మవిద్యయు సంస్కృతమును మి మ్మెవ్వరు నేర్చుకొనవద్దనిరి? ఇంతకాలము మీ రేమి చేయుచుంటిరి? ఇన్నాళ్ళు సోమరులై యుండి యెవ్వరో మీకంటె నెక్కువ తెలివితేటలు నెక్కువ చాకచక్యము నెక్కువ యదృష్టము గలిగియున్నారని యిప్పుడు మొగము ముడుచుకొనిన నేమిలాభము? మీరు సంస్కృతము మొదలయినవి చదువుకొని బ్రాహ్మణులగుఁడు. మనమంద ఱొక్కయాలోచనమీఁద నడచినప్పుడు బలవంతుల మగుదుము. మనోనిశ్చయమే బలము. దీని కొక్క తార్కాణము చెప్పెద వినుఁడు. నాలుగుకోట్లమంది ఇంగ్లీషువారు ముప్పదికోట్లమంది హిందువుల నెట్లు పరిపాలించుచున్నారు? ఆ నాలుగుకోట్ల జనులు నొక్కయాలోచనపై నడుచుచున్నారు. అందుచే నపరిమితమైన బలము వారికిఁ గలిగినది. మీ ముప్పదికోట్ల జనులు నొకరికొకరి సంబంధము లేకుండ ముప్పదికోట్ల విధముల నడుచుచున్నారు. అందుకే మీగతి యిట్లున్నది.

వివేకానందుని గ్రంథములలో నిట్టిసంగతు లనేకము లున్నవి. చోటుచాలమి నిచ్చట వ్రాయుటకు వీలులేదు. వివేకానందస్వామి యత్యంతమైన దేశాభిమానముగల సత్పురుషుఁడు. మనయార్యుల గొప్పతనమును మనమతముయొక్క ప్రాశస్త్యమును లోకమునకు వెల్లడిచేయవలయు నని బాల్యమునందె సన్యసించి ఖండాంతరములకుఁ బోయి చక్కగా పనిచేసెను. ఈయన సంకల్పములన్నియు నెరవేరకమున్నె మన దురదృష్టమున బాల్యమునందె పరలోకగతుఁ డయ్యెను. ఈయన శిష్యు లగు నభేదానందస్వామి శారదానందస్వామి మొదలగువారు వానిమార్గము ననుసరించి యే పని చేయుచున్నారు.

---

# ద్వారకనాథమితర్.

ఇతఁడు బంగాళాదేశములో హుగ్లీమండలమునందలి అంగునిశీ యను గ్రామమున 1833 సంవత్సరమున జన్మించెను. వానితండ్రి హుగ్లీకోర్టులో నొక న్యాయవాదిగా నుండెను. ద్వారకనాథుఁడు తక్కినపిల్లలతోడిపాటు గ్రామమునందలి బడిలో చదువ నారంభించెను. అతఁడు డేండ్లవయసువాఁడయినప్పుడు ఇంగ్లీషుచదువుటకు హుగ్లీ పాఠశాలలోఁ బ్రవేశించెను. 1846 వసంవత్సరము కాలేజీస్కూలులో రెండవతరగతిలో జేరెను. అక్కడ చదువునప్పు డతఁడు బుద్ధికుశలతకు మిక్కిలి ప్రసిద్ధికెక్కి నెల కెనిమిదిరూపాయలు జీతముగల విద్యార్థివేతనము సంపాదించెను. తరువాత 1849 సం॥ మున రాణీ కాత్యాయనీ యను నామెయిచ్చిన నెలకు పదునెనిమిదిరూపాయలు జీతముగల విద్యార్థివేతనముసంపాదించి ద్వారకనాథుఁడు 1850 వ సంవత్సరమున విద్యార్థివేతనములకై ప్రయత్నముచేయువారందఱిలో నగ్రగణ్యుఁడై నిలిచె. 1851 వసం॥రమున సంవత్సరాంతపరీక్షయందుఁ గృతార్థుఁడై నెలకు నలువదిరూపాయలు చొప్పున విద్యార్థివేతనముం బడసెను. 1853 సం॥రమున ఆంగ్లేయభాషలో మిక్కిలి ప్రశస్తమైన యుపన్యాసమువ్రాసినందు కతఁడు బంగారుపతకమును మఱుసటిసంవత్సర మున మఱిరెండుబంగారుపతకములను బహుమానములుగాఁ బడసెను. విద్యార్థిగా నున్నప్పు డతనికి దేశచరిత్రములఁ జదువుటయందు మిక్కిలి యభిరుచియుండెను. అతనికి గణిత శాస్త్రమునం దమితప్రజ్ఞయుండుటచే మిక్కిలి చిక్కుగల లెక్కల నవలీలగా నతఁడు చేయుటచూచి యుపాధ్యాయుఁ డొకనా డతనితో నిట్లనియె. "హిందువులలో స్వతస్సిద్ధ మగు బుద్ధికుశలతగలవాఁడవు నే నెఱిఁగినంతవఱకు నీవొక్కడవే" యని పలికెను.

ద్వారకనాథుఁడు చదువుముగించి పాఠశాలవిడిచినతోడనే దైవయోగమునఁ దండ్రి పరలోకగతుఁ డగుటచే నేదేని యుద్యోగమునుసంపాదించి కుటుంబపోషణముఁ జేయవలసివచ్చెను. దొరతనమువారిచేతిక్రింద నేదేని యుద్యోగముఁ జేయు టతని కెంత మాత్ర మిష్టములేనందున నెట్లైన శాస్త్రిపరీక్షయందుఁ గృతార్థుఁడై న్యాయవాదిగా నుండవలయునని యతఁడు సంకల్పించుకొనెను; కాని దారిద్ర్యముచేత దనమనోనిశ్చయ

మును మాన్పుకొని కలకత్తాలో పోలీసుమేజస్ట్రీటుకచేరిలో నెలకు నూటయిరువది రూపాయిలు జీతముగల యుద్యోగ మొకటి కాళీవచ్చినందున యతఁడు దానింగూర్చి ప్రయత్నించి యందుఁ జేరె. చేరి యందు చిరకాల ముండక ద్వారకనాథుడు శాస్త్రి పరిక్షకుఁ జదివి యందుఁ గృతార్థుఁడై న్యాయవాది యయ్యెను. న్యాయవాదియై తన పనిలో మంచిపేరు సంపాదించుటకై చాల పరిశ్రమచేసెను. న్యాయవాదుల కెంత బుద్ధికుశలతయున్న నెంత ప్రజ్ఞయున్న దమసామర్థ్యముం జూపుటకుఁ దగినసమయము రావలయును గదా?

ద్వారకనాథుఁడు మొదటినుండియు నదృష్టవంతుఁ డగుటచే పనియారంభించిన యాఱుమాసములకే యొకపెద్దవ్యాజ్యమున నొకగొప్పన్యాయవాదికి సహాయుఁడుగా నేర్పరుపఁబడెను. అతని భాగ్యవశమున నావ్యాజము విచారణకు వచ్చినప్పు డాపెద్ద న్యాయవాది యూరలేకపోవుటచే ద్వారకనాథుని తెలివితేటలు గనబరచుటకు మంచి యవసరము దొరకెను. తనవృత్తియందు మిక్కిలి యారితేరినవాఁడు గాకపోయినను ద్వారకనాథుఁడు న్యాయాధిపతుల (జడ్జీల) మనస్సులకు నచ్చునట్లు వ్యాజమునందలిసంగతు లెల్ల సరటిపండొలిచి చేతి కిచ్చినట్లు చెప్పి బోధించి వాదించెను. దీనితో నతనికి మంచిపేరుగలుగఁ గీర్తి దేశమందు వ్యాపించెను. ఆతని సమకాలికుఁడై న్యాయవాదిగా నున్న యొకదొర ద్వారకనాథుని యప్పటి తెలివితేటలంగూర్చి యిట్లువ్రాసెను. "ద్వారకనాథుఁడు వాదనకు దిగినప్పుడు నాతోఁ గలసి పనిచేసినను నా యెదుటిపక్షమునం బనిచేసినను నాకును వినువారి కందఱకును మిక్కిలి యద్భుతమును గొలుపుచుండువాఁడు."

1862 సం॥రమున బంగాళాదేశమం దగ్రన్యాయసభ అనఁగా హైకోర్టు స్థాపింపఁబడెను. అది యేర్పడినది మొదలు ద్వారకనాథునిఖ్యాతి యంతకంత కెక్కువయ్యెను. ఖ్యాతితోఁగూడ ధనార్జనము నతిశయించెను. ఏలయన నతఁ డాన్యాయసభలోఁ బని నారంభించునప్పటికి వానికంటె నెక్కువ యభ్యాసము నెక్కువపేరుగల న్యాయవాదు లిరువు రుండిరి. వారిరువురిలో నొకఁడు మృతినొందుటయు రెండవయతఁడు న్యాయాధిపతి యగుటయుఁ దటస్థించెను. అందుచే నతఁ డచ్చటి న్యాయవాదుల కెల్ల నాయకుఁ డయ్యెను. ఆ కారణమున దేశస్థులందఱు బనివచ్చినప్పు డతనిసహాయము నే కోరుచువచ్చిరి. న్యాయవాదిగా నున్నపు డతఁడు నిర్భయుఁడై స్వతంత్రుఁడై యుండి పేదల కేవియేని చిక్కులు సంభవించినపుడు ధనము గ్రహింపకయే వారిపక్షము బూని వాదించుటకు సిద్ధముగ నుండును.



400

మనదేశమున కింగ్లీషువర్తకులు కొందఱువచ్చి బంగాళాపరగణాలో నీలిమందు, కాఫీవిత్తులు, తేయాకు మొదలగుసరకులు పండించి లాభ మపారముగ గ్రహించుచున్నారు. 1865 సంవత్సరమం దాదొరలు కొందరును బంగాళాదేశపు జమీందారులు కొందఱును గలసి సిస్తులనిమిత్తము రహితులను బాధించి వారిపై హైకోర్టులో గొప్ప వ్యాజ్యెము తెచ్చిరి. అప్పుడు ద్వారకనాథుఁడు దీనదశలో నున్నరహితులపక్షముఁ బూని వాదించెను. ఆవ్యాజ్యెములు కలకత్తాహైకోర్టులో పదునైదుగురుజడ్జీలు విచారణ చేసిరి. ఆవ్యాజ్యెమువిచారణమనేకదినములు పట్టినందున ద్వారకనాథుఁడు ప్రతిదినము పదకొండుఘంటలకులేచి సాయంకాల మైదుఘంటలవఱకు నిలువంబడియేవాదనసేయుచు దేహ మలసినను తనవాదనమాత్రము బలహీనము గాకుండునట్టుచెప్పి చూచువారి కందఱకు మహాద్భుతమును గొలిపెను. ఆవ్యాజ్యెమున న్యాయసభలోని ముఖ్యన్యాయాధిపతి ద్వారకనాథునిపై యించుక కక్షఁబూని మాటిమాటికి యక్షప్రశ్నలవంటి ప్రశ్నలువేసి యాతనిం దడఁబడఁజేయుటకుఁ బ్రయత్నము చేయుచువచ్చెను; కానియాతఁడట్టియొక్కప్రశ్నకైనను దడఁబడక న్యాయాధిపతులందఱు నివ్వెరపడునట్టు ప్రత్యుత్తర మిచ్చెను. ఈవ్యాజ్యెమున నితఁడుచూపినఁ యసాధారణప్రజ్ఞచేత ననంతరము కొన్నిదినములలో దొరతనమువారి న్యాయవాది (గవర్నమెంటుప్లీడరు) గా నేర్పరుపఁబడెను. దీనిలో నుండియే యతడు కొలదికాలమున హైకోర్టు జడ్జీగా నియమింపఁబడెను.

అదివరకు శంభునాథపండితుఁ డనునతఁ డాహైకోర్టులో న్యాయాధిపతిగా నుండెను. అతఁడె బంగాళాహైకోర్టులో మొట్టమొదటి న్యాయాధిపతి. అతఁడు 1867 వ సం॥న జూనునెల యాఱవతేదిని లోకాంతరగతుఁ డయ్యె. అప్పటికి ద్వారకనాథుఁడు ముప్పదిమూఁడేండ్ల వయసువాఁడు. ఇదివఱకు హిందూదేశమున హైకోర్టుజడ్జీలుగా నియమింపఁబడిన స్వదేశస్థులలో నింతచిన్నవయసువా రెవ్వరునులేరు. ఇంతటి చిన్నప్రాయమువాని నంతటి మహాపదవికి దొరతనమువారు నిశ్శంకముగా నియమించుట చేతనే యాతఁడెంతటిబుద్ధిశాలియో యెంతటి ప్రజ్ఞావంతుఁడో మన మూహింపవచ్చును. ద్వారకనాథుఁ డాఱుసంవత్సరము లాహైకోర్టునందు న్యాయాధిపతిగా నుండెను. అప్పటి ముఖ్యన్యాయాధిపతియగు సర్ బార్నిసు పికాకుదొరగారు తనతోడిజడ్జీ యగు ద్వారకనాథుని యభిప్రాయములతో దఱుచుగ నేకీభవించుచు నెప్పుడైన నభిప్రాయభేదముగలిగినప్పుడు మిక్కిలి జంకుతో భేదించుచుండునఁట. అతఁడు గడుసుపోకడలఁ బోయి మోసముపన్ని కువాదములుచేయువారినిఁ జూచిన మిక్కిలి యాసహ్యపడి యట్టి వారి గర్వభంజనము చేయుచువచ్చెను. అందుచే నతనిమీఁద కొందఱు కాగ్రహా

ము నని స్పష్టముగలుగ వార్తాపత్రికలలో వారతని నిందింప నారంభించిరి. ద్వారకనాథుఁ డావార్తల నిందు కేనియు సరకు సేయఁడయ్యెను. అయినను ముఖ్యన్యాయాధిపతియగు పీకాకుదొరగారు ద్వారకనాథునిపైఁ గల యభిమానముచే జన నిందాస్పదుఁడగుటకు నిష్టపడక వాని నాయపవాదమునుండి తప్పింపవలయునని యొకమారు కచేరిలో నున్నపుడే యిట్లనిరి. "నే నీద్వారకనాథుని న్యాయవాదిగా నున్న కాలమునుండియు నెఱుఁగుదును. కొంతకాలమునుండి యతనిసాటి న్యాయాధిపతినై యుంటిని. కాబట్టి యతని స్వభావమునుగూర్చియు నతని నడతనుగూర్చియుఁ దక్కిన వారికంటె నా కెక్కువ దెలియుట కవకాశమున్నది. నేనిప్పు డాయనయెదుట మాటలాడుచున్నను ద్వారకనాథుఁడు మిక్కిలి విద్యావంతుఁడనియు సమర్థుఁడనియు నిగర్వచూడామణి యనియు మంచిమనస్సుగలవాఁడనియు దయాళువనియు స్నేహపాత్రుఁ డనియు స్వతంత్రుఁ డనియుఁ జెప్పవలయును. అతఁడు తనకు సరియని తోఁచిన యభిప్రాయ మెవరు భిన్నముగాఁ జెప్పినను విడువక దాని ననుసరించియే యుండును. అది తప్పనితోఁచినప్పు డెవరుచెప్పకయే దానిని విడుచును."

ద్వారకనాథుఁడు తీరికయున్నపుడు ఫ్రెంచిలాటినుభాషలయందు బరిశ్రమఁ జేయుచువచ్చెను. ఫ్రెంచిభాషలో నతఁడు చదివినగ్రంథములలో కోమ్టి (Comte) యను తత్వశాస్త్రజ్ఞుడు రచియించినగ్రంథములపై నతనికి మిక్కిలి యభిమానము. అతనిగ్రంథభాండారమున రమారమి వేయి మంచి ఫ్రెంచిగ్రంథము లుండెను.

అతనికి 1868 వ సంవత్సరమున విసూచిజాడ్యము తగిలెను; కాని యది యదృష్టవశమున గుదిరెను. 1872 సం॥మున నతఁడు కీళ్లనొప్పులు జ్వరమువలన కొన్నిదినములు బాధపడెను. తరువాత జ్వరమువదలినను దానిదోషములువిడువవయ్యెను. 1873 సంవత్సరము నవంబరునెలలో నాయనకు కంఠములో నుబ్బువేసెను. అట్లుండియు నతఁడు కొంతకాలము పని చూడఁగలిగెను; కాని క్రమక్రమంబున రోగము ప్రబలమగుటచే నతఁడు పనిమానుకొని ప్రాణమునం దాశవదలుకొని కలకత్తానగరమును విడిచి తనకడపటిదినములు పుచ్చుటకు స్వగ్రామముఁ జేరెను. అట్లు కొంతకాలము రోగపీడితుఁడై 1874 సంవత్సరం ఫిబ్రేవరు 25 వ తేదిని నలువదియవయేట కాలధర్మము నొందెను.

న్యాయాధిపతిగాఁ గూర్చున్నప్పు డతఁడు ప్రజలకుసరిగా న్యాయము నొసఁగి హిందువులుకూడ న్యాయాధిపత్యము చేయుటకుఁ దగుసామర్థ్యము జ్ఞానముగలవారని దొరతనమువారికిఁ దోఁచునట్లు ప్రవర్తించెను. అతని మరణమును గూర్చివిచారించుచు తోడిన్యాయాధిపతి యొకఁ డీవిధముగాఁ జెప్పెను. "అతనియధికవైదుష్యము యుక్తా

యుక్త వివేచనజ్ఞానము న్యాయసృష్టి బుద్ధికుశలత యద్భుతమైన జ్ఞాపకశక్తి మంచితనము మొదలగుగుణములం బట్టి యతఁడు తోడిన్యాయాధిపతులకు సాటిలేని సహకారిగా నుండును. అతనితోఁ గూర్చుండి పనిచేయుట మిక్కిలి సంతోషకరముగా నుండెను. ఇంగ్లీషుభాషయందలి యతనిపాండిత్యమును జూడ నాభాష యతనికి విధేయురాలై యున్నట్టు గనఁబడును. ఇంగ్లీషుభాషను మాతృభాషగాఁ గలిగిన దొరలుసయితము ద్వారకనాథున కాభాషయందుఁ గల యభిరుచిప్రవేశమును బట్టి మిక్కిలి యక్కజపడుచువచ్చిరి."

గొప్పయధికారమును వహించినవారుతమయధికారప్రాబల్యమునఁ జూపి తక్కువవారిని బాధపెట్టినప్పుడు ద్వారకనాథుఁ డదిచూచి సహింపక యట్టి యధికారులను గట్టిగ మందలించుచుండును. ఇంటివద్ద యతఁడు మిక్కిలి వినయవృత్తిగలిగి సర్వజనసులభుఁడై యౌదార్యమునఁ బ్రసిద్ధికెక్కియుండెను. 1871 వ సం॥ రమున నతని పెద్ద భార్య మృతినొందెను. ఆమె కిరువురు బిడ్డలు ప్రథమకళత్రముపోయిన మరుసటిసంవత్సరమున నతఁ డొకకన్యను వివాహమాడెను; కాని యామెను వివాహమాడిన యచిరకాలములోనే లోకాంతరగతుఁడయ్యెను. ఆయనకు నిరంతరము చదువుకొనుటయందె మిక్కిలి యాసక్తి చదివినదిజ్ఞాపకముంచుకొనుటలోనంతవాఁడుసాధారణముగానుండఁడు. ఒకమా రాయన కొన్నిసంపుటములుగల యూరపుదేశచరిత్రమును పదునైదు దినములలో సమగ్రముగాఁ జదివి చదివినది తనకు జ్ఞాపకమున్నదో లేదో తెలిసికొనుట కాగ్రంథమునందు తన్నుఁబరీక్షింపుమనియొకమిత్రునిఁ గోరెను. ఆమిత్రుఁడుపలుభాగములయందుపలు ప్రశ్నలువేయ నాప్రశ్నల కన్నిటికి తేలిపోక యుత్తరములుచెప్పుటయేగాక ద్వారకనాథుఁడు మూలగ్రంథమునందలి వాక్యములను సయితము కంఠపాఠముగ నప్పగించి మిత్రున కాశ్చర్యము గలిగించెను. యూరపుఖండమంతయు జయించిన శూరశిఖామణి యగునెపోలియన్ బోనపార్టియం దతనికి మిక్కిలి యభిమానముండుటచే నాతని ప్రతిరూపమును వానిగదిలో నుంచుకొనెను. హరిశ్చంద్ర ముఖర్జీ యను నతఁడు వాని బాల్యస్నేహితులలో నొకఁడు. ఆముఖర్జీ 1868 సం॥ రమున మృతినొందఁగా వాని యకాలమరణమునుగూర్చి ద్వారకనాథుఁడు మిక్కిలి దుఃఖించెను.

ద్వారకనాథున కొకచిత్రమైన యభ్యాసముగలదు. అతఁడు న్యాయవాదిగా నున్నకాలమున కోర్టువారియెదుట వాదనముసేయునప్పు డొక పేనాకలమును రెండుచేతులతోఁ బట్టుకొని యది ముక్కలగువఱకు మెలివేయుచుండును. అతఁ డాకలము నెంత వడిగా మెలివేయుచుండునో యతనినోటనుండి మాట యంతవడిగా హెచ్చి వాదము

ప్రబలుచుండును. కలము క్రమక్రమముగానలిగి విఱిగి చేతిలోనుండిపూర్తిగాజారిపడినప్పు డాయన యేమియుం దోచక వాదముసేయలేక నిలువఁబడునఁట. అందుచే గుమాస్తా యొకడు పేనాకలముల కట్టయొకటి చేతితోఁ బట్టుకొని సిద్ధముగనుండి యజమానుని చేతి కలము విఱిగిపడినతక్షణమే మఱియొక కలము నవ్యవధానముగాఁ జేతిలోఁ బెట్టుచుండును.

ద్వారకనాథుఁడు గొప్పయుద్యోగములలోనున్నను న్యాయముచెప్పవలసివచ్చినప్పుడు తనపైయధికారులకుసయితము జంకక స్వతంత్రుఁడై వ్యవహరించుచుండును. అంతటివిద్యయు, విద్యకుందగిన సత్ప్రవర్తనము దానికిం దగిన మహోన్నతపదవియు గలిగిన యీమహాపురుషుఁ డంతటి చిన్నతనమందుబోవుటచే నతని యకాలమరణమును గూర్చి దేశస్థులందఱువిచారించిరి.

అమెరికా ఖండమునందును, ఆస్ట్రేలియా ద్వీపమునందును, ఆసియా ఖండము నందును, ఆఫ్రికా ఖండమునందును వర్షమే కురియనట్టికాని యత్యల్పవర్షపాతము కలట్టికాని ప్రదేశము లనేకములు కలవు. ఎడారు లనఁబడెడి యీవర్షశూన్యప్రదేశము లందలి శుష్కవాయువులు తేమను బొత్తిగా లేనివయి నిప్పులు చెరగునట్లు వేఁడిగా నుండును. ఈ గాడ్పులలోని యావిరియంతయు నవి యాయాప్రదేశములకు వచ్చు నప్పటికే తొలఁగిపోవును. చీనాకు పశ్చిమోత్తరముననున్న గోబీ యెడారియు, త్రివిష్టప (తిబితీయ) దేశమున కుత్తరమునందును యవనపారసీక దేశములందును గల యెడారులును, ఇట్టివే. పశ్చిమమున సింధునదికిని తూర్పున హిందూస్థానముయొక్క యున్నతభూమికిని మధ్యనున్న ప్రదేశ మత్యల్పవర్షపాతము కలదిగా నున్నది.

---

## మంచు, కావిరి, మంచుగడ్డ.

---

శీతకాలమునందు ప్రాతఃకాలమున లేచి బయులను సంచరించెడు పక్షమున, ఆకులు గడ్డిపరకలు పువ్వులు మొదలయిన వానిమీఁద ముత్యములవలె చిన్నచిన్న జల బిందువులు చేరియుండుట మనము చూచుచున్నాము. ఈ జలబిందువులను మంచని మనము వాడుదుము. మఱియు ప్రాతఃకాలములయందు సాధారణముగా తోపులు నదులు పర్వతములు మొదలైన వానిమీఁదను కొన్నిసమయములయందు గ్రామములలో మనయిండ్ల చేరువను గూడ పొగవలె నాకాశమున కావిరి క్రమ్ముకొని యుండుటయు ప్రొద్దెక్కిన కొలఁదిని క్రమక్రమముగా నది యదృశ్యమగుచుండుటయు మనము చూచుచున్నాము. పొగవంటిదీనినే మనము పొగమంచనికాని కావిరియనికాని వాడు దుము. పెద్దపట్టణములయందు వసించువా రనేకులు వేసవికాలములో మంచుగడ్డనుకొని చలువనిమిత్తము తినువా రుందురు. ఆమంచుగడ్డ యంత్రసాహాయ్యమువలన జలముతోఁ జేయఁబడినది. అయినను శీతలప్రదేశములయందు శీతాధిక్యముచేత స్వాభావికముగా నే సరస్సులు మొదలైనవానిలోని పయినీరు గడ్డకట్టును. అట్లుగడ్డకట్టిన యాజలము నే మనము మంచుగడ్డయని వాడుదుము. వర్షమువలెనే హిమసహితము సూర్యకిరణములచే వాయువులోనికి లేచిననీటియావిరివలననే కలుగుచున్నది. వానకురిసినను కురియకపోయి నను కొంచెముగానో గొప్పగానో యన్నికాలములయందును మన యాకాశమునఁ జిన్న చిన్న మేఘములేర్పడి యల్పకాలములో నదృశ్యములగుచు నుండుటయు మరలఁ

గానఁబడుచు నానారూపములను బొంది వాయుపథమునందు సంచరించుచు వచ్చుటయు చూచుచున్నాము. ఈక్రిందిపటము మనకుగోచరమయ్యెడు మేఘముల స్వరూపమును జూపుచున్నది.



ఈమేఘములన్నియు నుష్ణాధిక్యముచేత భూమినుండిలేచెడి నీటియావిరి వాయువుచల్లపడుటనుబట్టి సాంద్రీభవించుటచేత కలుగునని యీవఱకే తెలుపఁబడి యున్నది. పయికిలేచిన నీటియావిరియంతయు ఘనీభావము నొందునప్పుడొక్కసారిగా జలబిందువులుగా మాఱదు. మొట్టమొదట సూక్ష్మశీకరములుగాఁ జేరి పొగవలె నేర్పడును; ఆసూక్ష్మశీకరములే పిమ్మట పెద్దతుంపురులయి మంచుగాఁగాని వానగాఁగాని భూమిమీఁద కురియును. ఈమార్పంతయు వాయువు చల్లపడుటచేత నేకలుగును కాఁబట్టి యాకాశమునందు కావిరిగాని మబ్బుగాని కానఁబడినప్పుడు వాయువుచల్లపడుచున్నదని మనము గ్రహింపవచ్చును. అత్యంతసూక్ష్మమయి యదృశ్యమయిన నీటియావిరి వాయువులో మిక్కిలి యున్నతపదమునకు లేచి గాలి యక్కడ పలుచనయి చల్లగానుండుటచేత నంతయు దానిలో నిముడక కొంతభాగము ఘనీభవించి దృశ్యరూపమును బొందును. చిత్తడి భూములు, నదులు, సరస్సులు, సముద్రములు మొదలయినవానిమీఁదినుండి ప్రసరించునప్పుడు వాయువు చల్లపడును; పర్వతపార్శ్వములనుండియు పర్వతోపరిభాగములనుండియు ప్రసరించునప్పుడును తనలోని యుష్ణమును గొంతపోఁగొట్టుకొని వాయువు చల్లపడును. ఇటువంటిచోట్లనెల్లను నీటియావిరి ఘనీభవింపనారంభించి సూక్ష్మరూపమును బొంది కావిరిగానో మేఘముగానో దృశ్యమగును.

మంచు—తెల్లవాఱినతరువాతఁ బోయిచూచునప్పు డాకుల పూవులు రాళ్లు సాలెగూళ్లు మొదలైన వానిమీఁద ముత్యములవలె తళతళలాడుచు బిందురూపమునఁ

గనఁబడెను మంచును సంస్కృతమున హిమము నీహారము మొదలైననామములతో వ్యవహరింతురు. చల్లపడిన గాలివలననే యీమంచుకలిగినను దీనియుత్పత్తికిని కావిరి యుత్పత్తికిని కొంచెముభేదముకలదు. ఆకాశము నిర్మలముగానున్నప్పుడు రాత్రివేళ భూమినుండి వేఁడిమి వేగముగా వెలికివెడలి గాలిలో కలిసిపోవుటచే భూతలము చల్లపడును. అప్పుడాచల్లని భూతలమునంటియున్న గాలిపరుస కూడ చల్లనయి తనలో నిముడ్చుకోఁగలిగినదానికంటె నధికముగా నున్న యావిరిని సాంద్రీభవించి బొట్లు బొట్లుగా గడ్డిమొదలైనవానిపైని నిలుచునట్లు చేయును. ఇట్లుసాంద్రీభావమారంభ మగుటకుఁ దగినయుష్ణపరిమితియనఁగా మంచు నుత్పత్తిచేయుటకుఁ గావలసినంత చల్లఁదనమును గాలికిఁ గలిగించెడి యుష్ణపరిమాణము హిమపదమనికాని నీహారస్థానమనికాని చెప్పఁబడును. రాత్రులయందాకాశముక్రింద బట్టబయలనున్న ప్రతి పదార్థమును తనలోనివేఁడిమి పైకెగసిపోవుటచేత సాధారణముగా తనయుష్ణత నత్యంతశీఘ్రముగాఁ గోలుపోవును. అటువంటిపదార్థములు తమచుట్టును గ్రమ్మియున్న వాయువు తనలోనున్న జలమునంతను ఆవిరిరూపమున నిలుపుకోఁజాల నంతయుష్ణహీనతను బొందునట్లు ప్రాతఃకాలమగులోపలనే తఱచుగా చల్లపడునుగనుక, గాలిలో నిముడఁజాలని యాయెక్కువనీరు హిమజలకణములుగా నాపదార్థములమీఁద నిలుచును. భూమిమీఁదనున్న పదార్థములు తమవేఁడిమిని పోఁగొట్టుకొనకుండ మేఘములువారించును గనుక రాత్రులు మేఘచ్ఛన్నములయి యున్నప్పుడు పదార్థములమీఁద మంచు బిందువు లేర్పడవు; ఈ హేతువుచేతనే చెట్లుక్రిందనుగాని పందిరిక్రిందనుగాని యున్న పదార్థములమీఁదను సాధారణముగా మంచుబిందువు లేర్పడవు. గడ్డిపరకలును లేఁతసస్యములును సామాన్యముగా వృక్షముల యాకులును తమలోని యుష్ణము నతివేగముగా బయలవిడుచుటయే కాని భూమిలోని యుష్ణమును తమలోని కాకర్షించుకొనవు గనుక, తెల్లవాఱులోపల నవి సామాన్యముగా తాము మొలచియున్న భూతలముకంటె నెక్కువ చల్లపడినవిగా నగును. అందుచేతనే భూమి పొడిగా నున్నప్పుడు సహితము తఱచుగా గడ్డియు లేఁతపైరులును మంచుబిందువులతో నిండి యుండును. ఉత్తరహిందూస్థానమునందు వర్షకాలాంతము మొదలుకొని ఫాల్గుణమాసమువఱకును సర్వసాధారణముగా మంచు పడుచుండును; వేసవికాలములో రెండు మూఁడు మాసములు మంచు పడదు. అప్పుడు గడ్డిమొలకలు సహితము మంచును గలిగించునంత చల్లపడవు. చలి యత్యధికముగా నున్నకాలములో నొకానొకప్పుడు పలుచని మంచునీటికి మాఱుగా చిక్కని తేనెమంచు కురియును. తేనెమంచు చెట్లపూఁతను సస్యములను నశింపఁజేయును.

పొగమంచు — నేలనుండి పయికెన్నో యడుగులయెత్తు వఱకును కొన్ని సమయములయందు నూఱడుగుల యెత్తువఱకును వాయువు చల్లపడి, తనలోని యావిరి నీటి నంతను నిలుపుకోలేక మంచును గలిగించుస్థితికి వచ్చును. అప్పుడు వాయువులోనున్న ప్రతిధూళి రేణువునుగూడ సూక్ష్మాతిసూక్ష్మములయిన మంచుతుంపరల కాశ్రయమయి గాలియంతయు పొగవలెఁ గానఁబడును. అట్టిమంచు కావిరియనికాని పొగమంచని కాని చెప్పఁబడును. ఈ పొగమంచు సాధారణముగా హిందూస్థానమునం దంతటను గానవచ్చుచున్నను ముఖ్యముగా నుత్తరహిందూస్థానమునందు వర్షాంతమున శీతకాలములలో ప్రాతస్సమయములయందు విశేషముగాఁ గానఁబడును. అది తటాకతలముల యందుఁగూడ తఱచుగాఁ గానఁబడును గాని సూర్యోదయానంతరమున క్రమక్రమముగా సూర్యాతపముచేతఁ గరఁగి వాయువులోఁ గలిసి యదృశ్యమయి పోవును. పొగమంచు సాధారణముగా భూమినంటి యెంతో యెత్తుగా నుండకపోవుటచేత నొకానొకప్పుడు మనము పాదములు పొగమంచులోను శిరములు పొగమంచునకుఁ బైనిపెట్టి నడుచుట సాధ్యమగునని చెప్పుచున్నారు. హిమవత్పర్వతప్రాంత దేశముల యందు చలికాలములో పొగమంచు భూమినుండి పైకెంతో యెత్తునకు వ్యాపించి యుండును. ఇదియే యాకాశమునం దున్నతప్రదేశమునఁ గలిగినచో మేఘమగును. మేఘములవలెఁ గానఁబడెడి కావిరి యింకొక విధమునఁగూడఁ గలుగవచ్చును. ఆవిరితో నిండియున్న వేఁడిగాలి శీతల పర్వతాగ్రములమీఁదికి వీచునప్పు డాగాలి చల్లపడి దానిలోని యావిరి మేఘమువలె నేర్పడి దృశ్యరూపమును బొందును. ఇట్టివి కొన్నిసమయములయందు పర్వతశిఖరముల చుట్టును వ్యాపించియుండి యుషఃకాలమునందు శైలశిరస్సులకు కుళ్లాయియో కిరీటమో పెట్టినట్లుండును. అవి మధ్యాహ్నసమయమునకు కరఁగి యదృశ్యము లయినను సాయంసమయములం దప్పుడప్పుడు మరల నేర్పడి కొండలపిండు లెండవేఁడిమికి తాళఁజాలక పగలు తీసివేసిన కుళ్లాయిని చలికివెఱచి దివసావసానమున మరల వేసికొన్నవో యన్నట్లు చూపట్టును. పయిని వివరించిన దానినిబట్టి చల్లనిగాలియు చల్లనినేలయుఁ గూడ వేఁడిగాలిలోని యావిరిని సాంద్రీభావము నొందించునని స్పష్టమగుచున్నది. సూర్యాస్తమానమైన తరువాత నదిలోని జలమునకంటె నదికుభయపార్శ్వములయందు నున్న నేల యధికవేగముగాఁ దనలోని యుష్ణమును బోఁగొట్టుకొనును. అందుచేత నదిపై నున్నవాయువునకంటె నదీతీరములపైనున్న వాయువెక్కువ వేగముగా చల్లపడుచున్నది. ఇట్లెక్కువ చల్లపడిన నదుల యొడ్డులమీఁది చల్లగాలిపోయి నదులమీఁదనున్న యుష్ణతర వాయువు

యొక్క స్థానము నాక్రమించుకొనఁగా సాంద్రీకరణ మారంభమయి రాత్రులును ప్రాతఃకాలములందును నదులు పొగమంచుతో కప్పఁబడి కానఁబడును.

మంచుగడ్డ— మేఘములలోని జలము వర్షరూపమున భూమికవతరించు విధ మీవఱకే వివరింపఁబడినది. ఒక్క వర్షరూపముననే కాక యితరరూపమునఁ గూడ మేఘములలోని జలము భూతలమునకు వచ్చును. అతిశీతలముగానున్న కాలములో మేఘములలోనినీరు పలుచని జలబిందురూపమునఁ గాక గట్టిపడిన హిమశకలరూపమున భూమిమీఁదపడును. గడ్డకట్టినహిమసంఘాతము కూడ జలముయొక్క రూపాంతరమే కాని వేఱుకాదు. లోకములోని ప్రతిపదార్థమును వాయురూపమునఁగాని ద్రవరూపమునఁగాని ఘనరూపమునఁగాని యుండవచ్చును. ఆవిరి జలముయొక్క వాయురూపము; జలము ద్రవరూపము; మంచుగడ్డ ఘనరూపము. ఈమూఁడవస్థలును సమస్తవస్తువులకును సహజములు. ద్రవపదార్థములు ఘనపదార్థములగు నట్లుగానే లోకములోని పదార్థములలోనెల్ల నతికఠినములయినవని యెంచఁబడుచున్న శిలలు లోహములు మొదలయిన ఘనపదార్థములుగూడ ద్రవముగాను ఆవిరిగానుమాఱవచ్చును. కొలిమిలోఁబెట్టి తగినంత వేఁడిమిని గలిగించినపక్షమున రాయిగాని యినుముగాని కరఁగినీరగును; మఱింత వేఁడి నెక్కించినపక్షమున, కరఁగిద్రవరూపమున నున్న యాశిలాలోహము లావిరి యయిగాలిలోని కెగసిపోవును.


చలిదేశములలో హిమవంతములైన రాత్రులయందు మడుగులు మొదలైనవానిలోని పైనీరు పేరుకొని యద్దమువలె స్వచ్ఛమయి కఠినమయిన పొరగా నేర్పడును. దానినే మనము మంచుగడ్డయని కాని నీటిగడ్డయని కాని చెప్పుదుము. ఘనీభవించిన యీనీటి పొరను మన మొకవేళ ముక్కముక్కలుగా పగులఁగొట్టినను చలియధికముగా నున్న పక్షమున మఱియొక క్రొత్తపొర యేర్పడి యావఱకు పగులఁగొట్టఁబడిన ముక్కలు దానిలో నతుకుకొనిపోవును. చలియెంత యెక్కువగునో పొరయంత యెక్కువదళసరి యగుచువచ్చి కొన్నిసమయములయం దడుగుభాగమువఱకును మడుగులోని నీరంతయు గడ్డకట్టవచ్చును. ఇట్లు గడ్డకట్టిన జలములో నొకముక్కను చేతపట్టుకొని చూచిన పక్షమున, అది స్వచ్ఛమయి ప్రకాశభేద్యముగాను పెళుసుగాను చల్లగాను నుండును. దానిని వెచ్చనిగదిలోనికిఁ దీసికొనివచ్చినపక్షమున, తోడనే యది నీరుగా కరఁగి పాఱ మొదలుపెట్టును; ఆనీటిని పాత్రములోపోసి ప్రొయిమీఁదఁబెట్టి క్రిందమంట వేసినపక్షమున, ఆనీ రిగిరి యావిరియయి క్రమక్రమముగాఁ గాలిలోఁ గలసిపోవును. కొంతపరిమితి కనఁగా ముప్పదిరెండు భాగలకు నీటిలోనికాఁక తగ్గిపోయినపక్షమున

జలము పేరుకొని గడ్డకట్టును. ఆయుష్ణస్థితికి ఘనీభావస్థానమని పేరు. ఉష్ణపరిమాణము మిక్కిలి తగ్గి యుండుటచేత నున్నతపర్వతములయొక్క యెత్తుప్రదేశములయందు మంచుగడ్డకట్టికరఁగుటయన్నమాటయే యెప్పుడును లేక స్థిరపడియుండును. ఈహేతువుచేతనే ధ్రువప్రాంతములయందలి దూరప్రదేశములయందు భూమిమీఁదసహితము మంచెప్పుడును కరఁగక సదా ఘనీభవించియే యుండును. ఏయెత్తునుండి మంచెప్పుడును కరఁగక వేసవికాలమునందు సహితము శాశ్వతముగా ఘనీభవించియే యుండునో యాభాగమును హిమరేఖయనికాని సార్వకాలికహిమసీమ యనికాని చెప్పుదురు. హిమరేఖయొక్క యెత్తు దేశముయొక్క శీతోష్ణస్థితి ననుసరించి యుండును. ఇది నాడీమండల (భూమధ్యరేఖా) సమీపమున మిక్కిలి యున్నతముగా నుండును. హిమాలయపర్వతములయొక్క దక్షిణపువైపున హిమరేఖ పదునాఱువేల యడుగుల యెత్తుననే యుండునుగాని యుత్తరపువైపున నంతకంటె నెక్కువయెత్తున ననఁగా నిరువదివేల యడుగుల యెత్తున నుండును. హిమరేఖయొక్క యెత్తు నాడీమండల రేఖాసమీపమున మిక్కిలి యున్నతముగా నుండి యంతకంతకు తగ్గుచువచ్చి ధ్రువప్రాంతములయందు భూమిమట్టమునకు సమానముగా వచ్చును. హిమరేఖకు దిగువనుండు మంచుగడ్డలు కరఁగి నీరయి ప్రవహించి దేశముయొక్క జలసమృద్ధికి తోడుపడును. ఇట్లు నదులలోను వాఁగులలోను జేరి ప్రవహింపని మంచునీరు కొండలయొక్కయు నేలలయొక్కయు పగుళ్లలోనికి దిగి యూటలను బుట్టించుటకు హేతువగును.

శీతలదేశములయందు చలికాలములో బహువారముల వఱకు ననఁగా నెలలకొలఁదిని నదులు మొదలైనవానిలోని జలము మంచుగడ్డతో కప్పఁబడి యుండును. హిందూస్థానము నందలి పంజాబుదేశములో సహితము లోఁతులేని మడుగులలోని నీరు గడ్డకట్టునుగాని యది యాస్థితిలో పగలంతయు నుండక యెండ యెక్కినకొలఁదిని కరఁగిపోవును. లోఁతునీళ్లుగల జలాశయములకంటె లోఁతుతక్కువనీళ్లుగల జలాశయములలో నీరు గడ్డకట్టుట సులభము. లోఁతునీళ్లమడుగులో పైనున్నజలము చల్లపడఁగానే యది యడుగునకుఁబోయి దానిస్థానమున వెచ్చనిజలము పైకిలేచి వచ్చుచుండును. మడుగులోని నీరంతయు చల్లపడి ముప్పదితొమ్మిది భాగల వేఁడికివచ్చువఱకును ఈ ప్రకారముగా జరగుచుండును. ఇట్లు జరగినతరువాతకూడ శీతము తగ్గనిపక్షమున పయినీరు గడ్డకట్టి పొరగానేర్పడి నీటిపయిని తేలియుండును. నీటికంటె మంచుగడ్డ తేలికయగుటచేత హిమసంఘాతము నీటిపైని తేలును. గడ్డకట్టిన మంచుపొర పయిని దేలియుండి లోపలినీరు ద్రవరూపమున నిలిచియుండుటచేతనే నదులు మడుగులు మొదలైనవానిలోపలి చేఁపలు మొదలైన జంతువులందు జీవించి నడయాడఁగలుగుచున్నవి. రషియా మొదలైన చలిదేశములలోని నదులు సంవత్సరములో బహుమాసములు గడ్డకట్టియున్నను లోపలినీరు ప్రవహించుచునే యుండును. వేఁడి యిరువదియెనిమిది

భాగలకు వచ్చువఱకును ఉప్పునీరును, ముప్పదియొక్క భాగలకు వచ్చునఱకును తియ్యనీరును గడ్డకట్టదు. ధ్రువప్రాంతములయందు సముద్రమొక్క వేసవికాలములోఁదక్క సదా గడ్డకట్టియే యుండును.

చూచుటకు మంచుగడ్డ యాకారశూన్యమైన ముద్దవలె పైకిఁ గానవచ్చును గాని నిజమట్టిది కాదు. కొన్ని హిమసంఘాతశకలములను గైకొని వానినొక నల్లగడ్డమీఁదఁ బెట్టి నిపుణముగా పరిశీలించినపక్షమున వానినిజమైనరూపము తేటపడును. ప్రతిశకలమును నానారూపములుగల యాఱేసికిరణములతోఁ గూడిన సంపూర్ణనక్షత్రమువలె నుండును. కిరణములయొక్క యాకార మేవిధముగానున్నను నక్షత్రసదృశమైయున్న ప్రతిశకలము యొక్క కిరణసంఖ్యయు తప్పక యాఱుగానేయుండును. వానిరూపములలోఁ గొన్ని యీక్రిందిపటమునఁ బ్రదర్శింపఁబడియున్నవి.



వాతావరణముయొక్క పయిపరుసలు జలఘనీభవస్థానమునకంటె మిక్కిలి ఎక్కువచల్లనివిగా నుండును. అక్కడసంభవించెడు ఘనీభావమునందు మేఘములు వర్షజలరూపమును బొందవు. భూతలమునుండి పయికి లేచెడి వెచ్చగాలిప్రవాహములలోని యావిరి యాయున్నతప్రదేశమునందు ఘనీభవించి స్ఫటికశకలములవలెనయి చిన్న చిన్న మంచుగడ్డముక్కలుగా నేర్పడును. వేసవికాలమునందుసహిత మాకాశమున మిక్కిలి యున్నతముగా మనకుగోచరమయ్యెడు చక్కని ధవళమేఘశకలము లొకవేళ నిట్టి మంచుగడ్డముక్కలతోఁ గూడి యేర్పడినవేయయి యుండవచ్చును. కొన్ని

సమయములయందు భూతల సమీపమునందు సహితము వాయు వత్యంత శీతలముగా నుండెడి యిగ్లండువంటి దేశములలో పేరినమంచు భూమిపైనిగురిసి సూర్యరశ్మివలన మగల కరఁగునట్టును తెల్లని యాచ్ఛాదనమువలె భూమి నలంకరించియుండును. ఇట్లు కురిసిన మంచుయొక్క పరిమితి దేశముయొక్క శీతలస్థితి ననుసరించి హెచ్చుతగ్గులుగా నుండును. క్రొత్తగా పడిన మంచుయొక్క లోఁతును చేతికఱ్ఱతో గ్రుచ్చికొలువవచ్చును. ఒక్క మునుగులోఁతుమంచొక్కయంగుళీము వర్షముతో సమానమగును. ఈ పేరినమంచు భూమిమీఁద నిలువయుండిన పక్షమున క్రమక్రమముగా గట్టిపడి గడ్డకట్టిపోవును. రష్యా మొదలైన శీతల దేశములయందు సంవత్సరములో బహుమాసములవఱకును మంచు భూమిపైని నిలిచియుండుటచేత సంచారము చేయవలసివచ్చినప్పుడచ్చటిజనులు కాళ్లు మంచులో దిగఁబడిపోకుండునట్లుగా విశాలములైన తేలిక చెప్పులు తొడుగుకొనియైనను నడుతురు; లేదా యొకరీతి జారుడుబండ్లలోనైనను పోవుదురు. ఈబండ్లనీడ్చుట కట్టిశీతల దేశములలో నెట్టి ప్రదేశములయందు గుఱ్ఱములను గట్టుదురుగాని చలువప్రదేశములలో రెయిన్డీరనఁబడెడి యొకజాతి దుప్పులను గట్టుదురు. దుప్పులీడ్చెడి బండియొక్క రూపమీక్రింది పటమునఁ జూపఁబడియున్నది.



ఈబండ్ల నుత్తర అమెరికా మొదలయిన దేశములలో కుక్కలను గట్టుటయుఁ గలదు. కొన్ని సమయములయందు మేఘములనుండి వడగండ్లును సగము కరఁగిన మంచుగడ్డలును పడును.

## ఏడవ ప్రకరణము.

### పరిశ్రమము—సంస్థానాధిపతులు.

పూర్వ ప్రకరణములయందు సామాన్యజను లనేకులు తమనిరంతర పరిశ్రమము వలనను బ్రయోగ కౌశల్యమువలనను దమ హైన్యస్థితులనుండి యున్నతపదవులకు వచ్చియుండి రని చదువరులకుఁ దెలిపియుంటినిగదా. ఉన్నతపదవులకు వచ్చుటయే గాక సంస్థానాధిపతులుగూడ నైరని పెక్కుదృష్టాంతములు చూపవచ్చును. మనదేశపు సంస్థానాధిపతులవలె వంశపారంపర్యముగా వచ్చిన ఘనతగలవారుగాక బ్రిటానియా దేశపు సంస్థానాధిపతులు పెక్కండ్రు స్వయంకృషివలననే యౌన్నత్యమునకు వచ్చిన వారలుగా నున్నారు. సమస్తమానవులయొక్క రక్తము దూరముగానుండెడు నొక యుత్పత్తి స్థానమునుండి సమానముగాఁ బ్రవహించుచున్నయది. అనేకులు దమ తాత ముత్తాతలకుఁ బూర్వము నున్నవారినిఁ జెప్పలేకపోయినను తమ వంశమునకు మూల పురుషునిగా గొప్పవానినే తమ వంశవృక్షములయందు జెక్కుచునే యున్నారు. ఏతరగతియు దేశమున సుస్థిరముగా నిలిచి యుండలేదు. బలవంతు లధోగతి పాలయిరి. బీదలు పైకివచ్చిరి. ప్రాచీనకుటుంబముల యౌన్నత్యమడుగంటి నూత్నకుటుంబములు వానిస్థానముల నాక్రమించుకొనినవి. ప్రాచీనకుటుంబములు సామాన్యకుటుంబములలోఁ గలసి యదృశ్యము లగుచున్నయవి. బర్కు వ్రాసిన "కుటుంబములయొక్క దశాభేదము" లను గ్రంథము కుటుంబము లెట్లభివృద్ధిఁ బొంది పడిపోయినవో, ఎట్లు దురదృష్టముల పాలయిన బీదలకుటుంబములకన్న భాగ్యవంతులయొక్కయు, ప్రభువులయొక్కయు కుటుంబము లధికసంఖ్యాకములై యున్నవో చక్కఁగాఁ జాటి చెప్పుచున్నది. బ్రిటనురాజ్యమును జానుప్రభువు పరిపాలించుకాలమున "మెగ్నచార్టా" (Magna Charta)యను శాసనమును నిర్వహించుటకై యెన్నికగాంచిన బేరను (Barons)లను బిరుదుగల జమీందారు లిరువదియేవుర సంతతిలో నొకపురుషుఁడయినను నిప్పటి ప్రభుసభలోఁ గానరాఁడని యాగ్రంథకారుఁడు నుడివియున్నాఁడు. అన్యోన్య కలహములవలనను దౌర్జన్యమువలనను యుద్ధమువలనను పూర్వప్రభువులు నాశమునొందఁగా వారలకుటుంబములు చెదరిపోయినవి. అయినను వారిసంతతిలోని వారలనేకులు సామాన్యజనులలోఁ గానిపించుచు నిప్పటికిని జీవించియున్నారు. మొదటి యెడ్వర్డుప్రభువుయొక్క యాఱవకొడుకయిన కెంటుప్రభువుయొక్క వంశము

లోనివారగు నిరుపురిప్పుడున్నారనియు నందులో నొకఁడు కసాయివాఁడుగాను మఱి యొక్కఁడు చౌకివద్ద సుంకముఁతీయువాఁడుగాను నుండెనని బర్కు వ్రాసియున్నాఁడు. క్లారన్సుప్రభువు (Duke of Clarance)యొక్క కూఁతురయిన మార్గరెటుయొక్క మునిమనమఁడిప్పుడు ష్రాపుషైరు జనపదమునందలి న్యూపోర్టులో చెప్పులు కుట్టువాఁడుగ నుండెను. మూఁడవ యెడ్వర్డుప్రభువు కొడుకయిన గ్లాసెస్టరుప్రభువుయొక్క సంతతి వారిలో నొకఁడు సెంటు జార్జియను క్రైస్తవాలయములో నొకపనివాఁడుగ నుండెను. ఇంగ్లాండుదేశమునకుఁ బ్రధానమంత్రిగా నుండిన సిమాన్ డిమాంట్‌ఫోర్టుయొక్క సంతతి లోనివాఁడొకఁడు టూలేవీధిలో గుఱ్ఱపుజీనులు కుట్టువాఁడుగా నుండెను. నార్తంబర్లాండు ప్రభువుయొక్క సంతతిలోనివాఁడొకఁడు డబ్లిన్‌నగరమునఁ బ్రయాణము నందు బాటసారుల కుపయోగించు పెట్టెలను జేయు పనివాఁడుగ నుండెను. పెర్సీ ప్రభువుయొక్క వంశజుఁడొకఁడు నార్తంబర్లాండు నేలబొగ్గుగనిలో పనిచేయు కూలివాఁడుగ నుండెను. ప్రసిద్ధపురుషుఁడయిన ఒలీవరు క్రోమ్‌వెల్లుయొక్క మునిమనమల లో నొకఁడు స్నోహిల్లనుచోటఁ జిల్లరసరకు లమ్మువాఁడుగ నుండెను. క్రోమ్‌వెల్లు సంతతిలోనివా రనేకులు నిర్భాగ్యులై చనిపోయిరి. గర్వభూయిష్ఠములయిన పేరులను బిరుదములను వహించిన ప్రభువు లనేకులుఁ జీడపురుగు లాకులన్నిటిని దినివేసి మొక్క లను జంపి తాముకూడ నాశమునొందురీతిగఁ దమపెద్దలుకూడఁబెట్టిన యైశ్వర్యము నంత మ్రింగివేసి సోమరులయి చనిపోయిరి. మఱికొందఱు దురదృష్టముపాలయి మరల నెప్పటికిని కోలుకొనలేక దరిద్రస్థితిలోనె మునిఁగిపోయి యుండిరి. ఔన్నత్యము గలవారియొక్కయు భాగ్యవంతులయొక్కయు స్థితు లట్లుగ మాఱెను.

బిరుదములనుబట్టి యాలోచించినంతవఱకు నిప్పటిప్రభువులలోన నేకులు నవీనముగఁ బైకివచ్చినవారుగ నున్నారు. గౌరవదాయకమయిన పరిశ్రమమును జేయుపనివాండ్ర తరగతులలోనుండి సామాన్యులు సంస్థానాధిపతులగుట సంస్తవనీయమెగదా. శక్తియు నభినివేశముగలయట్టివారిచేఁ బెంపొందింపఁబడిన లండనునగరపు వాణిజ్యము నైశ్వర్య మునే పూర్వకాలమునందు ప్రభుస్థానమునకుఁ గొనివచ్చుటకు మార్గదర్శకములుగా నుండినవి. కారన్‌వాలీసు జమీను (Earldom) ప్రసిద్ధవణిక్శిఖామణియగు థామస్ కారన్‌వాలీసువలన స్థాపింపఁబడినది.

ఎసెక్సు సంస్థానము ఉల్లియమ్‌కేపెల్ అనువానివలన స్థాపింపఁబడినది. ఉల్లియమ్‌క్రేవెనను కుట్టుపనివానివలన క్రేవెన్ జమీను స్థాపింపఁబడినది. వార్విక్కు ప్రభువు రాజవంశజుఁడుగాక రోమముల(బొచ్చు) వ్యాపారముచేయునట్టి ఉల్లియమ్ గ్రెవిల్లేయొక్కసంతతివాఁడుగా నుండెను. ఇప్పటినార్తంబర్లాండు డ్యూకులు (ప్రభు

వులు) హ్యూస్మిత్‌సన్ అను గౌరవనీయుఁడగు లండనునగరపు భిషగ్వరుని సంతతి వారయి యున్నారు. టాంకర్విల్లి, డార్మర్, కోవెంట్రీ మొదలగు జమీనులయొక్క స్థాపకులు బట్టలవర్తకులుగా నుండిరి. రామ్నే, డడ్లే, వాస్డుప్రభువులయొక్క పూర్వికులు స్వర్ణకారవృత్తి గలవారుగా నుండిరి. మొదటిచార్లెసురాజు పరిపాలమునం దుండిన డేక్రీసుప్రభువు విక్టోరియా రాజ్ఞీ గారి పాలనమునందలి ఓవరుస్టోను ప్రభువువలెనె వడ్డి వ్యాపారము చేయు సాహుకారిగా నుండెను. లీడ్సుజమీను స్థాపించిన యెడ్వర్డు ఆస్బొరను భాగ్యవంతుఁడైన బట్టలవర్తకుఁడగు విల్లియమ్ కావెట్టను వానివద్ద పని చేయుచున్నవాఁడుగ నుండెను. ఈప్రకారముగా ఫిడ్జివిల్లియమ్, లెయ్, పెట్రే, కౌపర్, డారన్లే, హిల్, క్యారింగ్టన్, మొదలగు జమీనులయొక్క స్థాపకులు గొప్పవర్తకులుగానే యుండిరి.

ఫోలేకుటుంబము యొక్క మూలపురుషుఁడగు రిచార్డుఫోలే యనువానితండ్రి మొదటి చార్లెసురాజు కాలమున స్టోరుబ్రిడ్జి సామీప్యమున నివసించుచుండిన యొక్క చిన్న సేవకుఁడు (బంటురౌతు) గా నుండెను. ఆకాలమునం దాస్థానము దేశమధ్యమున నున్న మండలములలో నెల్ల నినుపపనిముట్లను జేయుటకు ముఖ్యమయినదిగా నుండెను. అట్టి యినుపసామానులలో నొక్కటియగు మేకులు చేయునట్టి పనియందు రిచార్డు ప్రవేశపెట్టఁబడి తరిబీతు చేయఁబడుచుండెను. అతఁడక్కడ పనిచేయుకాలమునందు మేకులు చేయుటకుగాను నినుపకమ్ములను విభాగించు చిక్కుపద్ధతివలన కాలహరణమగుటయు నెక్కువపని పుచ్చుకొనుటయుఁ గనిపెట్టెను. స్వీడనుదేశమునుండి విరివిగా మేకులు దిగుమతి చేయఁబడుచున్నందువలన స్టోరుబ్రిడ్జిలోని మేకుల వర్తకుల యమ్మకముతగ్గి తమ్మూలమున వ్యాపారము క్షీణింప నారంభించెను. ఇంగ్లాండు దేశమున మేకులకొఱకు నినుపకడ్డీలను చేయుపద్ధతి మిక్కిలి కష్టసాధ్యమయినదగుటచేత నక్కడిపనిముట్లకంటె స్వీడనుదేశమునందు యంత్రసాహాయ్యంబునఁ జేయుబడు పనిముట్లు మిక్కిలి చౌకగా లభించుచున్నవని దేశమునందంతట నల్లుకొని దెలియవచ్చెను.

రిచార్డుఫోలే యీమర్మమును గనిపెట్టి యానూత్నపద్ధతిని దెలిసికొనవలెనని దృఢనిశ్చయము చేసికొనెను. స్టోరుబ్రిడ్జి సామీప్యమునుండి యాకస్మాత్తుగా నదృశ్యుఁడై కొన్నియేండ్లవఱకు మరలఁ గానరాఁడయ్యెను. అతఁ డెక్కడికిఁబోయెనో యెవ్వనికిఁ దెలియరాకుండెను. తనకుటుంబమువారి తోడనైనఁ జెప్పియుండలేదు. తనయభిప్రాయము వారికిఁ దెలియఁజేసినయెడలఁ గొనసాగదని యాతనికిఁ దెలి

భము ను. ఆతనివద్ద నేమాత్రమయినను ధనములేదు. హాల్లను పట్టణమునకుఁ బోఁగలిగి స్వీడను దేశపు రేవులలో నొకదానికిఁ బోవునట్టి షాగయోడమీఁదఁ బనిచేయుటకు నొప్పుకొని వెళ్లెను. అతఁడు ప్రయాణము చేయునపు డతనివద్ద నొకపిడిలు (సంగీత యంత్రము) మాత్రముండెను. స్వీడను దేశము చేరఁగానే రిచార్డు పిడిలు వాయించుచు దర్వాజుల ధనము సంపాదించుచు అప్సాలానగరమునకు సమీపమునందలి డేనిమోరా గనులకుఁ జేరుకొనెను. అతఁడు సంగీతవిద్యయందుఁ గౌశల్యముగలవాఁడును, ఉల్లాసము గలిగించు స్వభావముగలవాఁ డగుటవలన నినుపగనులలోని పనివాండ్రతోడఁ జెలిమి గలిగించుకొనెను. ఆపనిచేయు యంత్రశాలలో నేభాగమునకుఁ బోయినను నాతని నెవ్వరు నాటంకపెట్టక యుండిరి. అది సందు చేసికొని కుశాగ్రబుద్ధి గలవాఁడుగావున నా యంత్రశాలలో జరుగుపనియొక్క క్రమమునంతను జక్కఁగా నేర్చుకొని కొంత కాలముండి తనమిత్రులకెవ్వరికిఁ దెలియఁజెప్పక యే యకస్మాత్తుగ నదృశ్యుఁడయ్యెను. వాఁడెచ్చటికిఁ బోయెనో యెవ్వనికిఁ దెలియకుండెను. ఇంగ్లాండుదేశమునకుఁ దిరిగివచ్చి తనప్రయాణముయొక్క వృత్తాంతమునంతను స్టోర్బ్రిడ్జినందలి తనమిత్రులకుఁ దెలిపి తన పట్లవారలకు విశ్వాసముగలుగునట్లు ప్రవర్తించి వారివలన యంత్రనిర్మాణమునకుఁ గావలసిన ధనసాహాయ్యమును బొంది నూతనపద్ధతిప్రకార మినుపయంత్రశాలఁ గట్టించెను. యంత్రశాల నిర్మింపఁబడినతరువాత పని ప్రారంభించినపుడు యంత్రములుపని చేయకుండెను. అందున కతఁడును మిత్రులునుగూడ నిరుత్సాహమును వ్యసనమును బొందిరి. మరల ఫోలె యప్పటియట్ల యదృశ్యుఁడయ్యెను. ఈయవమానమును భరింపఁ జాలక దేశాంతరగతుఁ డయ్యెనని యెల్లవారును దలఁపోయుచుండిరి. అది సత్యము గాదు దానిమర్మముఁ దెలిసికొని యెట్టులయిన యంత్రమును నడిపింపవలెనని నిశ్చయము చేసికొనెను. అందునకుఁగాను మరల నాతఁడు స్వీడను దేశమునకుఁబోయి తనమిత్రులను గలసికొనెను. వారలాతఁడు పిడిలువాయించుటకుమాత్రమే సమర్థుఁడని తలంచిరి గాని తమ యంత్రాదికముయొక్క మర్మమును గ్రహింపఁగల మేధాశక్తి గలవాఁడని తలంపలేదు. అందువలన నాతని నినుపకమ్ముల చీల్చునట్టి యంత్రముగల ప్రదేశమునకుఁగూడ రప్పించుకొనుచుండిరి. దానిం దెలిసికొనుటయే యాతని సంకల్పమై యుండెను గాన నతఁడు జాగ్రత్తగాఁ బరీక్షించుచుండెను.

ఇనుపకమ్ములఁజీల్చెడు యంత్రమును బాగుగా శోధించి తనయంత్రము నడువకుండుటకుఁ గారణ మెద్దియో కనుఁగొనెను. తనకు నూతనవిద్య గానున్నను నాయంత్రముయొక్క రూపమును చేతనగురీతిని కాగితముపైని వ్రాసికొనియెను. మరల నేసంశయ

మును గలుగకుండునటుల మరికొంత కాలముండి తెలిసికొనవలసినవాని నన్నిటిని దెలిసికొని పనివాండ్రను వదలిపెట్టి రేవునకువచ్చి పొగయోడ నెక్కి స్వదేశముం జేరెను. అంత పట్టుదలయు నోపికయుం గల మనుష్యుఁడు విజయమును బొందక మానఁడు. అతఁడు వచ్చి తన కార్యములన్నిటిని సమగ్రముగాఁ బూర్తి కావించుకొని జాగ్రత్తగాఁ బనిచేసి తనకృషియందు విజయమును గాంచి సత్ఫలములను గాంచెను. తనచాతుర్యమువలనను నిరంతరకృషివలనను విశేషభాగ్యమును సంపాదింపఁగలుగుటయే తనమండలముయొక్క వ్యాపారము గూడ నభివృద్ధిపఱచెను. తనజీవితకాలములోఁ దనవ్యాపారమును దాన నడుపుకొనుచు సామీప్యమునందు దేశోపకారకరము లయిన పనులను బ్రోత్సాహపఱచుచుఁ జేయుచునుండెను. స్టోర్బ్రిడ్జియందొక పాఠశాలను స్థాపించి మూలనిధి యేర్పఱచి పాఠశాల శాశ్వతముగా నుండునటులఁ జేసెను. అతని కొమారుఁడగు థామస్ కిడ్డరుమినిష్టరనుచోట పెద్దవరాబుగానుండి బిడ్డలు స్వేచ్ఛగా విద్యనేర్చుకొనుటకై స్వన్ ఫోర్డుగ్రామములో వైద్యశాల గట్టించెను. ఫోలేకుటుంబములోని పూర్వికులెల్లరును ప్యూరిటానులను నొక క్రైస్తవ తెగలోనివారుగా నున్నారు. ఈకుటుంబమువారు గౌరవమును, న్యాయబుద్ధియును, దైవభక్తియును, మతాభిమానమును, సంస్కరణ దీక్షాధురీణతయును గలిగియున్నారు. వీరలు రెండవ చార్లెసు రాజు పరిపాలనమునఁ బ్రభుస్థానమునకు వచ్చియుండిరి.

మల్గ్రేవు కుటుంబమునకు మూలపురుషుఁడయిన ఉల్లియమ్‌ఫిప్సు రిచార్డుఫోలే వలెనె ప్రసిద్ధికెక్కిన వాఁడుగనుండెను. అతనితండ్రి అమెరికాఖండములోని మేయిన్ మండలమున "ఊల్వ్యిచ్చి" యనుగ్రామంబున మిక్కిలి బలాఢ్యుఁడయి తుపాకులు చేయు పనివాఁడుగనుండెను. అతఁడు ౧౬౫౧ వ సంవత్సరమున జనించెను. ఇరువదియాఱుగురు జనులుగల కుటుంబములోఁ దానొక్కఁడుగానుండెను. అందిరువదియొకరు కొడుకులుగానుండిరి. ఇందఱును దమ స్వకాయకష్టమువలనను బుద్ధికుశలత వలనను ధనము సంపాదించుకొని బ్రదుకవలసినదేగాని వేఱు జీవనాధారమేమియును లేదు. ఆకాలమునందు డెన్మార్కుదేశీయు లగు డేనులు నావికాయాత్ర చేయుటయందు బహువిధముల సమర్థులుగా నుండిరి. ఉల్లియము యొక్క దేహమునందు డేనులరక్తము ప్రవహించుచున్నందువలన బాల్యమునందు గొఱ్ఱెలకాపరిగానున్నను యౌవనము నాప్రకారము గడుపఁదలంచి యుండలేదు. అసమానధైర్యసాహసములు గలిగి యుండిన స్వభావము గలవాఁడగుటచేత దాను నావికుఁడుగా నుండి ప్రపంచమునందంతట సంచారము చేయవలె నన్న కుతూహల మతనికిఁ గలదు. అందువలన నాతఁ

జేదయిన యొకయోడ కొఱకు వెదకుచుండెను. అది సమకూరనందున నోడనుగట్టు వానినొకని నాశ్రయించి వానివలన నాపని నేర్చుకొని తీరికవేళలందుఁ జదువుటయు వ్రాయుటయు నభ్యసించుచువచ్చెను. ఇట్లా పనినంతయు నేర్చుకొని బోస్టనునగరమునకుఁ బోయి కొంత జీవనముగలిగి యుండిన యొకవితంతువును బెండ్లిచేసికొని తరువాఁతఁ బరిశ్రమముచేసి యొకచిన్నయోడను గట్టుకొని సముద్రములో నడుపుచు పనికిమాలిన సరకుల వ్యాపారమును జేయుచు బహుకష్టములుపడి పాటుపడుచు పదిసంవత్సరముల కాలముగడపెను.

ఒకనాఁడు ఫిప్సు బోస్టనునగరపువంకరసందులలోఁ దిరుగుచుండి నప్డు బహామాసుద్వీపసమీపమునందు స్పెయినుదేశపు నావబ్రద్దలయి మునిఁగిపోయినట్లును, అందు విశేషముగ ద్రవ్యముండినట్లును నావికులిరువురు చెప్పుకొను మాటలాతనికి వినవచ్చెను. దానినివినివెంటనే యాతఁడత్యుత్సాహముతోఁ గొందఱు నావికులను జేర్చుకొని కాలయాపనము చేయక బహామాసుద్వీపమునకుఁ బ్రయాణము చేసెను. ఓడయొడ్డుననే బ్రద్దలగుటవలన సులభముగాఁ గనుఁగొనఁబడెను. సరకులను విశేషముగాఁ దీయఁగలిగెను; గాని ధనముమాత్రము స్వల్పముగానె లభించెను. ఆధనమాతనికయిన వ్యయమునకుఁ జాలియుఁ జాలనంతటిదిగా నుండెను. ఆతని యుత్సాహ మంతటితోఁ దీఱియుండలేదు. ఇరువదియేను సంవత్సరములకుఁ బూర్వము పోర్టుడిలా ప్లాటాయను రేవునకు సమీపమున నొకయోడ యమితద్రవ్యముతో మునిఁగిపోయెను అని విని యా ద్రవ్యమును సంపాదింపవలెనన్న యభిలాష మాతని కుదయించెను. అతఁడు బీదవాఁడగుటవలన గొప్ప సహాయము గలిగినఁగాని యాపని నెఱవేర్పఁజాలనని యూహించి అట్టి సహాయమింగ్లాండు దేశమునఁ బడయఁగలనని నిశ్చయించుకొని యాదేశమునకుఁబోయెను. బహామాసుద్వీపముకడ పొందిన యాతని విజయముయొక్క కీర్తి యింగ్లాండు దేశమునందును వ్యాపించెను. సహాయమునుగోరి దొరతనమువారికి విజ్ఞాపనము చేసికొనెను. రాజకీయోద్యోగియుల యనుగ్రహమును బడసెను. రెండవచార్లెసురాజు పదునెనిమిది పిరంగులు తొంబదియైదుగురు నావికులుగలిగిన యొకయోడనిచ్చి యాధిపత్యమాతనికిచ్చెను. పగిలిపోయిన యాయోడనుగనుగొని ద్రవ్యమునంత నెత్తికొనివచ్చుటకయి ఫిప్సు ప్రయాణమయి వెళ్లెను. అతఁడుసురక్షితముగా హిస్పానియోలాతీరముచేరెను. మునిఁగిపోయినయోడ నెట్లుకనుఁగొనఁగలఁడు. అట్లుకనుఁగొనుట బహుకష్టముగదా! నిజమువిచారించినను నా యోడమునిఁగిపోయి యేఁబదిసంవత్సరములాయెను. జనులు పరంపరగా నాసమాచారమును జెప్పుకొనుటయేగాని సత్యమెంతటిదో నిజముగా

నాతనికిఁ దెలియదు. ఏవిధమైన జాడయుఁ గానఁబడనియా సముద్రతీరమునంతను బరిశోధింపవలసియుండెను. ఫిప్సుమాత్రమునిరుత్సాహముగలవాఁడుగాక తా నాపడవనుగనుఁగొనఁగలనన్న విశ్వాసమును ధైర్యోత్సాహములనుగలవాఁడయియుండెను. సముద్రతీరమునంతను బనివాండ్రచేతఁబని చేయించెను. వారలకాపనికష్టతరముగానుండియాతనివివేకవిహీనతనుగూర్చితమలోఁదాముమాట్లాడుకొనుచుండిరి. తుదకు గుసగుసలుపోయిమాటలును, మాటలుపోయిబహిరంగముగనెదుర్కొని కలహించుటయుఁ గూడసంభవించెను. ఒకదినము కొందఱు పని వాండ్రు కట్టుకట్టు కొనివచ్చి ప్రయాణము మానవలసినదని నిర్బంధించిరి. అంతమాత్రముచేత నావీరుఁడు వారికిజడిసి తనయుద్యమము మానువాఁడుగాఁడు. వారిలోఁ గలహకారులను జెరఁబట్టి తక్కినవారిని వారిపనిమీఁదఁ బంపెను. పడవమరమ్మతునిమిత్తమును పడవ నీరిలోనుండి పైకితేలుటకై యొడ్డునఁ గొంతసామాను దింపుటకు నొక చిన్నద్వీపమునకుఁ జేర్పవలసివచ్చెను. నావికులలోఁ బెక్కండ్రకాతనిమీఁద వైరముగలదు గావున నాతని సముద్రములోఁ బడఁద్రోచి పడవ స్వాధీనముచేసికొని దక్షిణసముద్రములందు స్పానియనులను దోఁచుకొను వృత్తియందుఁ బ్రవేశింపవలెనన్న సంకల్ప ముదయించెను. కాని వారలకు పడవ వడ్రంగియొక్క సహాయము గావలసియుండెను గావున నాతనితోడఁ దాము పన్నినపన్నుగడఁ దెలియఁజేసిరి. అతఁడు ఫిప్సునకు విశ్వాసపాత్రుఁడుగా నున్నందున నాకుట్రసంగతియాతనికిఁ దెలిపెను. అతఁడు దనకు విశ్వాసపాత్రులయిన వారినిరప్పించి ఫిరంగులనమరుచేయించి సిద్ధముగానుంచెను. అతఁడు సరకులనుదింపి బాగుచేయించుచుండఁగాఁ గలహకారు లాయుధములనుబూని సరకుల నాక్రమించుకొనఁజూడఁగా నాతఁడు ఫిరంగులనుబేల్చి చంపివేయుదుననియు దూరముగా నుండవలసినదనియు భయపెట్టెను. ఫిరంగులయొక్క సంరక్షణముచేత నాసరకులను మరల పడవలో నెక్కించెను.

అప్పుడు కలహకారులెల్లరు నాద్వీపమునందలి వంధ్యభూమియందు దిక్కులేక చావవలసివచ్చునని యూహించి తమతమయాయుధముల నొప్పగించి శరణుచొచ్చిరి. అంతమాత్రముచేతఁ దృప్తినొందియేమఱియుండక వారలవలన భావికాలమున నేయపాయము గలుగకుండఁ జూచుకొని మంచియేర్పాటులు చేసికొనియెను. కాని యోడ బాగుచేయింపవలసివచ్చి తిరిగి యింగ్లాండునకు రావలసివచ్చెను. ఆపగిలిపోయిన పడవనుగూర్చిన సమాచారము బాగుగాఁదెలిసికొనియెను. ఇంగ్లాండునకువచ్చి యావృత్తాంత మచ్చటివారికిఁ దెలియఁజెప్పెను. అతఁడు జయమును బొందిరానందున మరల నింకొకయోడనిచ్చి పంపరైరి. అప్పుడు రెండవచార్లెసురాజు ప్రభుత్వముపోయి

రెండవజేమ్సు ప్రభుత్వమువచ్చెను. దొరతనమంతయు నల్లకల్లోలముగనుండెను. అతఁడాపనికై చందాలువేయించుకొనవలసివచ్చెను. ఈసంగతివిన్నమాత్రమున నెల్లవారునీతనిఁ బరిహసించుచుండిరి. అయినను నిరంతరకృషివలనను బట్టుదలవలనను ప్రభువులయొక్క యనుగ్రహమువలన నొకసంఘము నేర్పాటుచేయించి తిరిగి యాతనింబంపించిరి. ఈ రెండవతూరి యాతని యదృష్టముఫలించెను. ఆప్రదేశమునకుఁబోయి యంత్రసాహాయ్యమున ననేకవారములు సముద్రములోని యడుగుభాగమునంతను బరిశోధించిరి. ఒక నావికుఁ డొకనాఁడు పడవప్రక్కనుబరిశోధించి చూచుచుండఁగా విచిత్రమైన సముద్రపు మొలక యొకటిగానిపించెను. దానిఁదెచ్చుటకై యొకనిఁబంపెను. దానినావాఁడు దెచ్చి యాస్థలమున ఫిరంగులున్నవనిచెప్పెను. మఱియొకఁడుబోయి మునిఁగిచూడఁగా వానికి వెండికమ్ములు దొరకెను. వానిఁజూచి ఫిప్సు విజయముకలిగినదని దైవమునకు వందనము సమర్పించి యాప్రదేశమునంతను శోధించి కొన్నిరోజులలో మూడులక్షల పౌనులద్రవ్యమును సంపాదించెను. ఆద్రవ్యముతో నాతఁ డింగ్లాండునకువచ్చెను. కొందఱు కుట్రపన్ని యాతనింబట్టుకొని యాద్రవ్య మపహరింపవలసినదని రాజునకుఁ జెప్పిరిగాని యాతఁడుమర్యాదగలవాఁడు నీతిగలవాఁడని రాజు ద్రవ్యము ఫిప్సు నాతని మిత్రులు పంచుకొనునటుల నుత్తరువుచేసెను. ఫిప్సునకు నిరువదివేలపౌనులు వచ్చెను. అతఁడు క్రమముగా గొప్పపదవులకువచ్చెను. ఒకమండలమునకు పాలకుఁడ (గవర్నరు) య్యెను. అతఁ డింగ్లాండునందు స్థిరనివాసము గుదుర్చుకొని నార్షన్ బైసంస్థానమునకు ప్రభువయ్యెను.

# పంద్రెండవ ప్రకరణము.

" అది మొగమో షోడశకళాపరిపూర్ణమగుచంద్రమండలమో తెలిసికొనుట ప్రయత్నసాధ్యమయ్యెగదా. అది యంగనయో జాళువాపసిండి బొమ్మయో నిర్ణయించుట సులభసాధ్యముగాదు. ఆవికన్నులో కృపారసమకరందమ్మునుజిమ్ము నెత్తమ్మిరేకులో నిర్ధారణసేయుట యెంతకష్టము. అది చిరునగవో నిండువెన్నెలయో నిశ్చయముగా నెఱుంగ నలవియగునే? అహహా ఆపడంతుకను గడుపారగాంచిన తలిదండ్రులేమిపుణ్యముచేసిరో? అది మనుష్యాంగన యగునో కాదో యని నాకిప్పటికిని సందియంబు గలుగుచున్నయది. అది నిక్కముగ మానవాంగన యయ్యెనేని మానవజాతియు మధ్యమలోకమును ధన్యతనొందినవి. ఈవఱకు నే నెందరినో సుందరాంగులను సందర్శించితిగాని యీ మందయానంబోలు నిందువదన నెందును గనంగొనియెఱుంగ. అది యేమోకాని కాంతలకును భోగములకును పరాఙ్ముఖంబైన నామనసాపడంతిని గనుగొనినదిమొదలు దానియొద్దనేయుండునుగాని యెంతక్రమ్మరించిన వెనుకకు మరలదు. చదువులు సాములుందక్క తక్కిన గొడవకుంబోని నేను నిద్రాహారంబులు విడిచి తెగులులేని బాధలంబడుటజూడ నాలో నాకె సిగ్గగుచున్నది. గ్రంథపఠనముపై మనసుపోదు. పొత్తముందెరచి యొక పంక్తియైనం జదువంజాల. మోహపరవశుండనగుటచే నాకిప్పుడు ప్రపంచమంతయు గర్పూరమంజరీమయమై తోంచుచున్నది. సువర్ణమయమగు నామె నామమేగాని యొండుపేరు నానోటికిరాదు మెఱుపుతీగబోలు నామె విగ్రహమేగాని మఱియేపదార్థము నామనంబునకు వొడకట్టదు. మధురములై మనోజ్ఞములై మార్దవంబునకు తావులై వెలయు నామానిని మాటలు ముద్దులమూటలై యిప్పటికిని వినంబడుచున్నవి. నీస్థితి యిట్లున్నదేమని వేమారు తరచి తరచి యడుగు బంధుమిత్రుల ప్రశ్నంబులకుత్తరంబులొసంగలేక కడు విసిగిపోవుచున్నవాండ. ఇది లోలోపల నెంతదాంచినను దాగునదికాదు. నేనిప్పుడేమిసేయుదు. మనసునిలవదు. మన్మథుండూరకొనడు. మానిని కడుదవ్వున నున్నది. దవ్వున నున్నదననేల? దాపున నున్నమాత్రమున నాకాయిందువదన సులభయగునే? మతభేదముచేత నేమాయిరువుర సమాగమము దుర్లభము. అదియటుండ నవనిలో నవతారమందిన చక్కదనంపు ముద్దయగు నాముద్దియయెక్కడ నేనెక్కడ. నావంటివానిపై నామె వలపునిలుపునే. ఆరాజవదన యేరాజనందనునను గ్రహించి యానందవార్ధి నోలలాడింపందలంచియున్నదో. ఆమెను చెట్టంబట్టుభాగ్యము గలుగువానికి త్రిలోకసామ్రాజ్యపత్యమేల? అతనికి నరలోకంబె నాకమగు. నట్టడవి నందనంబగు. వేయేల. ఆమెయే నాప్రాణము. ఆమె తలిదండ్రు లనుమతింపకున్ననుసరే నాజననీ జనకులు నన్ను వారించిననుసరే యామెం

నన్ననుగ్రహించు నేని నేనామె కేలుపట్టకమాన. నా వెట్టియేగాని నన్నా బాలిక యనుగ్రహించునే? ఏల యనుగ్రహింపక పోవు? ఆమెకును నాకునుజరిగిన కలయికల తెఱంగు చక్కఁగా నరసి చూచిన నాపైనామె వలపునిలిపినదనియే తోఁచుచున్నది. నేనెంతసేపామెసన్నిధిని గూర్చున్నను నన్నింకం గూర్చుండుమని యామె వేడికొనుట పథ్యపానంబులడుగు నెపంబున నెడతెగక నాతోమాటలాడుట నేను సముఖమున నున్న కాలమున వికసితముఖారవింద యై సుఖంబుగ నుండుట నేను నాడీపరీక్ష సేయుటకై కరస్పర్శనంబు చేసి నపుడు కన్నులు మూసికొని స్పర్శసుఖమనుభవించుట నేను రెండు దినంబు లంతిపురమునకుఁ బోవుట మానినపుడామె యెవ్వరితోడం బలుకక యస్వస్థయై యుండుట మొదలగు లక్షణంబులన్నియుం బరికింప నాయందామె బద్ధానురాగయై యున్నట్టు సిద్ధాంతము చేయవలసియున్నది. అయ్యయ్యో! మోహపరవశులగు పురుషులు తమకామించిన కాంత లేపనిఁ జేసిన తమనిమిత్తమే చేసిరని తలంచుట లోకప్రసిద్ధమే కదా? మందిచ్చుటకు చికిత్సకుఁడు వచ్చినప్పుడు రోగి మాటలాడుట యరుదా? దౌర్బల్యముచేత రోగులు కన్నుమూసికొనరా? పథ్యపానంబుల బలుమా రడిగిన మాత్రమున నే నన్యథా తలంపవచ్చునా? ఆడువాండ్ర మనోగతంబుల దెలియ నెవ్వరికి వశము. ఒక కారణంబున నామె చేసిన చేష్టలు పలికిన పలుకులు మరియొక కారణంబున నయ్యెనని నేను సరిపెట్టుకొను టుచితముగాదు. అందుచేత నాసిద్ధాంతము నిప్పుడు పూర్వపక్షము చేసికొనవలసియున్నది. ఇంతయేల? అంతంత చనువిచ్చి నాతోడ నాబాలిక పలికినప్పుడు నామనోరథంబు నెత్తెఱంగునైన విన్నవింపక యూరకొనుట నాతప్పు. ఆమె చెలికత్తెలలో నెవ్వతెనైనం జీరి నామనోరథంబుఁ జెప్పనైతిఁ. నాటిరాత్రి నన్నింకం గొంతసేపుండుమని యామెయడిగినప్పుడు వల్లెయని యచ్చట నుండనైతి. ఉండిన నేమి చెప్పనో కదా? ఆమె రాజవాహనున కట్టిచుట్టమో యడిగి తెలిసికొననైతి. మొగమోటగలవారికి మోక్షమెట్లులభించు? లేనిపోనిరాచగోటులకుంబోయి యప్పు దూరకొని యదనుదప్పినవెనుక నిట్లువిచారించిన నేమి ఫలము? నాసిగ్గునకుండోడు నా కేపనియుందోఁచకుండునట్లు రత్నసేనుఁడు పురికింబోవుదమని నన్నుం ద్వరపెట్టె."

అని యొకనాడు సాయంకాలమున మకరందుఁడు తనలోనం జింతించుచు మేడపై నొక్కఁడు గూరుచుండె. అప్పుడప్పుడే యుదయించిన చందమామ తన చల్లనికిరణముల గవాక్షమునుండి మకరందునిపైఁ బ్రసరింపఁజేసి మదనతాప సంతప్తమైన యాతని దేహమునకు శైత్యోపచారము చేయఁబూనుకొన్నట్టు గానఁబడెను. సిప్రానదీ జలకణంబులతోడం గలసిన మందమారుతములు వాని మేనుసోకి యొక్కమారు హాయి గట్టుకొన్న యొకబ్రాహ్మణకుమారుఁడు మేడపైకెక్కి యడుగులచప్పుడు గాకుండ

# జ్ఞాపిక.

ఇందలి కర్పూరమంజరిలోని 42వ పుటలోని 30వ పంక్తి తరువాత నుండి 43వపుటలోని యేడవ పంక్తివరకు నిట్లు చదువవలెను.

"హాయి యనిపించెను. ఆసమయంబున నతఁడు కన్నులు మూసికొని దేవినుపాసించు పరమయోగివిధంబున కర్పూరమంజరీ దేవీసుందరవిగ్రహంబును మనంబున ధ్యానించుచు నామెసంభాషణంబులందలంచుచు భోగసమాధిలోనుండె. అప్పుడు కషాయవస్త్రములు గట్టుకొన్న యొకబ్రాహ్మణకుమారుఁడు మేడపై కెక్కి యడుగులచప్పుడు గాకుండ మెల్లమెల్ల నడచివచ్చి మకరందునిప్రక్క నిలువంబడియె. ఆవిప్రకుమారుఁడు వచ్చిన జాడనైన నెఱుంగక మకరందుఁడు సమాధిలోనే యుండుటంజేసి యాతఁడు తనచేతిలో నున్న మకరందునివీపుపై దట్టెను. తట్టుటయు నారాజకుమారుఁడు త్రుళ్ళిపడితేచి"

మెల్ల మెల్ల నడచివచ్చి మకరందునిప్రక్క నిలువంబడియె. ఆవిప్రకుమారుఁడు వచ్చిన జాడ యైన నెఱుంగక మకరందుఁడు సమాధిలోనే యుండుటం జేసి యాతఁడు తన చేతితో నల్లన మకరందునివీపుపై దట్టెను. తట్టుటయు నారాజకుమారుఁడు త్రుళ్లిపడిలేచి హోయి యనిపించెను. ఆసమయంబున నతఁడు కన్నులు మూసికొని దేవినుపాసించు పరమయోగివిధంబున కర్పూరమంజరీ దేవీసుందరవిగ్రహంబును మనంబున ధ్యానించుచు నామెసంభాషణంబులం దలంచుచు భోగసమాధిలోనుండె. అప్పుడు కషాయవస్త్రములు ధరించినవారనిపలుకరించి కన్నులు దెఱచిచూచి “యోహో చంద్రచూడుఁడా! మిత్రుఁడా! కూర్చుండు” మని చెప్పి మరలం గన్నుదోయి మూసికొనియె. మున్ను దానెన్నఁడు ననుపవలనక రేయియనక సమయమనక యసమయమనక తన్నెంతయు గారవించి నట్టుల కత్యంతము సంతసించు మకరందుఁడు తనరాక కలరక కన్నులు మూసికొను ట వాని నెమ్మొగంబు నిట్టూర్పుపొగలచే గలుషమగుటయు మేను కృశత్వంబు నొందుటయు నవలోకించి చంద్రచూడుఁడు తనమనంబున నిట్లు విచారించె.

“విదర్భనుండి వచ్చిన వెనుక వీనివైఖరి యింతమార్పుజెందుటకుం గారణమేమి. చక్కఁగాఁ బోలిచిచూడ నీతనికి మన్మథగ్రహము సోకినట్టుఁ దోఁచెడును. చంద్రప్రభాదేవియు సుదర్శనమహారాజును వీనియునికికిం గారణమరయలేక కళవళము పడుచున్నారు. కావున వీనినడిగి తత్కారణము దెలిసికొని సమయోచిత మగుకార్యము జరిపించెదను.” అని విచారించి యతఁడు మరల మకరందునిపై జేయివైచి “చెలికాఁడా నీ విట్లుండుటకు గతమేమి? తొల్లిఁటియట్లు మనసిచ్చి నాతోడం బలుకవేమి? చదువుపొంతఁ బోవేమి? స్వాములవంక జూడవేమి? పండితులతోఁ బ్రసంగింపవేమి? ఆవిశేషంబుల నేను వినఁదగనా?” యని చిరునగవు నవ్వుచు నడిగెను. మకరందుఁడు వానిపలుకులువిని “మిత్రుఁడా! విదర్భపురమందుఁ జెప్పఁదగిన విశేషంబు లెవ్వియు లేవు. ఎవ్వియేనియున్నఁ గాలక్రమంబున నీకుం దెలియక పోవుగదా” యని బదులు చెప్పి యూరకొనెను.

తన చెలికాఁడు మనోగతవృత్తాంతమును దనకుఁ దెలియఁజేయుటకు సందియము నొందుచున్నవాఁడని గ్రహించి చంద్రచూడుఁడు తన వచోచమత్కృతి తేటపడ నిట్లనియె. “మిత్రుఁడా విదర్భలో విశేషములు లేవని చెప్పినంతమాత్రమున నమ్ముటకు నే నంత వెంగలినా? పసివాని నట్లునన్నుఁ గన్నుమాయ దలంచెదవేమి. విదర్భానగరము సంగతి నే నెఱుంగుదును గాని నిన్న మొన్న కన్నులు దెరచిన చిన్నవాఁడవు నీవేమెఱుంగుదువు? నేను నీకన్న వయోజ్యేష్ఠుఁడ నగుటచేతను పెద్దలవలన వినుటచేతను గొంతవఱకెఱుంగుదును. ఆనగరంబున స్త్రీలు నిలిచియున్న మనుష్యులు నిలిచియుండగనే నగమగునట్లు చేయగలరు. తలలుమార్చి తలలుపెట్టఁగలరు. వారిమాయ లెట్టివియో

యెఱుంగను గాని శరీరములో పదిలముగ నున్న హృదయమునైన నపహరింపఁగలరు. అంతటి నెఱజాణ లెందునులేరుసుమీ. స్త్రీలే యింతటి సాహసములు సేయ నింక నచ్చటిపురుషు లెంతటిసాహసులో చెప్పవలయునా ?" అనుటయు మకరందుండు మందహాసముచేసి తనగుట్టు జాడ నెఱింగి చంద్రచూడుఁడు నర్మగర్భముగా నట్లుపలికి యుండఁబోలు ననుకొని "మిత్రుఁడా నీమాటల యాదార్థ్యము దృష్టాంతములు చెప్పి ఋజువు సేయవలయుఁగదా" యని పలికెను. అనవుడు చంద్రచూడుఁడు దృష్టాంతముల కేమికొదువ. నాకునీవె తార్కాణమవు. నీమేను మునుపటియట్లులేదు. నీవు చిక్కి సగమై నీశరీరార్ధమును విదర్భలో విడిచివచ్చితివి. నీతల మునుపటితలఁగాదు. అది క్రొత్తతలఁపులతో నిండియున్నది. విదర్భనుండి వచ్చినవెనుక నీహృదయము నీవద్దనే లేదు. నీవు ప్రకాశముగా నీసంగతుల జెప్పకొనక పోయినను నాపలుకులు నిక్కమములో యనృతములో నీమనమే యెఱుంగు. నీగుట్టు నీవెంత దాఁచినను నీమోమువైవర్ణ్యము నీమేనికార్శ్యము నీవిమనస్కత చెప్పక చెప్పుచున్నయది. నీకుం బహిఃప్రాణము నగు నాకారహస్యంబు తెలుపుదువేని నేను నీకుం దోడ్పడియెద." నని యుత్తరము చెప్పె.

అప్పుడు మకరందుఁడు సతోషముతో దనపీఠమునుండిలేచి చంద్రచూడునిం గౌఁగలించుకొని "చెలువుఁడా! నీపలుకులు నిక్కమములు; విదర్భదేశస్త్రీలు నెరజాణలె. అందొకతె నాహృదయము నపహరించినమాట సత్యము. సిగ్గుపెంపున నిన్నినాళ్లు నాగుట్టునీకు వెలిపుచ్చనైతి. అంతియకాని నీవుపరాయవాఁడవనికాదు. నీవు నాకు సాయుమై నామనోరథసిద్ధి గావింపవలయు" నని తాను విదర్భకరిగినదిమొదలు వెండియు నుజ్జయినికి వచ్చువఱకు వర్తిల్లిన యావద్వృత్తాంతము నెఱింగించి కర్పూరమంజరీ సమాగమము గానిపక్షమున తన మేనం బ్రాణములుండ వనిదృఢముగాఁ బలికెను. చంద్రచూడుఁడు ప్రియవయస్యుని పలుకులువిని వానిచిత్త మూరడిల్లునట్లు సమయోచితముగఁ బలికి వారిరువురసమాగమమునకై యుపాయమును వెదకుచుండె.

చంద్రచూడుఁ డెవ్వరని చదువరులకు సందియము దోఁచవచ్చును. అతఁడు మకరందునకు వేడుక చెలికాఁడు. వానిపూర్వులు నాలుగుతరములనుండి యుజ్జయినీ మహారాజుల యాస్థానమునందు విదూషకులుగ నుండిరి. చంద్రచూడుని తండ్రియగు గంగాచూడుఁడు హాస్యరసముయొక్క యవతారమని యానాటిప్రజలు చెప్పుకొనుచు వచ్చిరి. గంగాచూడుఁ డిప్పటికిమూఁడేండ్లక్రిందట పరలోకగతుఁడగుటచే సుదర్శనుఁడు వానికొడుకగు చంద్రచూడుని దనకొడుకునకు వేడుక చెలికానిగా నొనర్చి కుటుంబమును బోషించుచుండె. మకరందుఁడును వానిచమత్కార వచనంబులకు పలుమారుమాయురే యని మెచ్చుచు విద్యావ్యాసంగములమీఁద విసువుదోఁచినప్పు డెడనెడ చంద్రచూడునింబిలిచి మనంబునకుఁ బంపుపు చేసికొనుచుండును.

# పదమూఁడవ ప్రకరణము.

శ్రీనగరము హిమాలయపర్వతమునకుఁ గడుదాపున నుండుటచే నది యుదయ కాలమున మంచుచేతఁ గప్పఁబడి దవ్వులనుండి చూచువారికన్నులకు తెల్లని మేలిముసుంగు చాటున డాఁగియున్న రాజకన్యకయట్లు భాసిల్లుచుండు. రాతిరి గురిసిన మంచు కతంబున నేలయుఁ జెట్లు కొండలుఁ దడిసి తమకుఁ గలిగిన దోషసంపర్కంబుఁ బాపుటకై ప్రభాతసమయంబున సంపూర్ణస్నానము చేసి నిలిచెనో యన్నట్లొప్పె. నిగ్గు పెంపున ముసుంగుమఱుంగున నడఁగియున్న పడంతి ముఖారవిందమును జూచుతమకంబున నాయకుఁడు వచ్చి తనకరంబున గవిసెన తొలఁగఁ దోసినట్లు పద్మినీనాయకుఁడగు భాస్కరుఁడు పొడుపుకొండపైఁ దోఁచి తనసహస్రకరంబులతో పురలక్ష్మిని మఱుగు చేసిన మంచుగవిసెనను క్రమక్రమంబునం దొలఁగించుచుండు. మంచుముసుంగు జారినతోడనే లేయెండయలముటయుఁ బురలక్ష్మి కుసుంభవస్త్రము గట్టుకొని నిలువంబడిన చెలువంబున గానంబడియె. సూర్యోదయానంతరమున నగరమును దత్ప్రాంతభూమియు నిర్జీవ స్థితిలోనుండి జీవస్థితికి వచ్చినట్టులుండె. అట్టివేళ నొక్కనాఁడు కాశ్మీరరాజకులతిలకమగు హేమచంద్రుఁడు కాల్యకృత్యముల నిర్వర్తించి యెప్పటియట్లు సముచితవస్త్రాలంకారములు ధరింపక కొలువుకూటంబునకుం జనక తనయంతిపురమున నొక్కగదిలోఁ జింతాక్రాంతుఁడై యొక్కపీఠమునఁ గూర్చుండె. విషాద మెట్టిదియో యెఱుఁగక యెల్లయప్పుడు కలకలనవ్వుచుండు హేమచంద్రుని మొగంబు విలాసంబు దప్పియుండుటఁ జూచి యంతిపురంబునం గల పరిజనులు కారణము తమలో తారూహించియుఁ దెలియఁ జాలక రాజును డాసి యడుగుటకు సాహసింపక వెలవెలబోవుచుండిరి. నరపాలుఁడు తొంటియట్ల యుదయకాలమున కొలువుకూటమున కరుదెంచి తమ్మలరించునని నమ్మి ప్రధానులు దండనాయకులు సామంతులు చుట్టములు రాయబారులు ననుజీవులు లోనగు నియోగిజనంబులు వానిరాకం బ్రతీక్షించుచుండిరి. రా జెంతసేపటికి రాకపోవుటయు వానివద్దనుండి వర్తమాన మేనియుఁ దెలియకపోవుటయు సభాసదులందఱు కారణ మరయలేక కలవలపడుటయుఁ జూచి ముఖ్యమంత్రియగు మణివర్మ రెండవమంత్రియగు మాధవసేనుని వెంటబెట్టుకొని కారణమరయుటకై యంతిపురికిం జనియె.

వారిరువురుం జనునప్పటికి రాజుప్రక్కఁ బురోహితుఁడగు నిగమశర్మ గూర్చుండి వాని నూరడించుచుండె. రేని ముఖవైఖరి నవలోకించి మంత్రు లిరువురు నతఁడు గాఢ

సంతోషమునందఫుఁడై యున్నవాఁడని గ్రహించి దురాత్ముఁడైన చిత్రభానుని కుట్రలవలన నాని కేదేనపాయము వాటిల్లియుండదుగదా యని తలపోసి వానిని సమీపించి నమస్కరించి యట్టె యెదుటనిలిచిరి. హేమచంద్రుఁడు వారినిజూచి కూరుచుండుమని చేసన్నఁజేయ నమాత్యులిరువురుం గూరుచుండిరి అనంతరము నాలుగునిమిషము లూరకొని మణివర్మ నిగమశర్మ నుద్దేశించి మెల్లగ—

"నార్యా! మహారాజుగారి విషాదకారణమేమి?"

అనియడిగెను. నిగమశర్మయుఁ దనపీఠము మణివర్మ యాసనంబునకుం దగ్గఱగా జరుపుకొని మెల్లగనిట్లనియె.

"అయ్యా! మహారాజుగారి సోదరుఁడు చిత్రభానుఁడు కాలధర్మమునొందెనని తెలిసినది. విధికృతంబున నీనడుమ కొన్ని పొరపులుగలిగినను మహారాజుగారికి భ్రాతృస్నేహ మాతిశయముగనుండుటచే వారిప్పుడు మిక్కుటముగఁ గుందుచున్నవారు." అనవుడు మణివర్మ మిక్కిలియక్కజంబున రిచ్చవడియె. మాధవసేనుఁడు నోటమాటలేక తెల్లబోయె. మహారాజు కన్నుదమ్ములనుండి భాష్పములువిడిచి నిట్టూర్పుపుచ్చె. అప్పుడు మాధవసేనుఁడు తనమనంబున "నహహా! సోదరుఁడన నీమహారాజే సోదరుఁడు. తనప్రాణంబులు తీయఁదలంచిన తమ్ముడు మృతినొందినప్పుడు మహోపకారమైనదని సంతసించుటకు మాఱుగ నతఁడిట్లు విచారించుచున్నవాఁడు. ఇతఁడు ధర్మము యొక్క యవతారమనవచ్చును కాని కేవల మనుష్యుండనవచ్చునే" యని తలపోసి నిగమశర్మవంక మొగముత్రిప్పి "యయ్యా! ఇది యదార్థమగునో కాదో మీరు చక్కగ నరసినారా? కుడిచికూర్చుండి ప్రొద్దుపోవక యేరిపైనేని జెడుపాడుకలవేయు దురాత్ములనేకులుందురు. ఇదియు నట్టివారి పన్నగడ కాదుకదా." యని పలికెను. "వర్తమానమును దెచ్చిన మనుష్యుఁడెవ్వడో యెఱింగింతురేని మనము దాని యదార్థ్యము నిర్ణయింపవచ్చు"నని మణివర్మనుడివెను.

ఆపలుకులు విని నిగమశర్మ యిట్లనియె. "అమాత్యులారా! ఎఱుంగుదురుకదా మననగరమున కుత్తరదిక్కున సింహగిరి యను పేరంబరగు కొండయుండుట. ఆకొండలో పడమటివైపున నొక గుహాకలదు. ఆగుహాయందు ప్రస్తుతము నారశర్మయను బ్రాహ్మణోత్తముఁ డొకఁడు శిష్యసమేతుఁడై తపంబు చేసికొనుచున్నవాఁడు. అతనిజితేంద్రియత్వమును చెప్ప. ఆడుదానికి నగముశరీరమీయని

శిష్యుండు. పాండిత్య మేమనిపొగడ. తనయిల్లాలి వాణిదోడులేని చతుర్ముఖుఁడు. ఎంతశాంతము. ఎంత దాంతము. ఎంతదమము. ఎంతశమము. ఆతని మొగంబుఁ జూచిన సకలకలుషంబు లడంగు. ఆతఁడు రెండుమాసములక్రిందటవచ్చి యాగుహలోఁ విడిసియున్నవాఁడు. పాలుపండ్లు భక్షించునుగాని యన్నముతినఁడు. అవియైన నెవ్వరేని సమర్పించి యారగింపుమని బతిమాలినంగాని మెసవఁడు. జ్యోతిశ్శాస్త్రమున రెండవ బృహస్పతి. జాతకసిద్ధాంతముహూర్తభాగంబులయందతనికతండెసాటి. బ్రహ్మాస్త్రాలు నకైనం దిరుగున్నదికాని వానిపెట్టిన ముహూర్తంబునకు దిరుగులేదు. మంత్రశాస్త్రమున మహాపాదుకాంత దీక్షంబడసినవాఁడు. వరమిచ్చి చేపట్టెనా సన్యాసిని సార్వభౌమునిం జేయఁగలఁడు. బిట్టలిగి తిట్టెనా బిడౌజుని బిచ్చగానిం జేయఁగలఁడు. అతని వాక్శుద్ధి యెట్టిదియోగాని వైద్యులకు ధనమిచ్చి చికిత్సలు చేయించుకొనఁజాలని నిరుపేదలు వేనవేలు మన నగరంబునుండియు నీచుట్టుప్రక్కల పల్లియలనుండియు వచ్చి ప్రతిదినము వానియడుగుల సేవించి తమరోగంబులం గుదుర్పుమని ప్రార్థింప లోకానుగ్రహార్థమై నతఁడించుక సేపు తపముసాలించి రోగుల మొరలువిని మంత్రతీర్థమించుకయిచ్చి మీజాడ్యంబు నిశ్శేషంబుగా హరియింపంబడుఁగాక యని వారిం బంపుచుండు. ఆమాటతోనే వారి పీడయంతయు నశియించు. అతనిమాట యటుండనిండు. నాకీవర్తమానము వానిశిష్యులలో నొకఁడుచెప్పె. ఇది నిజము. దీనివిషయమున మీరు సందేహింపఁ బనిలేదు.” అనిపలుకుటయు మణివర్మ “అతఁడే ప్రసంగవశమున మీ కీదారుణవృత్తాంబు నెఱిఁగించె.” ననియడుగ నిగమశర్మ తత్సందర్భము నిట్లెఱిఁగించె.

“హరివర్మయొక్క మహామహిమలుకర్ణాకర్ణినివిని యమ్మహాత్ముని సందర్శించి జన్మంబు చరితార్థంబు కావించుకొనవలయునని తత్సన్నిధి కరిగి రాజపురోహితుండనని నన్నెఱిఁగించుకొన్నపిదప నమ్మహాత్ముఁడు మీరాజెవ్వరని యడిగె. రామచంద్రసమానుఁడగు హేమచంద్రుఁడు మారాజచంద్రుఁడని నేనువిన్నవించితి. అప్పుడాయన శిష్యులలో నొక్కఁడు నావంక జూచి “పాపము మందభాగ్యుఁడగు చిత్రభానునిసోదరుఁడితఁడే కాఁడా” యని నన్నడిగెను. నాఁడుహరిద్వారమందు గంగాతీరమున మారెడు చెట్టుక్రింద మృతినొందిన రాచకుఱ్ఱవాని సోదరుఁడేనా యితఁడని హరిశర్మ యాశ్చర్యముతోఁబలికెను. ఆమాటలువిని మేనుగడగడ వడంక నేనుహరిశర్మను స్వామీయిది నిక్కమేనా యనియడుగ నతఁడొక్కని మేషమూరకొనియయ్యానిక్కమే ప్రపంచసంబంధములైనగొడవలెల్ల విడిచి జనులరొదలతోనిండియుండుపట్టణంబులఁబల్లియలఁగాపుర

ముండుటమాని యంతరంగంబునం బరమేష్ఠిం బ్రతిష్ఠించి పర్వతగుహలలోఁ గాలక్షేపము చేయుచున్న మేము ప్రజలకిట్టి దారుణవార్త నెఱిఁగించి దుఃఖమును కలిగింపరాదు. మీమహారాజునకుఁ గాలక్రమంబున నీవార్త దానంతటదియే తెలియఁగలదు. నీవుమామాటలుగామహారాజుతో విన్నవింపవలదని నొక్కి వక్కాణించెను; కాని దేవరవారియందు నాకుంగల పరమభక్తిచే మనసుండఁబట్టక నేనది నివేదించితిని. అది నిజమనియే నానమ్మకము.

అని నిగమశర్మ యెఱిఁగింప నందబద్ధమేదియు నుండదని మంత్రులిరువురు విశ్వసించిరి. హేమచంద్రుఁడు కన్నుదోయినుండి యశ్రుజలంబులు జొటజొటఁ గార వెచ్చని యూర్పులంబుచ్చుచు "యమాత్యులారా! నేను భ్రాతృద్రోహిని నాచేసిన దుర్నయంబునం గాదె యాగర్భశ్రీమంతుఁడైన విక్రమదేవుని గారాపుఁగొడుకై సౌఖ్యంబులవ్వారిగాననుభవించిన యువరాజు కానిదేశంబుల దిక్కుమాలిన పక్షియై యస్తమించె. ఎంతలెంతో నేరములను క్షమియించిన నేను నాతుచ్ఛప్రాణము పైఁగల యభిమానముచే నానిల్లు వెడల నడచితిని. అదివఱకున్న శాంతమంతయు దిగమింగినట్టి యామాయ కోపము నాకెటనుండి వచ్చెనో కదా? వేనవేలు సేవకులకు నియామకుఁడైనఁ యతఁడు తన యవసాన సమయంబున నోటనీళ్లుపోయుటకైన నాప్తులు లేనప్పుడు తనదురవస్థం గూర్చి మనంబున నెంత చింతించెనో. నన్నేమని దూరెనో! విధిపరిపాకంబున కెంత వగచెనో యాపరమేశ్వరుఁడె యెఱుంగు. ఆదారుణవచనంబులు వినినప్పుడు పరమ పతివ్రత యగు నిందుమణి నన్ను శపియింపకుండునే. బాలికయగు కర్పూరమంజరి పితృవియోగంబునకుందు నెడముద్దులుమూటగట్టు నామె నెమ్మొగ మెంతచిన్నవోయెనో మహారాజకుమారుఁడై విక్రమసేనుని మనమఁడై భూచక్రంబు బాలింపఁగలశుభలక్షణంబులం గూడుకొనిన విజయసేనుఁడు తండ్రిలేని బిడ్డడయ్యెనే. ఆచిన్నపాపలకు తండ్రిలేని వెలితియెట్లుతీరు. మహీమండలాధిపత్యంబు నర్పింపనీ మేరుపర్వతంబు ద్రవ్వి తెచ్చి ముందుపెట్టనీ వారితండ్రిని మరలం దేగలమే? అదివట్టిమాట. నాయెదుట నుండి తేచిపోయి యేదేశంబులనైన సుఖంబుగ బ్రతికియుండునని తలంచితిగాని యింతలోఁ దమ్ముగుబ్బ యిట్లగునని కలలోనైనం దలఁపనైతి. మహానుభావుఁడగు హరిశర్మయొద్దకు నన్నుఁదోడ్కొని పొండు. నాయనుజుని చరమావస్థం గూర్చి నేనుస్వయముగా నడిగి తెలిసికొనియెద" నని యూరక వాపిడిచి వగవఁజొచ్చె.

శ్రీ

# ప్రసన్నయాదవనాటకము.

(మనోరమపత్రికనుండి ముద్రింపఁబడినది.)

ఇది

## చిలకమర్తి - లక్ష్మీనరసింహముచే

రచియింపఁబడినది.

మొదటి కూర్పు.

రాజమహేంద్రవరము :

యస్. గున్నేశ్వరరావుబ్రదర్సువారి

శ్రీ చింతామణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1906.

కాపీరైట్.

దీనివెల 8 అణాలు.

ఈ నాటకమునం దైదవయంకమున 87వ పుటలోఁ జిట్టచివర 26వ పంక్తికిని ఆ పుటలోనే 27వ పంక్తికిని నడుమ నీక్రిందివిధముగాఁ జదువుకొనవలయును.

---

చిత్ర—దేవా! పోవుటకు మా కింక ననుజ్ఞ నిమ్ము.

మ. అవతారంబుల నెత్తి భూభరము ద్రోయ న్మీనమై కూర్మమై
సువరాహం బయి నారసింహ మయి గుజ్జుం బోడయై మీఁద భా
ర్గవుఁడై రాఘవుఁడై యదుప్రవరుఁడై కళ్యాణము ల్గూర్చు యా
దివిజానీకము గాచు వైష్ణవమహాతేజంబు మమ్మేలుతన్. 33.

బృహ—దేవా! నిన్ను నేను గొనియాడఁజాలను; కాని

సీ. ప్రామిన్కుటువిదల సీమంతమణి గాచు నలరారు నెవ్వానియడుగుదోయి
బ్రహ్మాండగృహమందు రతనంపుదివ్వెలై కడువెల్గు నెవ్వానికన్నుదోయి
శ్రితజనంబుల కెల్లఁ జేయూతకోలలై క్రాలెడు నెవ్వానికేలుదోయి
దుష్టనాశము దెల్పు ధూమకేతువు లౌచు ముడివడు నెవ్వానిబొమ్మదోయి
యట్టిజగదేకగురునకు నచ్యుతునకు
నాదిమధ్యాంతరహితున కవ్యయునకు
విశ్వమోహనునకు మహావిష్ణునకును
జ్ఞానమయునకు నంజలి నేనొనర్తు. 35.

కృష్ణ—దేవతలయు మహర్షులయు నీప్సితములు సిద్ధించుగాక!

# ఈనాటకమునందు వచ్చుపాత్రములు.

## పురుషులు.

మహేంద్రుఁడు—దేవతలరాజు.

బృహస్పతి—దేవగురువు.

జయంతుఁడు—మహేంద్రుని కుమారుఁడు.

మాణిభద్రుఁడు—కుబేరుని సేవకుఁడు.

నరకాసురుఁడు—ప్రాగ్జ్యోతిషాధిపతి యగురాక్షసరాజు.

పంచజనుఁడు, నిశుంభుఁడు, మురుఁడు—నరకాసురుని సేనాధిపతులు.

వజ్రకంఠుఁడు, మందపాలుఁడు—నరకాసురునిబంట్లు.

సూతుఁడు—నరకునిసారథి.

భగదత్తుఁడు—నరకాసురుని కుమారుఁడు.

శంబరుఁడు—నరకాసురునిమంత్రి.

శుక్రాచార్యులు—రాక్షసగురువు.

చిత్రరథుఁడు—గంధర్వుఁడు.

పులహుఁడు, బృహదశ్వుఁడు—బదరికాశ్రమమునులు.

దారుకుఁడు—కృష్ణునిసూతుఁడు.

దేవలుఁడు—కృష్ణుని యంతఃపురపరిచారకుఁడు.

శ్రీకృష్ణుఁడు—కథానాయకుఁడు.

## స్త్రీలు.

ఊర్వశి—స్వర్గలోకవేశ్యాకాంత.

సత్యభామ—శ్రీకృష్ణునిదేవి.

# ప్రకటనము.

ఆంధ్రదేశీయులారా!

వర్తమానాంధ్ర కవితాపితామహులును, ఆంధ్రభాషావచన విశేషక శేఖరులును, స్త్రీపునర్వివాహ దీక్షాధురంధరాంధ్ర దేశవిద్యాసాగరులును, సంఘసంస్కారక్రియ పరోపకారధురీణులు నగు బ్రహ్మశ్రీ రావుబహదూరు కందుకూరి వీరేశలింగము పంతులవారు, తాము రచియించి ప్రకటించిన యన్ని గ్రంథములను, పూర్వకవులచే విరచింపఁబడి వారిచే లోకోపకారార్థంబుగఁ బ్రకటింపఁబడిన 'ఉత్తరహరివంశము' 'ప్రభావతీ ప్రద్యుమ్నము' 'భోజరాజీయము' 'రామాభ్యుదయము' మొదలుగాఁగల పదునార్వురు లగు నియవది గ్రంథరత్నములను విక్రయించుస్వాతంత్ర్యమును మాకే దయచేసి యున్నారు. కావున, శ్రీ వీరేశలింగకవికృతగ్రంథములుగాని, పూర్వకవికృత గ్రంథములుగాని కావలసినవారీక్రింద చేవ్రాలుచేసినవారికి మాత్రమే, వ్రాసి, పుస్తకములను తెప్పించుకొనవచ్చును.

ఇప్పుడు సంపుటములుగా ముద్రింపఁబడియున్న రావుబహదూరు కందుకూరి వీరేశలింగము పంతులుగారి పుస్తకములు పదిసంపుటములను విక్రయమునకు సిద్ధముగా నున్నవి. 16 పౌనుల గ్లేజుకాగితములమీఁద ముద్రింపఁబడి కాలికోగుడ్డతో నందముగా బైండు చేయఁబడిన సంపుటములు ప్రత్యేకముగా నీక్రింది వెలలకు దొరకును.

| | | | రు. | అ. | పై. |
|---|---|---|---|---|---|
| 1. | సంపుటము. | ప్రహసనములు. | 2 | 8 | 0 |
| 2. | ,, | నాటకములు. | 2 | 8 | 0 |
| 3. | ,, | భాషాంతరీకృత నాటకములు. | 3 | 0 | 0 |
| 4. | ,, | వచనప్రబంధములు, పద్యకావ్యములు. | 3 | 0 | 0 |
| 5. | ,, | స్త్రీల కుపయోగించు కథలు. | 3 | 0 | 0 |
| 6. | ,, | స్త్రీల కుపయోగించుపుస్తకములు. | 3 | 0 | 0 |
| 7. | ,, | ఉపన్యాసములు. | 3 | 0 | 0 |
| 8. | ,, | ఉపన్యాసములు, జీవచరిత్రములు. | 3 | 0 | 0 |
| 9. | ,, | సాహిత్యప్రకృతిశాస్త్రగ్రంథములు. | 3 | 8 | 0 |
| 10 | ,, | కవిచరిత్రములు. | 3 | 0 | 0 |

అంచెకూలి కొనువారే పెట్టుకొనవలెను. ఈసంపుటములపైని గిల్టక్షరములు వేయఁబడి యున్నవి. సంపుటము లన్నియు మొత్తముగాఁ గొనువారికి సంపుటములు పదియు నియ

S. GUNNESWARA RAO BROS. SOLE AGENTS.—RAJAHMUNDRY.

పది (రు. 20-0-0) రూపాయలకే యియ్యఁబడును. ఇరువదిపౌనుల గ్లేజుకాగితములమీఁద ముద్రింపఁబడిన సంపుటములు కొన్నిమాత్రమే యున్నవి. అవి పదిసంపుటములును ఇరువదియైదు (25-0-0) రూపాయల కియ్యఁబడును. ఏయేసంపుటములలో నేయే పుస్తకములు చేరియుండునో యీపట్టిక వలనఁ దెలియవచ్చును.

## మొదటి సంపుటము.—VOL. I.

దళసరి. పలుచని.

రు. 3-0-0.] ప్రహసనములు. [రు. 2-8-0.

| | | (అంచెకూలితో) రు. | అ. | పై. |
|---|---|---|---|---|
| 1. | అపూర్వబ్రహ్మచర్య ప్రహసనము. | 0 | 2 | 6 |
| 2. | విచిత్రవివాహ ప్రహసనము. | 0 | 2 | 6 |
| 3. | మహాబధిర ప్రహసనము. | 0 | 2 | 6 |
| 4. | పునస్స్మరణ ప్రహసనము. | 0 | 2 | 6 |
| 5. | బలాత్కారగానవినోద ప్రహసనము. | 0 | 2 | 6 |
| 6. | కలహప్రియా ప్రహసనము. | 0 | 2 | 6 |
| 7. | మహామహోపాధ్యాయ ప్రహసనము. | 0 | 2 | 6 |
| 8. | యోగనిద్రా ప్రహసనము. | 0 | 2 | 6 |
| 9. | మహావంచక ప్రహసనము. | 0 | 2 | 6 |
| 10. | అసహాయశూర ప్రహసనము. | 0 | 2 | 6 |
| 11. | కలిపురుష శనైశ్చరవిలాసము. | 0 | 2 | 0 |
| 12. | వేశ్యాప్రియ ప్రహసనము. | 0 | 3 | 6 |
| 13. | కౌతుకవర్ధని (హాస్యప్రధానమయిన చిన్ననాటకము.) | 0 | 2 | 6 |
| 14. | వినోదతరంగిణి. | 0 | 2 | 0 |
| 15. | హాస్యసంజీవని, మొదటిభాగము. | 0 | 4 | 6 |
| 16. | హాస్యసంజీవని, రెండవభాగము. | 0 | 4 | 6 |
| 17. | హాస్యసంజీవని, మూఁడవభాగము. | 0 | 4 | 6 |

## రెండవ సంపుటము.—VOL. II.

రు. 3-0-0.] నాటకములు. [రు. 2-8-0.

| | | రు. | అ. | పై. |
|---|---|---|---|---|
| 18. | బ్రాహ్మవివాహము. | 0 | 3 | 6 |
| 19. | [illegible] | 0 | 3 | 6 |

S. GUNNESWARA RAO Bros. SOLE AGENTS.—RAJAHMUNDRY.

| | | | |
|---|---|---|---|
| 20. తిర్యగ్విద్వన్మహాసభ, [illegible] కాసుర దిగ్విజయము. (బొమ్మలతో నున్నది) | 0 | 2 | 6 |
| 21. మహారణ్యపురాధిపత్యము. (బొమ్మలతో నున్నది.) ... | 0 | 3 | 6 |
| 22. ప్రహ్లాద నాటకము. (భక్తిప్రధానమైన వచనరూప నాటకము)... | 0 | 4 | 6 |
| 23. సత్యహరిశ్చంద్ర నాటకము. ... ... | 0 | 8 | 6 |
| 24. దక్షిణగోగ్రహణ నాటకము. ... ... | 0 | 6 | 6 |
| 25. వివేక దీపిక (స్త్రీపునర్వివాహ నాటకము మొదటిమూడంకములు) | 0 | 4 | 6 |

## మూడవ సంపుటము.—VOL. III.

రు. 3-8-0.] భాషాంతరీకృత నాటకములు. [రు. 3-0-0.

| | | | |
|---|---|---|---|
| 26. చమత్కార రత్నావళి నాటకము. ... ... | 0 | 4 | 6 |
| 27. రాగమంజరి-(ఇంగ్లీషు ననుసరించి తెలిఁగింపఁబడిన నాటకము) | 0 | 8 | 6 |
| 28. కళ్యాణకల్పవల్లి (98 పుటలుగల మిక్కిలి రమ్యమైన నాటకము) | 0 | 8 | 6 |
| 29. అభిజ్ఞాన శాకుంతల నాటకము-(కాళిదాసుని నాటకమునకు తెలుఁగు) | 0 | 13 | 0 |
| 30. రత్నావళి-(శ్రీహర్ష దేవవిరచిత సంస్కృత నాటకమునకు తెలుఁగు) | 0 | 6 | 6 |
| 31. మాళవికాగ్నిమిత్రము-(కాళిదాసప్రణీత నాటకమునకు తెలుఁగు) | 0 | 6 | 6 |
| 32. ప్రబోధచంద్రోదయము- (కృష్ణమిశ్రుని నాటకమునకు తెలుఁగు) | 0 | 8 | 6 |
| 33. వినీసువర్తక చరిత్రము- (ద్విపద ప్రథమ ద్వితీయాంకములు) | 0 | 4 | 6 |

## నాల్గవ సంపుటము.—VOL. IV.

రు. 3-8-0.] వచనప్రబంధములు, పద్యకావ్యము. [రు. 3-0-0.

| | | | |
|---|---|---|---|
| 34. సత్యరాజాపూర్వదేశయాత్రలు, మొదటిభాగము. ... | 0 | 6 | 6 |
| 35. సత్యరాజాపూర్వదేశయాత్రలు రెండవభాగము. ... | 0 | 6 | 6 |
| 36. రాజశేఖర చరిత్రము. ... ... ... | 1 | 2 | 0 |
| 37. శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచన నైషధము (అచ్చ తెలుఁగు). ... | 0 | 4 | 6 |
| 38. రసికజనమనోరంజనము- (అచ్చ తెలుఁగు శృంగారప్రబంధము.)... | 0 | 6 | 6 |
| 39. శుద్ధాంధ్ర భారతసంగ్రహము. ... ... | 0 | 6 | 6 |
| 40. అభాగ్యోపాఖ్యానము-(పద్యరూపకముగ నున్న హాస్యప్రబంధము) | 0 | 2 | 0 |
| 41. పథికవిలాసము. ... ... ... | 0 | 4 | 6 |
| 42. జాన్ గిల్పిన్ తేటగీతములు. ... ... | 0 | 1 | 6 |
| 43. నీతిదీపిక-(బాలురనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము) | 0 | 2 | 6 |

## అయిదవ సంపుటము.—VOL. V.

రు. 3.8.0.] స్త్రీలకుపయోగించు కథలు. [రు. 3-0-0.

| | | | |
|---|---|---|---|
| 44. సత్యవతీచరిత్ర- (స్త్రీల కావశ్యకమయినచరిత్ర.) ... | 0 | 4 | 6 |
| 45. చంద్రమతీచరిత్ర- (స్త్రీల కుపయుక్తమయిన నీతిబోధకపుస్తకము.) | 0 | 4 | 6 |
| 46. సత్యసంజీవని- (స్త్రీల కుపయోగించెడు నీతిబోధకమయినకథ.) | 0 | 4 | 6 |
| 47. చమత్కారరత్నావళి. ... ... ... | 0 | 2 | 6 |
| 48. సతీమణీవిజయము. ... ... ... | 0 | 2 | 0 |
| 49. సుమిత్రచరిత్రము. ... ... ... | 0 | 2 | 0 |
| 50. రఘుదేవరాజీయము. ... ... ... | 0 | 3 | 0 |
| 51. కురంగేశ్వరవర్తకచరిత్రము. ... ... | 0 | 2 | 6 |
| 52. కళావతీపరిణయము. ... ... ... | 0 | 2 | 0 |
| 53. గయ్యాళినిసాదుచేయుట. ... ... ... | 0 | 2 | 0 |
| 54. చిత్రకేతుచరిత్రము. ... ... ... | 0 | 2 | 6 |
| 55. దానకేసరివిలాసము. ... ... ... | 0 | 2 | 0 |
| 56. వైదర్భీవిలాసము. ... ... ... | 0 | 2 | 6 |
| 57. భానుమతీకల్యాణము. ... ... ... | 0 | 2 | 6 |
| 58. సరసజన మనోభిరామము. ... ... ... | 0 | 2 | 6 |
| 59. ధర్మకవచోపాఖ్యానము. ... ... ... | 0 | 2 | 6 |
| 60. కుమారవ్యయవిలాసము. ... ... ... | 0 | 2 | 6 |
| 61. పద్మినీప్రభాకరము. ... ... ... | 0 | 2 | 6 |
| 62. మాలతీమధుకరము. ... ... ... | 0 | 2 | 6 |

## ఆరవ సంపుటము.—VOL. VI.

రు. 3-8-0.] స్త్రీల కుపయోగించుపుస్తకములు. [రు. 3-0-0.

| | | | |
|---|---|---|---|
| 63. శ్రీవిక్టోరియామహారాజ్ఞిగారిచరిత్రము. (20 పటములతో నున్నది.) | 0 | 13 | 0 |
| 64. సతీహితబోధిని. ... ... ... | 0 | 6 | 6 |
| 65. పత్నీహితసూచని. ... ... ... | 0 | 6 | 6 |
| 66. స్త్రీనీతిదీపిక- (బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములు.) | 0 | 2 | 6 |
| 67. సత్యాద్రౌపదీసంవాదము, మాతృపూజ, పితృపూజ. ... | 0 | 1 | 6 |
| 68. నీతికథామంజరి- ప్రథమభాగము (పటములతో) ... | 0 | 8 | 6 |

| | | | |
|---|---|---|---|
| 69. నీతికథామంజరి- ద్వితీయభాగము (పటములతో) ... | 0 | 8 | 6 |
| 70. దేహారోగ్యధర్మబోధిని-శరీరారోగ్యధర్మముల బోధించుపుస్తకము. | 0 | 4 | 6 |

## ఏడవ సంపుటము.—VOL. VII.

రు. 3-8-0.] ఉపన్యాసములు. [రు. 3-0-0.

| | | | |
|---|---|---|---|
| 71. జన్మాంతరము. ... ... ... | 0 | 2 | 0 |
| 72. అతిబాల్యవివాహము. ... ... ... | 0 | 2 | 0 |
| 73. విగ్రహారాధనము. ... ... ... | 0 | 2 | 0 |
| 74. ఈశ్వరదత్తపుస్తకములు. ... ... ... | 0 | 2 | 0 |
| 75. ఈశ్వరోపాసనము. ... ... ... | 0 | 2 | 0 |
| 76. ప్రార్థన. ... ... ... ... | 0 | 1 | 6 |
| 77. మానవధర్మము. ... ... ... | 0 | 2 | 6 |
| 78. విద్యార్థివలధర్మములు. ... ... ... | 0 | 2 | 6 |
| 79. మనుష్యజీవితముయొక్క పరమార్థము, దానిని పొందుమార్గము.... | 0 | 2 | 6 |
| 80. వైరాగ్యము. ... ... ... | 0 | 2 | 0 |
| 81. విద్యాధురీణుల యర్హకృత్యములు. ... ... | 0 | 2 | 6 |
| 82. వర్ణము. ... ... ... | 0 | 2 | 6 |
| 83. హిందూమతములు. ... ... ... | 0 | 1 | 6 |
| 84. స్వయంకృషి. ... ... ... | 0 | 2 | 0 |
| 85. సకాయకష్టకర్తలు. ... ... ... | 0 | 2 | 0 |
| 86. వేశ్యాకాంతల యుపన్యాసము. ... ... | 0 | 2 | 0 |
| 87. ఐకమత్యము. ... ... ... | 0 | 1 | 6 |
| 88. దానములు ... ... ... | 0 | 1 | 6 |
| 89. స్త్రీపునర్వివాహచరిత్రము. ... ... ... | 0 | 2 | 0 |
| 90. స్త్రీపునర్వివాహవిషయకోపన్యాసము. ... ... | 0 | 2 | 6 |
| 91. స్త్రీపునర్వివాహవిషయక ప్రథమవిజ్ఞాపనము. ... | 0 | 2 | 6 |
| 92. స్త్రీపునర్వివాహవిషయక ద్వితీయవిజ్ఞాపనము. ... | 0 | 2 | 6 |
| 93. స్త్రీపునర్వివాహ శాస్త్రసంగ్రహము. ... ... | 0 | 3 | 6 |
| 94. స్త్రీపునర్వివాహ వ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులు. ... | 0 | 1 | 6 |

## ఎనిమిదవ సంపుటము.—VOL. VIII.

రు. 3-8-0.] ఉపన్యాసములు, జీవచరిత్రములు. రు. 3-0-0.]

| | | | |
|---|---|---|---|
| 95. దేశీయమహాసభయు దానియుద్దేశములును. ... | 0 | 4 | 6 |

96. శంకరాచార్యులు. ... ... ... 0 1 6

97. బసవరాజు గవర్రాజుగారి జీవచరిత్రము. ... ... 0 2 6

98. జీసస్‌చరిత్రము. (ఇది పూర్తికాలేదు)

99. స్వదేశసంస్థానచరిత్రాదులు. ... ... 0 6 6

100. విగ్రహతంత్రవిమర్శనము. (ఇది ప్రత్యేకముగా లేదు)

101. ఉపన్యాసమంజరి. ... ... 0 6 6

102. వివేకవర్ధని, మొదటిభాగము. ... ... 0 6 6

103. వివేకవర్ధని, రెండవభాగము. ... ... 0 3 6

104. వివేకవర్ధని, మూడవభాగము. ... ... 0 9 0

## తొమ్మిదవ సంపుటము—VOL. IX.

రు. 4-0-0] సాహిత్య! ప్రకృతిశాస్త్రగ్రంథములు. [రు. 3-0-0.

105. సంగ్రహవ్యాకరణము. ... ... 0 5 6

106. కావ్యసంగ్రహము. ... ... 0 2 0

107. నీతిచంద్రిక, విగ్రహము. ... ... 0 12 6

108. నీతిచంద్రిక, సంధి. ... ... 0 6 6

109. ఆంధ్రతర్కసంగ్రహము. ... ... 0 1 6

110. శారీరశాస్త్రసంగ్రహము. (పటములతో నున్నది) ... 1 2 0

111. జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. ,, ,, ... 1 2 0

112. జంతుస్వభావచరిత్రము. ,, ,, ... 0 11 0

## పదవ సంపుటము—VOL. X.

రు. 3-8-0.] కవులచరిత్రములు. [రు. 3-0-0.

113. ఆంధ్రకవులచరిత్రము, మొదటిభాగము- 150 పుటలు గలది. 1 2 0

114. ఆంధ్రకవులచరిత్రము, ద్వితీయభాగము- 197 పుటలు గలది. 1 2 0

115. ఆంధ్రకవులచరిత్రము, తృతీయభాగము- 216 పుటలు గలది. 1 4 0

116. అలంకారసంగ్రహము. ... ... ... 0 4 6

పయి విడిపుస్తకముల నన్నింటిని జేర్చి యొక్కసారిగాఁ గొనువారికి పదునేను (రు. 15-0-0) రూపాయలకే విడిపుస్తకము లన్నియు లభించును.

---

S. GUNNESWARA RAO BROS. SOLE AGENTS.—RAJAHMUNDRY.

# పూర్వకవిప్రణీతగ్రంథములు.

| | | రు. | అ. | పై. |
|---|---|---|---|---|
| | (అంచెకూలితో) | | | |
| 1. | కవిరాజమనోరంజనము- (పురూరవశ్చరిత్ర). | 0 | 9 | 6 |
| 2. | మొల్లరామాయణము. | 0 | 11 | 0 |
| 3. | ప్రభావతీప్రద్యుమ్నము. | 0 | 13 | 0 |
| 4. | పాంచాలీపరిణయము. | 0 | 6 | 6 |
| 5. | రామాభ్యుదయము. | 1 | 6 | 0 |
| 6. | యయాతిచరిత్రము. | 0 | 6 | 6 |
| 7. | విజ్ఞానేశ్వరము- (పద్యకావ్యము త్రికాండములు). | 0 | 5 | 6 |
| 8. | ఉత్తరహరివంశము- (నాచనసోమనాథకవి ప్రణీతము.) | 1 | 6 | 0 |
| 9. | చిత్రభారతము. (ఇది రెండవకూర్పు ముద్రింపఁబడుచున్నది) | 1 | 2 | 0 |
| 10. | పంచతంత్రము (నారాయణకవికృతము). | 0 | 13 | 0 |
| 11. | రాజశేఖరచరిత్రము (మాదయ్యగారి మల్లనకవి ప్రణీతము.) | 0 | 8 | 6 |
| 12. | ఆంధ్రభాషాభూషణము. | 0 | 2 | 0 |

పూర్వకవిప్రణీతము లయిన యీపండ్రెండుపుస్తకములను మొత్తముగాఁ గొను వారి కంచెకూలిగాక 7 రూపాయల కియ్యఁబడును. పయి పదిసంపుటములతోను గాని విడిపుస్తకము లన్నిటితోను గాని గలిపి కొనువారికి 5 రూపాయలకే యియ్యఁబడును.

పదిరూపాయలకంటె తక్కువకాని మొత్తమునకు పుస్తకములు కొన్నపక్షమున నూటికి పదిరూపాయలవంతున పుస్తకము లధికముగా నియ్యఁబడును. ఏపుస్తకము నైనను పదిప్రతు లొక్కసారిగా కొన్నను, పదింటి కొక్కొక్కపుస్తకముచొప్పున హెచ్చుగా నియ్యఁబడును. పూర్వకవి ప్రణీతగ్రంథములతోఁగూడ విడిగానున్న నైపుస్తకము లన్నియు మొత్తముగా నొకసారి కొనినయెడల పోస్టుకర్చులతో ఇరువది రూపాయలకే యియ్యఁబడును.

B. GUNNESWARA RAO Bros. SOLE AGENTS.—RAJAHMUNDRY.

# Chintamani Press Series.

## శ్రీ చింతామణీ ముద్రాక్షరశాల పుస్తకములు.

ఇదివఱకుఁ జెన్నపట్టణమున ముద్రింపఁబడిన తెలుఁగుపుస్తకములలో ననేకములు తప్పులతప్పులుగా పలుచనికాగితములమీఁద ముద్రింపఁబడియున్నందున, అముద్రితములును ముద్రితములునైన మంచిపుస్తకముల నన్నిటిని సాధ్యమయినంతవఱకు శుద్ధప్రతులనుగాఁ జేసి మంచి కాగితములమీఁదఁ బంక్తులవరుసను ముద్రింపఁ దలఁచియున్నాము. ఇప్పుడీ క్రిందిపుస్తకములు వెలకు సిద్ధముగా నున్నవి.

| | | | |
|---|---|---|---|
| 1. అడిదము సూరకవి ప్రణీతగ్రంథములు. ... ... | 0 | 9 | 0 |
| 2. హరిశ్చంద్రోపాఖ్యానము- (శంకరకవి ప్రణీతము). ... | 0 | 9 | 0 |
| 3. ఆంధ్రభాషార్ణవము. ... ... ... | 0 | 9 | 0 |
| 4. జైమినిభారతము. ... ... ... | 0 | 11 | 0 |
| 5. చమత్కారమంజరి. ... ... ... | 0 | 4 | 6 |
| 6. ప్రబోధచంద్రోదయము, పద్యకావ్యము. ... ... | 0 | 6 | 6 |
| 7. దశకుమారచరిత్రము పద్యకావ్యము, కేతనార్యకృతము. ... | 1 | 1 | 0 |
| 8. సుదక్షిణాపరిణయము. ... ... ... | 0 | 11 | 0 |
| 9. భోజరాజీయము. ... ... ... | 1 | 1 | 0 |
| 10. వరాహపురాణము. (నంది మల్లయ్య, ఘంట సింగయ్య ప్రణీతము.) | 1 | 1 | 0 |
| 11. వైజయంతీవిలాసము. (ముద్రింపఁబడుచున్నది) ... | 0 | 9 | 0 |

☞ పైపుస్తకములు కావలసినవారు రాజమహేంద్రవరమునందలి శ్రీ చింతామణీముద్రాక్షరశాలాధికారులగు యస్. గున్నేశ్వరరావుబ్రదర్సు వారికిమాత్రమె వ్రాసికొనవలయును.